www.bharathasakthi.com

# భారత శక్తి ®

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి : 21 | సంచిక : 26 | హైదరాబాద్ | మంగళవారం,జూన్ 30 , 2026 | పేజీలు : 12 | వెల : 1.00

## నేడు రైతు భరోసా పంపిణీ

**- పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ (భారత శక్తి )**తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా పంపిణీ సదస్సు హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరగనుంది. తొలుత మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించాలని ప్రభుత్వం భావించినప్పటికీ వర్షాల కారణంగా ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. 30వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతుంది. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా రైతులు, రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొంటారు.



### తెలంగాణ-ఫ్రాన్స్ సరికొత్త

## పర్యాటక సమరస్యం!

**- సాంస్కృతిక బంధాల బలోపేతానికి జూపల్లి సరికొత్త వ్యూహం...**

**- భాగస్వామ్యానికి ఫ్రాన్స్ సమ్మతి!**

**హైదరాబాద్ జూన్ 29,(భారత శక్తి ):** తెలంగాణ అద్భుత పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, ముఖ్యంగా ఫ్రెంచ్ పర్యాటకులను విశేషంగా ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త అడుగులు వేస్తోంది. సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల ద్వారానే పర్యాటకం, పెట్టుబడులు ఊపందుకుంటాయని తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఫ్రాన్స్ రాయబార కార్యాలయ ప్రధాన అధికారి (కాన్సుల్ జనరల్) మార్క్ లామీ, ఉప ప్రధాన అధికారి పాస్కల్ లోరియో మంత్రి జూపల్లి కృష్ణారావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉభయ ప్రాంతాల మధ్య పర్యాటకం, సంస్కృతి, చారిత్రక సంపద పరిరక్షణ, పెట్టుబడులు, ప్రజల మధ్య సంబంధాల బలోపేతంపై విస్తృతంగా చర్చించారు.

**సంయుక్త బృందం ఏర్పాటుకు ప్రతిపాదన!**

తెలంగాణకు ఉన్న గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ఈ సందర్భంగా

2లో..

# శంషీగూడ భూమాయ?

## కేశినేని నాని లేఖతో ఆందోళన

-కేశినేని నాని లేఖతో ఆందోళన

-విజయవాడ ఎంపీ శివనాథ్ ముఠాపై వేల కోట్ల భూ ఆక్రమణ ఆరోపణలు

-సర్వోన్నత న్యాయస్థానం వేదికగా సాగుతున్న పర్వం

-కలెక్టర్ అఫిడవిట్ ప్రకారం అది ప్రభుత్వ భూమి..

- చర్యలు తప్పవంటున్న విశ్లేషణలు

-ఢిల్లీ పీఠంపై వెలిగిపోతున్న 'చిన్ని' రాజకీయం



హైదరాబాద్ నడిబొడ్డున 'పెద్ద' దోపిడీకి స్కెచ్ వేస్తే.. సొంత అన్నే 'నాని' రూపంలో బాంబు పేల్చడం ఈ శతాబ్దపు అసలైన పొలిటికల్ థ్రిల్లర్! చట్టసభల్లో నీతులు చెప్పే ప్రజాప్రతినిధులు, బినామీల ముసుగేసి వేల కోట్ల ప్రజల ఆస్తులను కొల్లగొట్టడం చూస్తుంటే వ్యవస్థ ఎంతలా దిగజారిందో అర్థమవుతోంది. కలెక్టర్ రికార్డుల్లో 'సర్కారీ పొరంబోకు' అని పక్కాగా ఉన్నా, కోర్టులను బురిడీ కొట్టించి మరీ రాజీ పర్వాలు నడపడం ఒక ఎత్తైతే, ఏకంగా 'ముందస్తు విక్రయాల' (ప్రీ-లాంచ్) పేరుతో మధ్యతరగతి జేబులకు చిల్లులు పెట్టడం మరో ఘోరం. ప్రజాసేవ ముసుగులో సాగుతున్న ఈ నయా 'భూ దందా' లీలలపై రేవంత్ సర్కార్ ఉక్కుపాదం మోపుతుందా? లేక రాజకీయ చదరంగంలో ఇదీ ఒక భాగమేనని సర్దుకుపోతుందా? అనేది చూడాలి.

2లో..

### వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క



**హైదరాబాద్ (భారత శక్తి)** వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని మంత్రి సీతక్క కేంద్రానికి తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఆమె... తెలంగాణలో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాల వివరాలను కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా? లేక కొత్త పథకం తీసుకురావాలా? అనే అంశంపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని సీతక్క ప్రకటించారు. కొత్త పథకం ప్రవేశపెడితే 100 శాతం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని, ఇది సమస్యాత్మకమని కేంద్రానికి తెలియజేశారు.

2లో..

# మూసి పునరుజ్జీవనం

## తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది!

**- అభివృద్ధి-మానవీయతల కలయికతో చారిత్రాత్మక ప్రాజెక్ట్... - బాధితులకు తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు: మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్ జూన్ 29(భారత శక్తి):** హైదరాబాద్ మహానగర రూపురేఖలను మార్చేలా, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసి నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ తెలంగాణ భవిష్యత్ అభివృద్ధికి చారిత్రాత్మక పునాది కాబోతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులో అభివృద్ధి, మానవీయ కోణాలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన ప్రకటించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మూసి ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ, పునరావాస చర్యలపై మంత్రి ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.

**- బాధితులకు అండగా ప్రభుత్వం...**
**అధికారులకు కీలక ఆదేశాలు**

ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులకు పలు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించినట్లుగా మూసి

2లో..


### ప్రభుత్వ సేవలు

## మరింత సులభతరం

**- మనమిత్ర ద్వారా ఫిర్యాదుల స్వీకరణ -ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**- జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటనకు సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపిన అధికారులు**

**అమరావతి,(భారత శక్తి)** ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ మేరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించే అంశంపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రజలతో నిత్యం సంబంధాలున్న శాఖలు, విభాగాల్లో ప్రభుత్వ సేవలు పొందడం సులభతరం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ మేరకు సేవల్ని సులభతర ప్రక్రియను మొదలు పెట్టామని.. ముందుగా 11 రకాల సేవల్లో ప్రక్రియలను కుదిస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే ప్రజా ఫిర్యాదుల వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్లో ఫిర్యాదులు చేసే అవకాశాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు... మనమిత్ర వాట్సాప్‌లో కూడా ఫిర్యాదులు చేసే అవకాశం కల్పించాలన్నారు. వాయిస్ మెసేజెస్ పెట్టినా



వాటిని కూడా ఫిర్యాదులుగా స్వీకరించేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో

2లో..



### స్వయం ధృవీకరణ ముసుగులో

# అక్రమ నిర్మాణాల దందా

▶ ఎం.ఎం.సి ఎల్బీనగర్ జోన్ హయత్ నగర్ సర్కిల్ 14 లో నిబంధనలకు పాతర.

▶ రెండు అంతస్తుల రెసిడెన్షియల్ అనుమతితో నాలుగు అంతస్తుల కమర్షియల్ నిర్మాణం..

▶ అగ్నిమాపక భద్రత శూన్యం.. చుట్టుపక్కల నివాసితుల ప్రాణాలకు తీవ్ర ముప్పు..

▶ రాతపూర్వక ఫిర్యాదులు బుట్ట దాఖలు..

**హయాత్‌నగర్ జూన్ 29(భారత శక్తి ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వయం ధృవీకరణ విధానాన్ని కొందరు రియల్టర్లు, ఆస్తి యజమానులు తమ స్వార్థానికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకుంటామని దరఖాస్తు చేసుకుని, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి భయమూ లేకుండా అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నారు. రంగారెడ్డి జిల్లా హయాత్‌నగర్ సర్కిల్ పరిధిలో వెలుగుచూసిన ఈ భారీ నిబంధనల ఉల్లంఘన స్థానిక ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది.


3లో..




### తెలంగాణలో ఐపీఎస్

## అధికారుల బదిలీలు

**హైదరాబాద్ (భారత శక్తి)** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పోలీసు శాఖలో ఐపీఎస్, ఎస్‌పీఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగులు చేపట్టింది. ఈ మేరకు జీఓ ఆర్.టి. నెం.931ను జారీ చేసింది. పలువురు అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించగా,





మరికొందరికి అదనపు బాధ్యతలు కేటాయించింది. రామగుండం పోలీస్ కమిషనర్‌గా కొనసాగుతున్న అంబర్ కిశోర్ ఝాకు డీఐజీ, జోన్-1 (కాళేశ్వరం) అదనపు బాధ్యతలు అప్పగించారు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్‌కు డీఐజీ, జోన్-5 (యాదాద్రి) బాధ్యతలు కూడా అప్పగించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న సున్‌ప్రీత్ సింగ్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ, డీఐజీ జోన్-3 (రాజన్న) అదనపు బాధ్యతలు ఇచ్చారు. హైదరాబాద్ నార్త్ రేంజ్ (లా అండ్ ఆర్డర్) జాయింట్ కమిషనర్‌గా ఉన్న ఎన్. శ్వేతను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమిస్తూ, డీఐజీ జోన్-4 (భద్రాద్రి) బాధ్యతలు కూడా అప్పగించారు. ఇంటెలిజెన్స్ సీఐ సెల్ డీఐజీగా

2లో..

# శంషీగూడ భూమాయు?

హైదరాబాద్,(భారత శక్తి బ్యూరో): తెలంగాణ రాజధాని నడిబొడ్డున ఉన్న కూకట్‌పల్లి మండల పరిధిలోని శంషీగూడ సర్వే నంబర్ 57లో సాగుతున్న వేల కోట్ల రూపాయల భూ దందాపై మాజీ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాస్ (నాని) సంచలన పత్రాన్ని బయటపెట్టారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ఆయన అత్యంత అత్యవసర వినతిపత్రాన్ని సమర్పించారు. విజయవాడ ప్రస్తుత ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తన రాజ్యాంగ పదవిని, ఢిల్లీలోని రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకుని, తన కుటుంబ సభ్యుల బినామీ సంస్థల ద్వారా తెలంగాణ సార్వభౌమత్వ జాతి సంపదను కొల్లగొడుతున్నారని కేశినేని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) ముందున్న ఆధారాల ప్రకారం సదరు భూమి స్పష్టంగా ప్రభుత్వ భూమిగా తేలిపోయిన నేపథ్యంలో.. ముఖ్యమంత్రి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ ఫిర్యాదుపై తక్షణమే ఉక్కుపాదం మోపడం మినహా మరో మార్గం లేదనే రీతిలో రాజకీయ వర్గాల్లో చర్చ రేకెత్తుతోంది.




### తిరుగులేని కలెక్టర్ రికార్డు.. ప్రైవేట్ వ్యక్తులకు హక్కే లేదు

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ స్వయంగా సర్వోన్నత న్యాయస్థానంలో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ (తేదీ: 19.03.2026) ప్రకారం, శంషీగూడ సర్వే నంబర్ 57లోని మొత్తం 274.33 ఎకరాల భూమి (ఆక్రమణకు గురవుతున్న 112.72 ఎకరాలతో కలిపి) పూర్తి స్థాయిలో ప్రభుత్వ బంజరు భూమి అని నిర్ధారణ అయింది. ఈ భూమిపై పైగా ఆస్మాన్ జాహి వారసులు చెప్పుకున్న ప్రైవేట్ క్లెయిమ్‌లను అలియాత్ కోర్టు (25.11.1957), బోర్డ్ ఆఫ్ రెవెన్యూ (06.05.1976) ఎప్పుడో కొట్టివేసాయి. 1959 నాటి ప్రాథమిక రాజీ డిగ్రీ సైతం ప్రభుత్వం భూమిని విడుదల చేయాలనే నిబంధనకు లోబడి ఉంది, కానీ ప్రభుత్వం ఎన్నడూ ఆ భూమిని విడుదల చేయలేదు.తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) సమాచార సాంకేతిక (ఐటీ) పార్క్ కోసం ప్రతిష్టాత్మకంగా కేటాయించిన ఈ వేల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తిని కాపాడటం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి చట్టపరమైన బాధ్యతగా మారింది. ఈ రకమైన తిరుగులేని న్యాయపరమైన ఆధారాలు ఉన్నప్పటికీ, ఎంపీ కేశినేని శివనాథ్ అండతో సదరు భూమాఫియా కూటమి భారీ యంత్రాలతో నాగమ్మ దేవాలయం సమీపంలో అక్రమంగా బారికేడ్లు వేసి, ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి తెగబడటం పట్ల తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

### సర్వోన్నత న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించే రాజీ కుట్ర..

ఈ భారీ భూ కుంభకోణంలో సర్వోన్నత న్యాయస్థానాన్ని సైతం తీవ్రంగా వంచించే ప్రయత్నం జరుగుతోందని కేశినేని నాని ఆరోపించారు. ఎంపీ కేశినేని శివనాథ్ కుమారుడు కేశినేని వెంకట్ చౌదరి నిర్వాహక భాగస్వామిగా ఉన్న బినామీ సంస్థ 'ఎక్సెల్లా ప్రాపర్టీస్', 'మై ప్యాలెస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ'లు ఒక కూటమిగా ఏర్పడ్డాయి. ఈ భూమిపై ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ (ఈడీ) విధించిన యాక్టివ్ ఫ్రీజ్‌లను, అలాగే హెచ్‌డీఐఎల్ 55 శాతం అభివృద్ధి హక్కులను నిరోధిస్తూ జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) ముంబై బెంచ్ ఇచ్చిన స్టే ఉత్తర్వులను సర్వోన్నత న్యాయస్థానం ముందు పూర్తిగా దాచిపెట్టారు.పీఎంసీ బ్యాంక్ స్కామ్ ద్వారా తరలించిన నిధులు ఈ ఆస్తిలోకి మళ్లించబడ్డాయనే ఆరోపణలపై ఈడీ ఇప్పటికే హెచ్చరిక నోటీసు జారీ చేసింది. ఈ కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆంక్షలను దాటవేస్తూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద సర్వోన్నత న్యాయస్థానంలో దొంగచాటుగా ప్రైవేట్ రాజీ పిటిషన్లు (ఐ.ఏ నెం. 240414 ఆఫ్ 2025, ఐ.ఏ. నం. 40600 ఆఫ్ 2026) వేసి, లూటీని క్రమబద్ధీకరించుకోవాలని చూస్తున్నారని నాని ఆధారాలతో సహా లేఖలో బట్టబయలు చేశారు.

### వందల కోట్ల ముందస్తు విక్రయాల దందా.. మధ్యతరగతి కుటుంబాల విలవిల

కేవలం భూమిని ఆక్రమించడమే కాకుండా, ఎంపీ కేశినేని శివనాథ్ రాజకీయ అండదండలతో 'కేశినేని డెవలపర్స్', 'ఎక్సెల్లా ప్రాపర్టీస్' సంస్థలు ఎలాంటి తెలంగాణ రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ (TG RERA) అనుమతులు లేకుండానే హైదరాబాద్ వ్యాప్తంగా భారీ ముందస్తు విక్రయాల (ప్రీ-లాంచ్) మోసాలకు తెరలేపాయని లేఖలో పేర్కొన్నారు. లేని ప్రాజెక్టులను ఉన్నట్లు చూపిస్తూ, ప్లాట్లు ఇస్తామనే అబద్ధపు వాగ్దానాలతో వందలాది మధ్యతరగతి కుటుంబాల నుండి వందల కోట్ల రూపాయలను వసూలు చేసి వంచించారని మండిపడ్డారు.ఈ విధంగా వసూలు చేసిన ప్రజా ధనాన్ని తిరిగి శంషీగూడ భూ ఆక్రమణ చర్యలకు మళ్లించారని తెలిపారు. ఈ దోపిడీ నెట్‌వర్క్ కేవలం కూకట్‌పల్లికే పరిమితం కాకుండా.. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12, గచ్చిబౌలి, ప్రగతి నగర్, శంకర్ పల్లి, పటాన్ చెరువు, దుండిగల్ వంటి గజం స్థలం లక్షలలో పలికే ప్రాంతాలలో విస్తరించిందని, ఇది ముమ్మాటికీ ఎంపీ రాజకీయ బలంతో సాగుతున్న వ్యవస్థీకృత ఆర్థిక నేరమని కేశినేని నాని స్పష్టం చేశారు.

### రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు కేశినేని నాని డిమాండ్లు:న్యాయస్థానంలో జోక్యం:

ప్రభుత్వ ప్రధాన న్యాయవాది (అడ్వకేట్ జనరల్) ద్వారా సర్వోన్నత న్యాయస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున తక్షణమే ఇంటర్వెన్షన్ అప్లికేషన్ దాఖలు చేసి, కలెక్టర్ అఫిడవిట్, పారిశ్రామిక సంస్థ (TGIIC) కేటాయింపులను రికార్డుల్లోకి తెచ్చి, ప్రైవేట్ వ్యక్తుల మోసపూరిత రాజీ పిటిషన్లను పూర్తిగా కొట్టివేయించాలి.

### హైడ్రా రంగ ప్రవేశం:

హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన మరియు ఆస్తుల పరిరక్షణ సంస్థ (HYDRA) కమిషనర్‌కు తక్షణ ఆదేశాలు జారీ చేసి, శంషీగూడలోని ఈ 112.72 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం అధీనంలోకి తీసుకుని, అక్కడ వేసిన అక్రమ నిర్మాణాలను, బారికేడ్లను తక్షణమే కూల్చివేయాలి.

### క్రిమినల్ కేసులు:

ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నించినందుకు, క్రిమినల్ అక్రమ ప్రవేశం, చీటింగ్ కేసుల కింద విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఆయన కుమారుడు కేశినేని వెంకట్ చౌదరి, ఎక్సెల్లా ప్రాపర్టీస్ భాగస్వాములపై సైబరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ప్రథమ సమాచార నివేదిక (FIR) నమోదు చేయాలి.ఖాతాల ఫ్రీజ్: ఆర్థిక నేరాల విభాగం (EOW), తెలంగాణ రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ (TG RERA) ద్వారా సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధితుల సొమ్మును రికవరీ చేయడానికి సదరు కార్పొరేట్, వ్యక్తిగత బ్యాంకు ఖాతాలను తక్షణమే నిలిపివేయాలి (ఫ్రీజ్ చేయాలి).

### ఉన్నతాధికారులకు నకళ్లు:

కాగా ఈ లేఖ యొక్క నకళ్లను హైడ్రా కమిషనర్, టీజీఐఐసీ ఎండీ, రెవెన్యూ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ కలెక్టర్, తెలంగాణ డీజీపీ, టీజీ రెరా చైర్మన్‌లకు అధికారికంగా పంపారు.

సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు, పక్కా ప్రభుత్వ రికార్డులు కళ్లముందే ఉన్నందున, ఈ వేల కోట్ల భూమాఫియాను అణచివేయడానికి, చట్టబద్ధమైన పాలనను కాపాడటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం గట్టి చర్యలు తీసుకోక తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మూసి పునరుజ్జీవనం



ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అభివృద్ధి పేరుతో పేదల జీవితాలు దెబ్బతినకుండా ప్రతి నిర్ణయం మానవీయ కోణంలోనే ఉంటుందని స్పష్టం చేశారు.తక్షణ పునరావాసం: ప్రాజెక్ట్ కారణంగా ఇళ్లు కోల్పోయే పేద కుటుంబాలకు తక్షణమే ఉచిత రెండు పడకల గదుల (డబుల్ బెడ్‌రూమ్) ఇళ్లను కేటాయించాలి. దీనికి సంబంధించిన కార్యాచరణను వెంటనే అమలు చేయాలి.న్యాయమైన పరిహారం: భూములు, ఆస్తులు కోల్పోయే వారికి చట్టబద్ధమైన పరిహారం, సరైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు.

### ప్రజా కోణంలో నిర్ణయాలు:

భూ సేకరణ ప్రక్రియలో అధికారులు నిరంకుశంగా వ్యవహరించకుండా, ప్రజా సంక్షేమమే పరమావధిగా మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి.

### భాగస్వామ్య అధికారులు వీరే...

ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నిరోధక జనరల్ (ఐజీ) రాజీవ్ గాంధీ హనుమంతు, మూసి నది తీర ప్రాంత అభివృద్ధి ప్రాజెక్ట్ (మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్) నిర్వహణ సంచాలకులు (ఎండీ) ఈ.వి. నర్సింహారెడ్డి, హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

### మూసి తీరంలో సరికొత్త నగర జీవనం!

దశాబ్దాలుగా మూసి నది కాలుష్యం కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను, వరదల సమయంలో ఎదుర్కొంటున్న కష్టాలను శాశ్వతంగా తొలగించేందుకే ఈ బృహత్తర ప్రాజెక్టును తలపెట్టినట్లు మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా వరద నియంత్రణ, నీటి శుద్ధీకరణ, పచ్చదనం పెంపుదలతో పాటు రోడ్లు, ఉద్యానవనాలు (పార్కులు), నడకదారులు (వాక్‌వేలు), వినోద కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తద్వారా మూసి పరివాహక ప్రాంతాలను పర్యాటక, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి ప్రధాన కేంద్రాలుగా మార్చి, భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు.

## వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి
# అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క

ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో 100 శాతం వేతనాల విధానం కొనసాగించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌కు 75 శాతం కేంద్ర వాటా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పీఎం ఆవాస్ యోజన కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో కేటాయింపులు లేవని... ఆ పథకం కింద తక్షణమే గృహాలు మంజూరు చేయాలని సీతక్క కోరారు. పీఎంజీఎస్‌వై రోడ్లకు అటవీ అనుమతులు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణలో జల్ సంచార్ విభాగంలో 13 జాతీయ అవార్డులు సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.

# తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

కొనసాగుతున్న ఆర్. భాస్కరన్‌కు జోన్-2 (బాసర) డీఐజీ అదనపు బాధ్యతలు కేటాయించారు. స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎం. విజయ్ కుమార్‌కు హైదరాబాద్ నార్త్ రేంజ్ జాయింట్ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న చి. సింధు శర్మను ఇంటెలిజెన్స్ సీఐ సెల్ ఎస్పీగా బదిలీ చేసి, ఎస్ఐబీ ఎస్పీ బాధ్యతలు కూడా అప్పగించారు. ఎస్ఐబీ ఎస్పీగా ఉన్న వై. సాయి శేఖర్‌ను సికింద్రాబాద్ రైల్వే పోలీస్ ఎస్పీగా బదిలీ చేశారు. హైదరాబాద్ డీసీపీ (ఎస్ఎం అండ్ ఐటీ)గా ఉన్న చెన్నూరి రూపేష్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ చి. ప్రవీణ్ కుమార్లను సీఐడీ ఎస్పీలుగా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఆర్. వెంకటేశ్వర్లును హైదరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీగా నియమించారు. వనపర్తి అదనపు ఎస్పీ (అడ్మిన్)గా ఉన్న రాజేష్ మీనాను వికారాబాద్ అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బదిలీ చేశారు. వికారాబాద్ అదనపు ఎస్పీ (అడ్మిన్)గా ఉన్న బి. రాములు నాయక్‌ను ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేసి, డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

సుమారు 3 వేల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్య ఉందని.. మూడు నెలల్లో సమస్య పరిష్కరించాలన్నారు. ఈ మేరకు నెట్‌వర్క్ సంస్థలతో మాట్లాడాలని సూచించారు. నవచేతన పేరుతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ చేపట్టిన ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ విధానంపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పిల్లల ఎదుగుదల, వారి మానసిక, శారీరక పరిస్థితులను అధ్యయనం చేస్తున్నట్టు అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 33,949 మంది పిల్లలను స్క్రీన్ చేసినట్టు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేవారితో పాటు ఇళ్లకు కూడా వెళ్లి స్క్రీనింగ్ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు చెప్పారు. స్క్రీనింగ్‌తో పాటు... ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై పైలెట్ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ-ఫ్రాన్స్ సరికొత్త పర్యాటక సమరస్యం!

మంత్రి జూపల్లి కృష్ణారావు వారికి వివరించారు. హైదరాబాద్ మహానగరం ప్రపంచస్థాయి నగరంగా వేగంగా ఎదుగుతూనే, తన సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడుకుంటోందని చెప్పారు. తెలంగాణ పర్యాటక ప్రాధాన్యతలను ఫ్రాన్స్‌లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం, అక్కడి పర్యాటక సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రెండు ప్రాంతాల మధ్య ఉన్న సాంస్కృతిక సారూప్యతలు, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి అవకాశాలను అధ్యయనం చేసేందుకు ఒక 'సంయుక్త బృందాన్ని' (జాయింట్ టీమ్) ఏర్పాటు చేయాలని మంత్రి ప్రతిపాదించారు. ఇది దీర్ఘకాలిక భాగస్వామ్యానికి బలమైన పునాది వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



### పర్యాటక రంగమే ఆర్థిక రథచక్రం: ఫ్రాన్స్ ప్రతినిధి బృందం

ప్రపంచంలోనే అత్యధికంగా పర్యాటకులు సందర్శించే దేశాల్లో ఫ్రాన్స్ అగ్రస్థానంలో ఉందని, ఏటా 10 కోట్లకు పైగా అంతర్జాతీయ పర్యాటకులు తమ దేశాన్ని సందర్శిస్తున్నారని ఫ్రాన్స్ రాయబార కార్యాలయ ప్రధాన అధికారి మార్క్ లామీ తెలిపారు. పర్యాటక రంగం కేవలం వినోదం మాత్రమే కాదని, దేశ ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు, విదేశీ పెట్టుబడులకు అద్భుతమైన చోదక శక్తి అని పేర్కొన్నారు. "భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్య రక్షణ, ఔషధ తయారీ (ఫార్మా), సాంకేతిక రంగాలలో ఇప్పటికే బలమైన భాగస్వామ్యం ఉంది. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 200 మంది ఫ్రెంచ్ పౌరులు నివసిస్తున్నారు. తెలంగాణతో పర్యాటక, సాంస్కృతిక, వారసత్వ పరిరక్షణ రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఫ్రాన్స్ సంపూర్ణ సిద్ధంగా ఉంది."“మార్క్ లామీ, ఫ్రాన్స్ రాయబార కార్యాలయ ప్రధాన అధికారి” హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని విశిష్ట పర్యాటక ప్రాంతాలను ఫ్రెంచ్ పర్యాటకులకు మరింత చేరువ చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని ఫ్రాన్స్ ప్రతినిధి బృందం ఈ సందర్భంగా హామీ ఇచ్చింది. ఈ సంయుక్త కార్యాచరణ రాబోయే రోజుల్లో తెలంగాణ పర్యాటక రంగానికి అంతర్జాతీయ గుర్తింపుతో పాటు సరికొత్త పెట్టుబడులను తీసుకువస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియలో కీలక ఘట్టం
## ఎల్బీనగర్‌లో 'ఎస్ఐఆర్' పత్రాల పంపిణీ

**- ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఏఎంసీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి పిలుపు**

**ఎల్బీనగర్, జూన్ 29: భారత శక్తి** ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఓటు హక్కు నమోదు, సవరణల ప్రక్రియలో భాగంగా ఎల్బీనగర్ గ్రామీణ పరిధిలో ఓటర్ల గణన (SIR) పత్రాల పంపిణీ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు (బూత్ నంబర్లు) 129, 130లలో ప్రత్యేక ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రజలందరికీ గణన పత్రాలను (Enumeration Forms) అందజేసినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ (AMC) డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తెలిపారు.

### ఇంటింటికీ ప్రచారం -- అవగాహన

ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లారు. ఓటర్ల గణన ప్రక్రియ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకుని, ఓటర్ల జాబితాలో పేర్లు సక్రమంగా నమోదయ్యేలా చూసుకోవాలని కోరారు. ఎన్నికల జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకుఈ ప్రక్రియఎంతోదోహదపడుతుందని పేర్కొన్నారు.

### కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు

ఈ క్షేత్రస్థాయి పరిశీలన, పంపిణీ కార్యక్రమంలో:
- ఎండీ. షఫీ, ఎస్కే. హుస్సేన్



- ఎండీ. తాహేర్ భాయ్, ఎండీ. అస్లాం - స్థానిక కాంగ్రెస్ నాయకులు
- బూత్ స్థాయి ఏజెంట్లు (BLAs), బూత్ స్థాయి అధికారులు (BLOs)

-ప్రాంతీయ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.“ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు పాత్ర అత్యంత కీలకం. ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేందుకు నిర్వహించే ఈ గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ప్రజలందరూ బాధ్యతగా తమ వివరాలను నమోదు చేయించుకుని సహకరించాలి.” లిపన్యాల జైపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్.

## బంగాళాఖాతంలో భారత్‌కు డబుల్ టెన్షన్..
# చైనా, పాక్‌ల కొత్త వ్యూహం!



బంగాళాఖాతంలో భారత నౌకాదళానికి కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. పాకిస్థాన్ నౌకాదళంలోకి కొత్తగా చేరిన అత్యాధునిక సబ్‌మెరైన్ 'పీఎన్ఎస్ హ్యాంగోర్' ఈ ప్రాంతంలో సంచరించడం, అదే సమయంలో బంగ్లాదేశ్‌లో చైనా నిర్మించిన 'బీఎన్ఎస్ పెకువా' నౌకా స్థావరం సిద్ధమవడం భారత్‌కు భద్రతాపరంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ రెండు పరిణామాలు కలిసి భారత తూర్పు తీరంలో వ్యూహాత్మక ఒత్తిడిని పెంచుతున్నాయి.చైనా సహకారంతో నిర్మించిన పీఎన్ఎస్ హ్యాంగోర్, పాకిస్థాన్‌కు అప్పగించిన 8 జలాంతర్గాములలో మొదటిది. ఇందులో ఉన్న ఎయిర్-ఇండిపెండెంట్ ప్రొపల్షన్ (AIP) వ్యవస్థ వల్ల, బ్యాటరీలను రీఛార్జ్ చేయడానికి ఉపరితలానికి రాకుండానే మూడు వారాల పాటు నీటి అడుగున ఉండగలదు. ఇటీవల కరాచీలో నౌకాదళంలో చేరిన ఈ సబ్‌మెరైన్, శ్రీలంకలోని కొలంబోను సందర్శించి బంగాళాఖాతంలోకి తిరిగి వచ్చింది.

మరోవైపు, బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్ సమీపంలో చైనా నిర్మించిన బీఎన్ఎస్ పెకువా నౌకా స్థావరం కూడా ఆందోళనలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ స్థావరంలో 8 యుద్ధ నౌకలు, 6 జలాంతర్గాములను నిలిపే సామర్థ్యం ఉంది. బంగ్లాదేశ్ వద్ద కేవలం రెండు సబ్‌మెరైన్‌లే ఉన్న నేపథ్యంలో, ఈ స్థావరాన్ని చైనా, దాని మిత్ర దేశాల నౌకలు ఉపయోగించుకుంటాయని స్పష్టమవుతోంది. “చైనా, పాకిస్థాన్ యుద్ధనౌకలు ఇక్కడకు వస్తే భారత్ ఏమీ చేయలేదు. వాటిని పర్యవేక్షించేందుకు అదనపు బలగాలను మోహరించాల్సి వస్తుంది” అని భారత నౌకాదళానికి చెందిన ఓ రిటైర్డ్ వైస్ అడ్మిరల్ అభిప్రాయపడ్డారు.ఈ బేస్ చైనా, పాక్ సబ్‌మెరైన్‌లకు లాజిస్టిక్స్ హబ్‌గా మారే ప్రమాదం ఉందని రక్షణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ స్థావరం వ్యూహాత్మకంగా అండమాన్ నికోబార్ దీవులకు సుమారు 1,000 కిలోమీటర్ల దూరంలో, భారత తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నం నుంచి కూడా దాదాపు అంతే దూరంలో ఉండటం గమనార్హం. బంగాళాఖాతంలో చైనా నౌకల కదలికలను ఎదుర్కోవడానికి భారత్ వద్ద శక్తిమంతమైన నిఘా వ్యవస్థ ఉన్నప్పటికీ, పొరుగు దేశాల స్థావరాలను ఉపయోగించుకుంటూ పాక్, చైనా జలాంతర్గాములు ఇంత సమీపంలో సంచరించడం తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది.

# సంపాదకీయం

భారత శక్తి
VOICE OF INDIAN

## ఆర్థిక నేరాలకు అంతం ఎప్పుడు

దేశవ్యాప్తంగా ఏడాదికి లక్షల మంది సైబర్ నేరగాళ్ల మాయాజాలంలో చిక్కుతుంటే, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే 30వేల ఫిర్యాదులు నమోదవుతున్నాయి. రోజూ సగటున రూ.కోటి నేరగాళ్ల పరం అవుతుండటమే కాదు. ఆ సొమ్ము సరిహద్దులు దాటిపోతుండటం దేశ ఆర్థిక భద్రతకు సవాలుగా నిలుస్తోంది. ఈ డబ్బులు డ్రగ్స్ అక్రమ రవాణా, ఉగ్రవాదం వంటి కార్యకలాపాలకు ఇంధనంగా మారుతుండటం జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తోంది. మరోవైపు ఈ అధిక క్రైమ్‌రేట్‌లో చాలా మంది చదువుకున్న యువకులే సైబర్ నేరాల బారినపడుతున్నారు. ఎంత అవగాహన కల్పించనప్పటికీ ఇంకా సైబర్ నేరాల బారినపడుతూనే ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజు సుమారు 2400 మంది 1930 నంబరును సంప్రదిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి సంబంధించి డీజీపీ సీవీ ఆనంద్ ఇటీవల రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, ఎస్‌హెచ్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రోజుకు సగటున 108 ఆర్థిక నేరాలు నమోదవుతున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) 2024 గణాంకాలు చెబుతున్నాయి.దేశవ్యాప్తంగా నమోదవుతున్న వాటిలో 18 శాతం తెలంగాణలోనే నమోదవుతున్నట్లు ఈ నివేదికలో తేలింది.మిగిలిన రాష్ట్రాల కంటే తెలంగాణలో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహిస్తున్న కారణంగా పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు ఎక్కువగా ఉండటం దీనికి ఓ కారణంగా చెప్పవచ్చని ఎండ్ నౌ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనిల్ రాచమల్ల బీబీసీతో చెప్పారు.ప్రజల్లో ఉన్న 'ఆశ'ను నేరగాళ్లు క్యాష్ చేసుకుంటూ.. ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు చెబుతున్నారు.ఇందులో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణలో అత్యధికంగా 39,127 ఆర్థిక నేరాలు రికార్డ్ అయ్యాయి.తెలంగాణలో అత్యధికంగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్లలోనే ఎక్కువగా ఆర్థిక నేరాలు రిపోర్ట్ అవుతున్నట్లు చెబుతున్నారు పోలీసులు."మోసపోయిన మొత్తం రూ.2 కోట్లకు పైబడి ఉంటేనే ఆర్థిక నేరాల విభాగం వద్ద రిపోర్ట్ అవుతున్నాయి. సైబరాబాద్‌లో రూ.3 కోట్లకు పైబడిన కేసులు రిపోర్ట్ అవుతుంటాయి. అంతకన్నా తక్కువ మొత్తంలో ఉంటే, అలాంటి నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు రిఫర్ చేస్తున్నాం" అని మనోహర్ చెప్పారు.ప్రజల్లో పెట్టుబడుల నుంచి రాబడిపై అత్యాశ పెరిగిపోయి ఈ తరహా మోసాలకు అవకాశం ఏర్పడుతోందని ఆయన చెప్పారు.హైదరాబాద్ పరిధిలో రూ.75 లక్షలకు మించిన మోసాల్లో ఆర్థిక నేరాల విభాగం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారుఆర్థిక నేరాల్లో ఎక్కువగా ఫోర్జరీ, చీటింగ్, ఫ్రాడ్ కేసులే రిపోర్ట్ అవుతున్నట్లు ఎన్సీఆర్బీ నివేదిక చెబుతోంది."మా వద్దకు వస్తున్న చాలా కేసుల్లో.. ముందుగా బాధితులు కొంతమొత్తం పెట్టుబడి పెడుతున్నారు. దానిపై ఎంతో కొంత లాభం గడిస్తున్నారు. తర్వాత ఇంకొంత పెట్టుబడి పెడుతున్నారు. దానికీ లాభం వస్తోంది.మోసగాళ్లు అలా వారిని నమ్మించిన తర్వాత ఒకేసారి పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టమని చెబుతున్నారు. పెట్టిన వెంటనే నిందితులు బోర్డు తిప్పేయడం లేదా డబ్బుతో ఉడాయించడం జరుగుతోంది. అప్పుడు మోసపోయామని బాధితులు గ్రహిస్తున్నారు.పెట్టుబడికి తగ్గట్టుగా కాకుండా ఎక్కువగా లాభాలు ఇస్తున్నారంటేనే అనుమానించి, డబ్బులు పెట్టకపోతే మోసపోకుండా ఉండేందుకు వీలుంటుంది" అని ఒక పోలీసు అధికారి చెప్పారు.దేశవ్యాప్తంగా నమోదైన ఆర్థిక నేరాల్లో 1,92,382 నేరాలు ఈ మూడు కేటగిరీల్లోనే ఉన్నాయి.

తెలంగాణ విషయానికి వస్తే 38,312 నేరాలు ఈ కేటగిరీలోనే నమోదయ్యాయి.ఇందులో రియల్ ఎస్టేట్ మోసాలు ఎక్కువగా రిపోర్ట్ అవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో ముందుగానే డబ్బులు కట్టించుకుని, తిరిగి సమయానికి ఫ్లాట్లు అప్పగించకపోవడంతో బాధితులు తాము మోసపోయామని గుర్తించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు"ఆర్థిక, సైబర్ నేరాల విషయంలో అవగాహన బాగా పెరిగింది. కేసుల నమోదుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటవుతున్నాయి.

దానివల్ల ప్రజలు కూడా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తున్నారు" అని చెప్పారు అనిల్ రాచమళ్ల.ఆర్థిక నేరాల్లో ఛార్జి షీట్ రేటు మాత్రం చాలా తక్కువగా ఉంటోంది. 2024లో ఛార్జి షీటు రేటు 39.8 శాతంగా ఉంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా ఛార్జి షీటు రేటు 53.3 శాతంగా ఉంది."ఈ కేసుల విషయంలో సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. వందల సంఖ్యలో బ్యాంకు ఖాతాలు పరిశీలించాల్సి ఉంటుంది. దర్యాప్తు విషయంలో ఆర్థికంగా అనేక విషయాలను జల్లెడ పట్టాలి. బాధితులు కూడా ఒక్కరు కాకుండా ఒకే కేసులో ఎక్కువ మంది ఉంటారు. దానివల్ల ఛార్జి షీటు విషయంలో ఆలస్యమవుతోంది" అని ఓ పోలీసు అధికారి అన్నారు. : ఇళ్లలో పని మనుషులుగా చేరి నేరాలకు పాల్పడుతున్న కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వారి వివరాలన్నీ సేకరించి భద్రపరచాలని డీజీపీ సీవీ ఆనంద్? పోలీసులను ఆదేశించారు. సీఐడీ విభాగం బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. వచ్చే అక్టోబరులో మహిళా పోలీసు కాన్ఫరెన్స్, నవంబరులో పోలీస్ రీట్రీట్ నిర్వహించాలని నిర్ణయించారు. శాంతిభద్రతలు, క్షేత్రస్థాయి విధుల్లో మహిళా పోలీసులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని డీజీపీ సూచించారు.

## స్వయం ధృవీకరణ ముసుగులో

# అక్రమ నిర్మాణాల దందా

### అనుమతి ఒకటికి.. నిర్మాణం మరొకటికి!

సాహెబ్‌నగర్ కలాన్ గ్రామంలోని ప్లాట్ నెం. 34 (పశ్చిమ భాగం), ప్లాట్ నెం. 35 (తూర్పు భాగం) పరిధిలో గల 127.92 చదరపు మీటర్ల స్థలంలో భవన నిర్మాణానికి యజమాని కె. అనిత (భర్త కె. సురేష్) మున్సిపల్ కార్పొరేషన్ నుండి అనుమతి పొందారు. మున్సిపల్ చట్టం మరియు స్వయం ధృవీకరణ పద్ధతి కింద కేవలం వాహనాల నిలుపుదల స్థలం (స్టిల్ట్ పార్కింగ్) మరియు రెండు పై అంతస్తుల నివాస భవన నిర్మాణానికి మాత్రమే తాత్కాలిక అనుమతి లభించింది.కానీ, అధికారికంగా మంజూరైన ప్రణాళికను సదరు ఆస్తి యజమాని పూర్తిగా పక్కనబెట్టారు. ఎలాంటి అదనపు అనుమతులు లేదా చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా, మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా ఏకంగా మరో రెండు అదనపు అంతస్తులను అక్రమంగా నిర్మించారు. అంటే రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని, ఏకంగా నాలుగు అంతస్తుల భారీ భవనాన్ని నిలబెట్టారు.

### అధికారిక ఆధారాలు మరియు భవన నిర్మాణ అనుమతి వివరాలు:

భవన అనుమతి ఫైల్ నెంబర్: 051208/MMC/02183/IABP/C14/2026
భవన అనుమతి నెంబర్: 1955/MMC/IA/C14/2026
అనుమతి జారీ చేసిన తేదీ: 17/04/2026
ఆస్తి చిరునామా: ఇంటి నెం. 5-6-34/2, సర్వే నెం: 201 (పాక్షికం), కొత్తది 201/3, సాహెబ్‌నగర్ కలాన్, హయాత్‌నగర్ సర్కిల్ 14, ఎల్.బి. నగర్ జోన్, రంగారెడ్డి జిల్లా.

### ప్రమాదంలో పొరుగువారి ప్రాణాలు - అగ్నిమాపక భద్రత శూన్యం

ఈ అనధికార నిర్మాణం కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, చుట్టుపక్కల నివాసితుల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భవన నిర్మాణ సమయాల్లో వదలాల్సిన కనీస ఖాళీ స్థలాన్ని (సెట్‌బ్యాక్స్) ఇక్కడ అస్సలు వదల్లేదు. దీనికి తోడు, ప్రామాణిక అగ్నిమాపక భద్రత నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేశారు. ప్రమాదవశాత్తు ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ చట్టాలను దుర్వినియోగం చేస్తూ నిర్మించిన ఈ అక్రమ కట్టడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యూహాలు వ్యక్తమవుతున్నాయి.

### కమిషనర్ కార్యాలయంలో అధికారిక ఫిర్యాదు - తక్షణ చర్యలకు డిమాండ్

ఈ అక్రమ కట్టడంపై హయాత్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో (సర్కిల్ నెం-14) 03/06/2026 న అధికారికంగా ఫిర్యాదు నమోదైంది. ఈ ఫిర్యాదును ఎల్.బి. నగర్ జోన్ జోనల్ కమిషనర్ మరియు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు కూడా సమర్పించారు. నిబంధనలను తుంగలో తొక్కిన సదరు




యజమానిపై కింది చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు గట్టిగా కోరుతున్నారు:

1. మున్సిపల్ అధికారులు వెంటనే నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి భౌతిక ధృవీకరణ చేయాలి.
2. ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయడానికి వెంటనే లిలి'పని నిలిపివేత ఉత్తర్వులు' జారీ చేయాలి.
3. చట్ట పరిరక్షణ కోసం మరియు ప్రజల భద్రత దృష్ట్యా ఈ అనధికారిక అదనపు అంతస్తులను వెంటనే కూల్చివేసి , బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు ప్రారంభించాలి.

నగరంలో ఇలాంటి అక్రమ కట్టడాల పట్ల మున్సిపల్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో, స్వయం ధృవీకరణ విధానాన్ని అడ్డం పెట్టుకుని సాగుతున్న ఈ అక్రమ దందాకు ఎలా అడ్డుకట్ట వేస్తారో వేచి చూడాలి.

# గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం.

## - బసవతారకం ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం.

- అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు.
- గతంలో ఉన్న పెద్ద మనుషులు తినుడు, తాగుడు తప్ప అభివృద్ధిని పట్టించుకోలేదు.
- 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉండి పనులు, పథకాలు పదవులు అమ్ముకున్నారు.
- నియోజకవర్గాన్ని, గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది.

-మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి







జనగామ(భారత శక్తి )జూన్ 29: ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి, జానకిపురం గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్కుర్తి గ్రామంలో 13లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అలాగే కోటి 92లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జానకిపురం గ్రామంలో 30లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభోత్సవం చేసి 15లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రానేజిలకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గత 20ఏళ్లుగా అభివృద్ధిని ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. ఎల్కుర్తి గ్రామానికి నాలుగు వైపులా బిటీ రోడ్లు వచ్చాయంటే కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు చేసినవే అని తెలిపారు. నాడు నేను వేసిన సింగల్ బిటీ రోడ్లను మళ్ళీ నేనే డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు. జాతీయ రహదారి నుండి ఎల్కుర్తి మీదుగా నారాయణగిరి వరకు 18కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు అయిందని, అలాగే కరుణాపురం నుండి సోమదేవరపల్లి మీదుగా ఎల్కతుర్తి వరకు 50కోట్లతో డబుల్ రోడ్డు త్వరలోనే మంజూరు కాబోతుందని వెల్లడించారు. ఈ రోజు ఎల్కుర్తి గ్రామ పరిధిలో కోటి92లక్షలతో సిసి రోడ్డు, రెండు వైపులా సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణాన్ని 60రోజుల్లో పూర్తి చేస్తానని రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఎల్కుర్తి గ్రామం అంటే నాకు ప్రత్యేక అభిమానం అని అన్నారు. అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనం పూర్తి చేసేందుకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఏడాదిలోపు ఎల్కుర్తి గ్రామానికి నాలుగు వైపులా ఉన్న బిటీ రోడ్లను డబుల్ రోడ్లుగా చేసి ఎల్కుర్తి గ్రామ రూపురేఖలు మార్చేస్తానని పేర్కొన్నారు. జానకిపురం గ్రామాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తానని తెలిపారు. నారాయణగిరి నుండి జానకిపురం మీదుగా రాయగూడెం వరకు బిటీ రోడ్డు నిర్మాణానికి త్వరలోనే మంజూరు చేయిస్తానని అలాగే గ్రామ పంచాయతీ భవనానికి నెల రోజుల్లో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే 45లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేసుకున్నామని త్వరలోనే జానకిపురం గ్రామానికి మరో 25లక్షలు సిసి రోడ్లు, అంగన్వాడీ భవనం మంజూరు చేస్తానని అన్నారు. గత 20ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న పెద్ద మనుషులు తినుడు, తాగుడు తప్ప అభివృద్ధిని పట్టించుకోలేదని వాళ్ళు 20ఏళ్లుగా చేయని అభివృద్ధిని నన్ను ఒకేసారి చేయమని అంటున్నారని తెలిపారు. ఒకేసారి కాకపోయినా ఒక్కొక్కటిగా పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నాని అన్నారు. ఏనాడూ ఒక్క పని చేయని సన్నాసులు చాలా మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పనులు, పథకాలు, పదవులు అమ్ముకోవడమే కాకుండా చిల్లర పనులతో నియోజకవర్గ పరువు తీసారని ఆరోపించారు. గత ఎమ్మెల్యే ఎం చేశాడు, ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే ఎం చేస్తున్నాడు అనేది ప్రజలు ఆలోచించాలని కోరారు. పని చేయని వారిని, పని చేసే వారిని ఒకేలా చూడవద్దని అన్నారు. నియోజకవర్గాన్ని, గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు సుధాకర్, జగన్ మోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సర్కారు కీలక నిర్ణయం

## 'ఢిల్లీ ఈవీ పాలసీ 2026'కు ఢిల్లీ కేబినెట్ ఆమోదం




**న్యూఢిల్లీ (భారత శక్తి)** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. "ఢిల్లీ ఈవీ పాలసీ 2026"కు తమ కేబినెట్ ఆమోదం తెలిపిందని ముఖ్యమంత్రి రేఖా గుప్తా సోమవారం ప్రకటించారు. ఈ కొత్త విధానం జూలై 1 నుంచి అమల్లోకి వచ్చి, 2030 మార్చి 31 వరకు కొనసాగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ పాలసీ ద్వారా రాబోయే నాలుగేళ్లలో పౌరులకు సుమారు రూ. 15,000 కోట్ల ప్రయోజనాలు చేకూరుతాయని సీఎం వివరించారు. ఇందులో భాగంగా, ప్రభుత్వం నేరుగా రూ. 7,000 కోట్లను ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయనుంది. మరో రూ. 8,000 కోట్లను పన్ను మినహాయింపులు, ప్రోత్సాహకాల రూపంలో ఈవీ వినియోగదారులకు అందిస్తుంది. లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధు ఆమోదం తర్వాత ఈ పాలసీ అధికారికంగా అమల్లోకి వస్తుంది. ఈ కొత్త పాలసీలో భాగంగా, 2027 జనవరి 1వ తేదీ నుంచి ఢిల్లీలో కొత్త పెట్రోల్ లేదా సీఎన్‌జీ ఆటో రిక్షాల రిజిస్ట్రేషన్‌ను పూర్తిగా నిషేధిస్తారు. ఆ తర్వాత కేవలం ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే అనుమతి ఉంటుంది. అదేవిధంగా, 2028 ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెట్రోల్, సీఎన్‌జీ టూవీలర్ల రిజిస్ట్రేషన్లను కూడా నిలిపివేయనున్నారు. కొత్త విధానం ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసేవారికి 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. కార్ల విషయానికొస్తే, రూ. 30 లక్షల లోపు ఎక్స్-షోరూమ్ ధర ఉన్న వాహనాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, కార్లు, తేలికపాటి గూడ్స్ ట్రక్కులు, గ్రామీణ సేవా వాహనాలతో సహా అన్ని రకాల వాహనాలకు ఈ పాలసీ వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## హర్మూజ్ సంక్షోభంలో భారత్ విజయం..

**న్యూఢిల్లీ (భారత శక్తి)** ప్రపంచాన్ని కుదిపేసిన ఇంధన సంక్షోభ సమయంలో పరిస్థితిని భారత్ సమర్థంగా ఎదుర్కొందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. హర్మూజ్ జలసంధిని దాదాపు నాలుగు నెలలు మూసివేసినా దేశంలో ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. టోల్ చెల్లించకుండానే 12కు పైగా ఎల్‌పీజీ నౌకలను హర్మూజ్ నుంచి తరలించామని వెల్లడించారు.(ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని పురీ పేర్కొన్నారు. ముడిచమురు దిగుమతులను ఒక్క దేశానికే పరిమితం చేయకుండా పలు దేశాల నుంచి తెప్పించామని చెప్పారు. దీంతో దేశంలో వంటగ్యాస్, ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడలేదన్నారు. సంక్షోభ సమయంలో దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తిని కూడా భారీగా పెంచామని వివరించారు. ఇంతకుముందు వంటగ్యాస్ ఉత్పత్తి చేయని రిఫైనరీలను కొద్ది రోజుల్లోనే మార్పులు చేసి ఎల్‌పీజీ తయారీకి సిద్ధం చేశామని చెప్పారు. దీంతో రోజుకు 35 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్న ఉత్పత్తిని 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచగలిగామని తెలిపారు. వంటగ్యాస్ కొరత రాకుండా అల్జీరియా, జపాన్, కెనడా వంటి దేశాలతో కొత్త సరఫరా ఒప్పందాలు కుదుర్చుకున్నామని పురీ చెప్పారు. అమెరికా నుంచి అదనపు ఎల్‌పీజీ కార్గోలను కూడా తెప్పించామని వెల్లడించారు. దీంతో దేశీయ అవసరాలను పూర్తిగా తీర్చగలిగామని అన్నారు.ఇంధన ధరల భారం తగ్గించేందుకు కేంద్రం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని గుర్తుచేశారు. అలాగే బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు వంటగ్యాస్ పంపిణీలో డిజిటల్ అథెంటికేషన్ విధానాన్ని తప్పనిసరి చేశామని చెప్పారు. ఈ చర్యల వల్ల ప్రపంచ ఇంధన సంక్షోభ ప్రభావం భారత వినియోగదారులపై పడకుండా కాపాడగలిగామని హర్దీప్ పేర్కొన్నారు.

## కత్తిని పట్టుకున్న కీసర పోలీసులు..

**- అప్పులు తీర్చడానికి స్నాచింగ్ చేసిన క్యాబ్ డ్రైవర్..**






కీసర, భారతశక్తి: తనకున్న అప్పుల టార్చర్ తట్టుకోలేక, అవి తీర్చాలని ఓ క్యాబ్ డ్రైవర్ గొలుసు దొంగ తననానికి పాల్పడిన ఘటన కీసర పీస్ పరిధిలో జరిగింది. ఆ నిందితుడిని సోమవారం అరెస్ట్ చేశారు పోలీసులు. మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చిర్యాల గ్రామంలో వృద్ధ మహిళ మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును ఉదయం సమయంలో లాక్కొని పోయిన నిందితుడిని కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనెల 26న చిర్యాల గ్రామంలో సోమవారం చిర్యాల గ్రామంలో ఉంటున్న వృద్ధురాలు సింగిరెడ్డి మల్లమ్మ ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించిన దుండగుడు ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు కత్తి అనిల్ కుమార్ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పద్మావతి కాలనీ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**- కాలనీ పర్యటనలో భరోసా ఇచ్చిన మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



**హైదరాబాద్ జూన్ 29(భారత శక్తి ప్రతినిధి):** ఉమ్మడి బి.యన్.రెడ్డి నగర్ పురపాలక సంఘం (జిహెచ్ఎంసి) పరిధిలోని పద్మావతి కాలనీ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారానికి ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయి. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఆదివారం మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. స్థానికులతో కలిసి వీధివీధిన తిరుగుతూ అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.

### సమస్యల ఏకరువు.. వినతుల సమర్పణ

పర్యటనలో భాగంగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్రజలు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు మౌలిక వసతుల సమస్యలను లచ్చి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రహదారుల మరమ్మతులు, మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటుతో పాటు కాలనీ ప్రగతికి అవసరమైన పలు అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు.

### ఒకటొకటిగా సమస్యలన్నీ పరిష్కరిస్తాం: లచ్చి రెడ్డి

ప్రజల సమస్యలపై మాజీ కార్పొరేటర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ.. కాలనీలోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించామని, త్వరలోనే వీటన్నింటినీ ఒకటొకటిగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేస్తామని, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రతినిధులు

ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, ప్రతినిధులు రాంబాయ్, సుభాష్, కిరణ్, ఎంఎస్ రెడ్డి, రఘురాం తదితర స్థానిక నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సరూర్‌నగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్




**ఎల్బీనగర్, జూన్ 29 (భారత శక్తి):** సరూర్‌నగర్ మండల పరిధిలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను తహసీల్దార్ పి. వేణుగోపాల్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేస్తున్న తీరును, ఎన్యూమరేషన్ ఫారాలను,ఆయన తనిఖీ చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలను నమోదు చేయాలని, అనర్హుల వివరాలను నిబంధనల ప్రకారం గుర్తించాలని తెలిపారు.ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులు, అభ్యంతరాలను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# అల్లం వెల్లుల్లి పేస్ట్ కొంటున్నారా..?



ఏ కర్రీకైనా మంచి రుచి రావాలి అంటే తప్పకుండా ఆ వంటల్లో ఉండాల్సిందే అల్లం వెల్లుల్లి పేస్ట్. ఇది వంటలకు రుచిని ఇవ్వడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. అయితే కొంత మంది అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను బయట కొనుగోలు చేస్తారు. కానీ దీని వలన అనేక నష్టాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. కర్రీ రుచిని నాలుగు రెట్లు పెంచే అల్లం వెల్లుల్లి పేస్ట్ ప్రతి ఒకరి వంట రూమ్‌లో తప్పక ఉంటుంది. ఎందుకంటే ఇది వంటలకు ప్రత్యేక రుచిని అందించడంలో మేటి. ముఖ్యంగా నాన్ వెజ్ వంటకాలు వండి తప్పకుండా అల్లం వెల్లుల్లి పేస్ట్ ఉండాల్సిందే అంటారు. చికెన్, మటన్, ఫిష్ వంటి వలకు ఇది అద్భుతమైన రుచిని అందిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఇంట్లోనే అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసుకొని పెట్టుకుంటారు. కర్రీ రుచిని నాలుగు రెట్లు పెంచే అల్లం వెల్లుల్లి పేస్ట్ ప్రతి ఒకరి వంట రూమ్‌లో తప్పక ఉంటుంది. ఎందుకంటే ఇది వంటలకు ప్రత్యేక రుచిని అందించడంలో మేటి. ముఖ్యంగా నాన్ వెజ్ వంటకాలు వండి తప్పకుండా అల్లం వెల్లుల్లి పేస్ట్ ఉండాల్సిందే అంటారు. చికెన్, మటన్, ఫిష్ వంటి వలకు ఇది అద్భుతమైన రుచిని అందిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఇంట్లోనే అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసుకొని పెట్టుకుంటారు. కానీ ఈరోజుల్లో కొంత మంది తమ బిజీ షెడ్యూల్ కారణంగా ఇంట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసుకోకుండా, బయట నుంచి కొనుగోలు చేసుకొని వంటల్లో ఉపయోగిస్తున్నారు. కానీ ఇది ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే ప్యాకింగ్ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ చాలా వరకు కల్తీనే ఉంటుందంట. అంతే కాకుండా ఇది వంటలకు అంతగా రుచిని ఇవ్వకపోవడమే కాకుండా, అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందంట. ఎందుకంటే? సహజంగా తయారు చేసినది చాలా తాజాగా, ఎలాంటి రసాయనలు లేకుండా ఉంటుంది. కానీ మార్కెట్లో లభించే అల్లం వెల్లుల్లి పేస్ట్ అనేక రకాల రసాయనాలతో తయారు అవుతుందంట. అందుకే బయట అల్లం వెల్లుల్లి పేస్ట్ కొనుగోలు చేసేటప్పుడు దానిని సరిగ్గా చూసి, కల్తీని గుర్తించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. తాజా అల్లం ఘాటు వాసనతో లేత గోధుమ రంగులో ఉంటుంది. కల్తీ అయిన అల్లం వెల్లుల్లి పేస్ట్ పుల్లగా ఉంటుందంట. అలాగే ఫ్రెష్ అల్లం వెల్లుల్లి పేస్ట్ మందంగా చాలా సన్నగా అస్సలే ఉండదంట. అలాగే అల్లం వెల్లుల్లి పేస్ట్ ప్యాకెట్ పై అల్లం, వెల్లుల్లి కాకుండా నీరు ఉప్పు రాసి ఉంటే అస్సలే ఆ ప్యాకెట్ కొనుగోలు చేయకూడదంట. అంతే కాకుండా అల్లం వెల్లుల్లి పేస్ట్ ముదురు రంగులో, నీళ్లలా ఉంటే కూడా అది కల్తీ అని భావించాలంటున్నారు నిపుణులు.

## ల్యాప్‌టాప్‌ను ఇలా ఉపయోగిస్తున్నారా.?



వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ పెరిగింది. దీని వల్ల చాలామంది ఇంటి నుంచి పని చేస్తున్నారు. దీని కారణంగా ల్యాప్‌టాప్‌ల వాడకం ఎక్కువైంది. అయితే ల్యాప్‌టాప్‌ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. రోజంతా ల్యాప్‌టాప్ ఉపయోగించడం వల్ల శరీరంపై చెడు ప్రభావం చూపుతోంది. ల్యాప్‌టాప్ నుంచి వెలువడే వేడి వల్ల చర్మం, అంతర్గత కణజాలం దెబ్బతింటున్నాయి. వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ పెరిగింది. దీని వల్ల చాలామంది ఇంటి నుంచి పని చేస్తున్నారు. దీని కారణంగా ల్యాప్‌టాప్‌ల వాడకం ఎక్కువైంది. అయితే ల్యాప్‌టాప్‌ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. రోజంతా ల్యాప్‌టాప్ ఉపయోగించడం వల్ల శరీరంపై చెడు ప్రభావం చూపుతోంది. ల్యాప్‌టాప్ నుంచి వెలువడే వేడి వల్ల చర్మం, అంతర్గత కణజాలం దెబ్బతింటున్నాయి. ల్యాప్‌టాప్ ఎక్కువ సేపు ఒడిలో పెట్టుకొని పని చేయడం వల్ల పురుషుల్లో సంతానలేమి సమస్యలు ఏర్పడుతాయి. అదే సమయంలో ఇంటర్నెట్ కనెక్షన్‌కి రేడియేషన్‌కి సంబంధించినది కాబట్టి ల్యాప్‌టాప్ కంటే వైఫైకి కనెక్ట్ చేయడం వల్ల ఎక్కువ నష్టం జరుగుతోంది. ల్యాప్‌టాప్ వేడి మహిళల కంటే పురుషులకే ఎక్కువ హాని చేస్తుంది. దీనికి కారణం శరీర ఆకృతి. స్త్రీలలో గర్భాశయం శరీరం లోపల ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తి అవయవాలు బయట ఉంటాయి. దీని కారణంగా రేడియేషన్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటుంది. అందుకే మగవాళ్లు ల్యాప్‌టాప్‌లు వాడేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అధిక ఉష్ణోగ్రత కారణంగా స్పెర్మ్ నాణ్యత దెబ్బతింటుంది. కాబట్టి సంతానోత్పత్తిలో సమస్యలు ఏర్పడుతాయి. ల్యాప్‌టాప్‌ను ఒడిలో ఉంచుకొని ఎక్కువసేపు పనిచేయడం కంటే ఇది ఇంకా చాలా డేంజర్. తక్కువ ఫ్రీక్వెన్సీ రేడియేషన్ హార్డ్ డ్రైవ్ నుంచి విడుదలవుతుంది. ఇది చాలా ప్రమాదం. దీనివల్ల నిద్రలేమి, తీవ్రమైన తలనొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి.ల్యాప్‌టాప్‌ను ఒడిలో ఉంచుకోవడానికి బదులుగా కొంతమంది టేబుల్‌పై పెట్టుకొని పనిచేస్తారు. దీని కారణంగా ల్యాప్‌టాప్ రేడియేషన్ నేరుగా శరీరంపై పడుతుంది. దీని నుంచి వెలువడే వేడి మిమ్మల్ని అనారోగ్యానికి గురి చేస్తుంది. ల్యాప్‌టాప్‌ను నిరంతరం ఉపయోగించడం మానుకోండి. ఇది కండరాలలో నొప్పిని కలిగిస్తుంది.

## బరువు తగ్గించే పిల్స్ వాడుతున్నారా?



వేగంగా బరువు తగ్గాలనే కోరిక, ఊబకాయం పెరుగుదల, శరీర ఆకృతి పట్ల పెరుగుతున్న ఆందోళన... ఈ కారణాలతో బరువు తగ్గించే మాత్రల వాడకం భారతదేశంలో విపరీతంగా పెరిగింది. అయితే, ఈ మాత్రలు నిజంగా సురక్షితమేనా? ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయా, లేక ప్రమాదకరం కావా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిపుణులైన వైద్యులు ఈ బరువు తగ్గించే మాత్రల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలపై కీలక విషయాలను వెల్లడించారు. వేగంగా బరువు తగ్గాలనే ఆశ, ఊబకాయం పెరుగుదల, శరీర ఆకృతిపై పెరుగుతున్న ఆందోళన.. ఈ కారణాలతో బరువు తగ్గించే మాత్రల వాడకం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగింది. ఈ మాత్రలను సాధారణంగా రెండు రకాలుగా విభజించవచ్చు. ఒకటి, వైద్యుల ప్రిస్క్రిప్షన్‌తో లభించే మందులు. మరొకటి, ఓవర్-ది-కౌంటర్ (రూజ) సప్లిమెంట్లు. ప్రిస్క్రిప్షన్‌తో లభించే వాటిలో ఆర్లిస్టాట్ వంటి కొవ్వును గ్రహించకుండా అడ్డుకునేవి, ఫెంటెర్మైన్ వంటి ఆకలిని అణచివేసేవి ఉన్నాయి. అయితే, ఆన్‌లైన్‌లో విక్రయించే, ఫిట్‌నెస్ నిపుణులు ప్రచారం చేసే, ఆయుర్వేద, మూలికా ఫార్ములేషన్లుగా చెప్పబడే ఓటీసీ "బరువు తగ్గించే మాత్రలు" చాలా వరకు నిబంధనలు లేకుండానే అమ్ముడవుతున్నాయి. ఈ మందులు వాడటం ఆపేసిన తర్వాత, ముఖ్యంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి మారకపోతే, చాలా మంది మళ్లీ బరువు పెరుగుతారని వైద్యులు అంటున్నారు. సొంత వైద్యం, నియంత్రణ లేని సప్లిమెంట్ల వాడకం వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. బరువు తగ్గించే మందుల వలన తరచుగా జీర్ణ సమస్యలు, రక్తపోటు పెరుగుదల, ఆందోళన, నిద్రలేమి, గుండె వేగం పెరగడం వంటి దుష్ప్రభావాలు కలుగుతాయి. కాలేయ నష్టం, హార్మోన్ల మార్పులు, ఇతర మందులతో చర్యలు వంటివి మరింత తీవ్రమైన సమస్యలకు దారి తీస్తాయి. వైద్య సలహా లేకుండా ఈ మందులు వాడినా, ఇతర మందులతో కలిపి తీసుకున్నా ప్రమాదం విపరీతంగా పెరుగుతుందని డాక్టర్ ఖితానీ హెచ్చరించారు. కొందరు ప్రజలు దుష్ప్రభావాలకు ఎక్కువ గురవుతారు. యువతరం, ఒత్తిడికి లోనై, తమ రూపం గురించి ఆందోళన చెందుతూ, నిరూపితం కాని ఉత్పత్తులను వాడతారు. మహిళలలో థైరాయిడ్ సమస్యలు, పీసీఓఎస్‌తో బాధపడేవారు ఈ మందులను విచక్షణారహితంగా వాడితే, అంతర్గత హార్మోన్ల సమస్యలు పెరిగే అవకాశం ఉంది. లివర్ కు రిస్క్.. కొన్ని సందర్భాలలో, ఓటీసీ బరువు తగ్గించే సప్లిమెంట్లను ఎక్కువ కాలం పాటు, అసంబద్ధంగా వాడటం వలన కాలేయ వైఫల్యం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత వంటి తీవ్రమైన దుష్ప్రభావాలు తలెత్తినట్లు వైద్య నిపుణులు గుర్తించారు. ఇటీవల ఒక యువతి "ఆన్‌లైన్"లో లభించే "సహజ" ఫ్యాట్ బర్నర్‌ను వాడిన తర్వాత, ఆమె శరీరంలో ఆంఫెటమైన్ లాంటి పదార్థాలు ఉన్నట్లు పరీక్షల్లో తేలింది.

# పడుకునే ముందు దిండు కింద వెల్లుల్లి పెట్టుకుంటే..



నేటి ఆధునిక జీవనశైలిలో నిద్రలేమి ఒక పెద్ద సమస్యగా మారింది. చాలామంది రాత్రుళ్లు ప్రశాంతంగా నిద్రపట్టక ఇబ్బందులు పడుతుంటారు. ఇది శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అయితే, కొన్ని సులువైన ఇంటి చిట్కాలతో ఈ సమస్యను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాంటి అద్భుతమైన చిట్కాలలో ఒకటి, వెల్లుల్లిని దిండు కింద ఉంచుకోవడం. భారతీయ వంటకాల్లో వెల్లుల్లికి ప్రత్యేక స్థానం ఉంది. ఇది కేవలం రుచి, సువాసన కోసమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మనకు తెలియని ఎన్నో లాభాలు వెల్లుల్లిలో దాగి ఉన్నాయి. ఇటీవలి అధ్యయనాల ప్రకారం, వెల్లుల్లి మానవులకు మంచి నిద్రను అందించడంలో గణనీయంగా సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు దిండు కింద ఒక వెల్లుల్లి రెబ్బను ఉంచుకుంటే, మీరు అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వెల్లుల్లి పోషకాలకు నిలయం. ఇందులో విటమిన్-బి6, థయామిన్, పాంథోతేనిక్ యాసిడ్, విటమిన్-సి వంటి విటమిన్లు, అలాగే మాంగనీస్, ఫాస్ఫరస్, కాల్షియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. నిద్రకు ముందు దిండు కింద వెల్లుల్లిని ఉంచడం వల్ల దోమల బెడద తగ్గుతుంది. దీని సువాసన గది అంతా వ్యాపించి జలుబు, దగ్గు నుండి రక్షణ కల్పిస్తుంది. నిద్రలేమితో బాధపడేవారికి కూడా ఇది సహాయపడుతుంది. నిజానికి, వెల్లుల్లిలో ఉండే విటమిన్ బి1, బి6లు నాడీ వ్యవస్థకు మెలటోనిన్‌ను చేరవేయడంలో సహాయపడతాయి. ఇది ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. ఇందులో ఉండే యాంటీ-టాక్సిన్ గుణాలు ముక్కు దిబ్బడను తగ్గించి, ఇన్‌ఫెక్షన్లు శ్వాసకోశ సమస్యల నుండి రక్షిస్తాయి. దిండు కింద ఒక వెల్లుల్లి రెబ్బను ఉంచడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్ర సంబంధిత రుగ్మతలు దూరమవుతాయని ప్రాచీన కాలం నుంచి నమ్మకం ఉంది. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ వల్ల వచ్చే ఘాటైన వాసన నిద్రను ప్రేరేపించి, ప్రశాంతమైన ప్రభావాన్ని చూపుతుందని శాస్త్రీయంగానూ చెబుతున్నారు. దిండు కింద వెల్లుల్లి రెబ్బను ఉంచడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. అయితే, మీకు వెల్లుల్లి ఘాటు వాసన నచ్చకపోతే, వెల్లుల్లితో తయారుచేసిన పానీయం కూడా మీ నిద్ర సమస్యలను సరిచేయగలదు. ఇందులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది.

ఇది నిద్రను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వెల్లుల్లి వాసనను నేరుగా తీసుకోలేకపోతే, దాని రసాన్ని నీటిలో కలిపి తాగవచ్చు. ఇలా చేయడం వల్ల వెల్లుల్లి వాసన బాధించదు, ప్రయోజనాలు లభిస్తాయి. దీన్ని నిద్రకు ముందు తాగడం మంచిది. దీనికోసం ముందుగా ఒక చిన్న గిన్నెలో ఒక వెల్లుల్లి రెబ్బను వేడి చేయండి. తరువాత, ఒక గ్లాసు పాలు వేయండి. వేడి చేసి, రుచికి సరిపడా చక్కెర తేనె కలపండి. ఈ పాలను వేడిగా కాని, చల్లగా కాని తాగవచ్చు. ఇది మీకు ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. తప్పకుండా ఒకసారి ప్రయత్నించండి.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మంచిర్యాల ప్రతినిధి, జూన్ 29 (భారత శక్తి): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్ మండలాలకు చెందిన 111 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి విలువైన (53,90,800 )/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోనే మన మంచిర్యాల నియోజకవర్గానికి 2911 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, జిల్లా ఆత్మ చైర్మన్ సింగతి మురళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# రసాభాసగా మున్సిపల్ మీటింగ్

-అజెండాపై చర్చకు బిజెపి కార్పొరేటర్ల డిమాండ్
- నిరాకరించిన మేయర్
-మున్సిపల్ మీటింగ్ ను బహిష్కరించిన బిజెపి కార్పొరేటర్లు
- కార్యాలయం బిజెపి నిరసన





మంచిర్యాల ప్రతినిధి, జూన్ 29 (భారత శక్తి): మంచిర్యాల నగరపాలక సంస్థ సమావేశం సోమవారం వాడివిడిగా సాగింది. కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లో అభివృద్ధి పనులు సంబంధించి మేయర్ ధరణి మధుకర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశం ఆరంభంలోనే బిజెపి ప్రతిపక్ష ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ అజెండా అంశాలపై అభ్యంతర వ్యక్తం చేశారు. చర్చకు అవకాశం ఇవ్వాలని మేయర్ ను కోరారు. దీనికి మేయర్ నిరాకరించడంతో వాగ్వాదం జరిగింది. బిజెపి కార్పొరేటర్లకు షోకాస్ నోటీస్ ఇవ్వాలని మేయర్ కమిషనర్ ను ఆదేశించారు. మేయర్ వైఖరిని నిరసిస్తూ ముఖేష్ గౌడ్ తో పాటు కార్పొరేటర్లు కస్తూరి నాగరాజ్, బోట్ల అనిత సత్యం సమావేశాన్ని బహిష్కరించారు. కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలిసిన బిజెపి శ్రేణులు మున్సిపల్ కార్యాలయం వద్ద చేరుకొని నిరసన చేపట్టిన బిజెపి కార్పొరేటర్లకు మద్దతుగా ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు మున్సిపల్ వద్దకు చేరుకొని నిరసనకారులను బలవంతంగా లాక్కెళ్లారు. పోలీసులు నాయకులు మధ్య ఒకానొక దశలో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒకవైపు బిజెపి నిరసన సాగుతుండగానే మరోవైపు మున్సిపల్ సాధారణ సమావేశం కొనసాగింది. పలు అభివృద్ధి అంశాలపై పాలకపక్షం ఆమోదం తెలిపింది.

### - ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న పాలకపక్షం

మున్సిపల్ పాలకవర్గం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని బిజెపి ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి వివరాల కోసం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ మున్సిపల్ కార్యాలయంకి రాగా పోలీసులు అడ్డుకున్నారు. బిజెపి కార్పొరేటర్లతో కలిసి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డైరెక్షన్లో మున్సిపల్ పాలకవర్గం దోచుకో దాచుకో అన్నట్లు అభివృద్ధి పనుల పేరుతో అక్రమాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని మండిపడుతూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి మృతి..

- ముగ్గురికి తీవ్ర గాయాలు



మంచిర్యాల ప్రతినిధి, జూన్ 29(భారత శక్తి): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం సమీపంలోని జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా,మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఆగి ఉన్న లారీని ఓ కారు అతివేగంతో వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది.కారులో ప్రయాణిస్తున్న సాయి సుశీల్ అనే ఇంటర్మీడియట్ విద్యార్థి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను స్థానికులు, వాహనదారులు ఎంతో శ్రమించి, కారు తలుపులు పగలగొట్టి బయటకు తీశారు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారు లక్షెట్టిపేట వాసులుగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారు మంచిర్యాలలో నివాసం ఉంటున్నట్లు తెలిసింది.మృతుడు సాయి సుశీల్ తల్లిదండ్రులు శారద, నరేందుల కృష్ణమోహన్ ఇద్దరూ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఓటర్ల వివరాలు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి, జూన్ 29 (భారత శక్తి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాలు అందించి ఓటర్ల నుండి సేకరించిన సమాచారం బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 21, 15 వార్డులలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను మండల తహసిల్దార్ సతీష్ కుమార్, అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని, ఓటర్ల నుండి సేకరించిన వివరాలను బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 29 (భారత శక్తి )ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్-చెంగిచెర్లలో తాగునీటి సరఫరా ప్రెషర్ పెంచాలి

-జలమండలి ఈడీ పంకజా గారికి వినతిపత్రం అందజేసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



ఉప్పల్, భారత శక్తి ప్రతినిధి, జూన్ 29:మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్, చెంగిచెర్ల డివిజన్లలో తాగునీటి సరఫరా తక్కువ ప్రెషర్తో జరుగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, తగిన ప్రెషర్తో నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జలమండలి ఈడీ శ్రీమతి పంకజ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బొమ్మకు కళ్యాణ్ కుమార్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, బింగి జంగయ్య యాదవ్, చీరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో 26 ఫిర్యాదుల స్వీకరణ

- అదనపు ఎస్పీ చంద్రయ్య.



భారత శక్తి న్యూస్,రాజన్న సిరిసిల్ల, జూన్ 29: జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులను అదనపు ఎస్పీ చంద్రయ్య స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ బాధితుల సమస్యలను చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు.అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అదనపు ఎస్పీ తెలిపారు.

## బీఎల్ఏ-2 సమీక్ష సమావేశాల్లో పాల్గొన్న మంత్రి



మంచిర్యాల ప్రతినిధి, జూన్ 29 (భారతశక్తి): క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీమా గార్డెన్‌లో , భీమారం మండల కేంద్రంలోని నందనవనంలో నిర్వహించిన బీఎల్ఏ -2 సమీక్ష సమావేశాల్లో రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.పార్టీ బూత్ స్థాయి కార్యకలాపాలు,సంస్థాగత బలోపేతం,సభ్యత్వ నమోదు,ప్రజా సమస్యల పరిష్కారంపై చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయాలని అన్నారు, బీఎల్ఏ-2 వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడం తోపాటు ఓటరు జాబితాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని పేర్కొన్నారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి,ప్రతి బూత్‌లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,బీఎల్ఏ -2 సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్-చెంగిచెర్ల రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి

- కొత్త వాటర్ లైన్లు, వాటర్ జంక్షన్లు ఏర్పాటు చేయాలి.

-జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



ఉప్పల్, భారత శక్తి ప్రతినిధి, జూన్ 29: బోడుప్పల్--చెంగిచెర్ల ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బోడుప్పల్-చెంగిచెర్ల రహదారి విస్తరణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే తాగునీటి సరఫరా ప్రెషర్‌ను పెంచడంతో పాటు కొత్త వాటర్ లైన్లు, కొత్త వాటర్ జంక్షన్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు మెరుగైన రహదారులు, నిరంతర తాగునీటి సరఫరా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బలోపేతమైన నీటి పంపిణీ వ్యవస్థ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బొమ్మకు కళ్యాణ్ కుమార్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, బింగి జంగయ్య యాదవ్, చీరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

- కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజావాణికి 172 దరఖాస్తుల రాక.

భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూన్ 29: ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

### డివిజన్ స్థాయి ప్రజావాణిలో

సిరిసిల్ల, వేములవాడలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులు రాగా, అధికారులు స్వీకరించి . సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ప్రజావాణికి మొత్తం 09 దరఖాస్తులు రాగా, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జెడ్పీ సీఈఓ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## వారోత్సవాల్లో జెండా ఆవిష్కరించిన చైర్మన్ విజ్జన్ రావు.



రేగొండ,జూన్29(భారత శక్తి): ప్రాథమిక సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు జెండా ఆవిష్కరించారు. సహకార సంఘాల ఐదేళ్ల పూర్తి సందర్భంగా స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో జరిగిన వారోత్సవాల్లో చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు ఆధ్వర్యంలో కార్యాలయ అధికారులు రైతులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు సహకార సంఘాల నుంచి ఆర్టికల్ ఆధ్వర్యంలో పాటు సొసైటీ అభివృద్ధికి పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు తో పాటు సీఈఓ కోడూరు జగన్, సొసైటీ సీనియర్ అధికారి రిలీఫ్ రెడ్డి, సంతోష్, సామల సురేందర్ రెడ్డి, పలు గ్రామాలకు చెందిన రైతులు వారోత్సవాల్లో పాల్గొన్నారు.

# ముళ్లపందిని నాటు తుపాకితో వేటాడిన ఇద్దరికి 14 రోజుల రిమాండ్




**గిద్దలూరు(భారత శక్తి)** గుండ్లకమ్మ రేంజ్ పరిధిలోని అంబవరం బీట్ ప్రాంతంలో నాటు తుపాకితో ముళ్లపందిని అక్రమంగా వేటాడి చంపిన ఇద్దరు నిందితులను అటవీ శాఖ అధికారులు అరెస్టు చేశారు.అరెస్టు చేసిన నిందితులు దిగువమెట్ట గ్రామానికి చెందిన మండ్లా శ్రీనివాసులు, గుర్రం పెద్ద గురవయ్యగా గుర్తించారు. వీరిని గిద్దలూరు అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

# ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించడమే ప్రియదర్శిని బ్యాంకు లక్ష్యం.

**– బ్యాంకు చైర్మన్ బి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి**



**ఆదోని జూన్ (భారత శక్తి).** ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించడమే తమ ప్రియదర్శిని బ్యాంక్ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ ప్రియదర్శిని బ్యాంక్ చైర్మన్ బి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తేజిత ప్రతినిధితో సోమవారం స్థానిక ప్రియదర్శిని బ్యాంక్ లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31 2025 నాటికి బ్యాంకు నికర లాభం 76.12 లక్షలు కాగా 31. 3.2026 నాటికి 88.29 లక్షలు నికర లాభం అర్జించి బ్యాంకు అభివృద్ధి దిశలో పయనిస్తుందని చైర్మన్ తెలిపారు. బ్యాంక్ అభివృద్ధి సుస్థిరత ఇవన్నీ ఖాతాదారుల మీదనే ఆధారపడి ఉంటాయి అని బ్యాంక్ ఖాతాదారులు సుశీలురు కావడం బ్యాంకుకు పురోగా అభివృద్ధిలో భాగస్వాములు కావటం విశేషం అన్నారు. మార్చి 31 2025 నాటికి బ్యాంకు మూలధనం 177.66 లక్షల కాగా 31. 3. 2026 నాటికి 162.64 లక్షల మూలధనాన్ని మరింత పెంచుకోవడానికి వాటాదారులు మరియు రుణగ్రస్తులు తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తున్నారని వారు అన్నారు. బ్యాంకు డిపాజిట్లు మార్చి 31 2025 నాటికి 56.20 కోట్లు కాగా 31 మార్చి 2026 నాటికి 59.55 కోట్లు డిపాజిట్లు రావడం సంతోషదగ్గ విషయం అన్నారు. డిపాజిట్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు ముందుగానే డీఐసీజీసీ వద్ద డిపాజిట్లు అన్నింటిని పూర్తిగా ఇన్సూరెన్స్ చేయడమైనది అన్నారు. దీని వలన బ్యాంకులో 5 లక్షల రూపాయల వరకు ఉన్న డిపాజిట్లకు భీమా రక్షణ చేకూర్తుందన్నారు. డిపాజిట్ దారుల భద్రతే మేనేజ్మెంటు ప్రియదర్శిని బ్యాంక్ ప్రథమ కర్తవ్యం అని, దీన్ని ప్రియ దర్శిని బ్యాంక్ అన్నివేళలా జాగ్రత్త పాటిస్తుందని చెప్పటానికి సంతోషిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరము బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులకు వాటాదారులకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం బ్యాంక్ ఆవరణలో 29వ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ లక్ష్మణరావు, డైరెక్టర్లు దర్శనలాల్,దీపక్,నరేంద్ర కుమార్,శ్రీధర్ రెడ్డి తో పాటుబ్యాంకు సీఈవో రమేష్, సిబ్బంది ప్రకాష్ రెడ్డి, రాజకుమార్ ,శశిధర్, ఫరూక్ సాబ్,యువరాజ్,నీలకంఠ, శ్రీమతి రాణి, ఖాతాదారులు వాటాదారులు తదితరులు పాల్గొనడం జరిగిందన్నరు. బ్యాంకు వివిధ పద్దుల కింద ఇచ్చిన రుణాలన్నీ భద్రతతో కూడుకున్నవన్నారు. బ్యాంకు ఆర్జించిన లాభాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది 10% శాతం డివిడెండ్ ను చెల్లించడానికి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. బ్యాంకు చేస్తున్న సేవలను బట్టి రిజర్వ్ బ్యాంక్ గ్రేడ్ వన్ బ్యాంకుగా గుర్తింపు పొందుతూ ఉందన్నారు. బ్యాంకు ఇచ్చిన వివిధ రుణాల వసూళ్లలో కూడా 98% ప్రియదర్శిని బ్యాంక్ ముందు అడుగులో ఉండడం విశేషం అన్నారు. ప్రియదర్శిని బ్యాంకు తమ వంతు సహకారాలు అందిస్తున్న బ్యాంకులవారికి కోఆపరేటివ్ సొసైటీల వారికి బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు

# బీసీ కాలనీ రోడ్డు సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు

**– జె.సి ఆదేశాలతో సర్వే చేపట్టిన అధికారులు.**

**– సర్వే పనులను పరిశీలించిన బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి.**

**తుగ్గలి(భారత శక్తి):** తుగ్గలి మండల కేంద్రంలోని బీసీ కాలనీ ప్రజలు గత 30 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతూ తుగ్గలి నవీన్ రెడ్డి శనివారం రోజున జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.దీనిపై వెంటనే స్పందించిన జిల్లా యంత్రాంగం రోడ్డు సర్వేకు ఆదేశాలు జారీ చేసింది.సోమవారం రోజున విలేజ్ సర్వేయర్ నిషాత్,వీఆర్ఏ హంపయ్య లు బీసీ కాలనీలో రోడ్డు సర్వేను పూర్తి చేశారు.ఈ సందర్భంగా తుగ్గలి నవీన్ రెడ్డి స్వయంగా సర్వే పనులను పరిశీలించి,రోడ్డు నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా త్వరగా ప్రారంభించి బీసీ కాలనీ ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ ప్రజలు,గ్రామ పెద్దలు బంగారప్ప, టైలర్ శ్రీను,బ్రహ్మయ్య,గ్యాస్ రామాంజి,ఆటో శేఖర్,సాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో ఎస్‌బీఐ బీసీ సీఎస్‌పీ పాయింట్ ప్రారంభించిన మేనేజర్ నరేష్



**రేగొండ, జూన్ 29 (భారత శక్తి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని వివిధ గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేసేందుకు రేగొండలో ఎస్‌బీఐ బ్యాంక్ బీసీ సీఎస్‌పీ పాయింట్‌ను ప్రారంభించారు. రేగొండ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ నరేష్ చేతుల మీదుగా ఈ మినీ బ్యాంక్ సోమవారం ప్రారంభించారు ఈ సీఎస్‌పీ పాయింట్‌ను నారాయణపూర్ గ్రామ నివాసి మోటం రాజుకు కేటాయించారు. ఇక్కడ జీరో బ్యాలెన్స్ అకౌంట్లు తెరవడం, కేవైసీ అప్‌డేషన్, నగదు డిపాజిట్, విత్‌డ్రా వంటి సేవలు అందుబాటులో ఉంటాయని మేనేజర్ నరేష్ తెలిపారు. 10 సంవత్సరాలు పైన నిండిన ప్రతి ఒక్కరూ ఈ సీఎస్‌పీ పాయింట్ ద్వారా జీరో అకౌంట్ తెరవవచ్చని, బ్యాంక్‌కు వెళ్లే అవసరం లేకుండా గ్రామంలోనే బ్యాంకింగ్ సేవలు పొందవచ్చని సీఎస్‌పీ నిర్వాహకుడు మోటం రాజు తెలిపారు. బ్యాంకు ఖాతా, నగదు లావాదేవీలు, ఇతర బ్యాంకింగ్ సమాచారం కోసం మోటం రాజును లి9640544093లి నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయినీల సమస్యలు పరిష్కరించాలి

**– కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి దేవానంద రెడ్డికి యుటియఫ్ కడప జిల్లా శాఖ వినతి.**

**బద్వేలు (భారత శక్తి)** కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీల సమస్యలను పరిష్కరించాలని కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి డి.దేవానంద రెడ్డికి యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది.ఆదివారం ఉదయం కేజీబీవీ పాఠశాలల కార్యదర్శి దేవానందం రెడ్డి కాశీనాయన మండలంలోని కొండ్రాజు పల్లెకు విచ్చేసిన సందర్భంగా ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ కెజిబివి పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది చాలీచాలని జీతాలతో పనిచేస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని కోరారు.కడప జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో ప్రిన్సిపల్స్ మరియు టీచర్స్ గా పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల సేవల పునరుద్ధరణ మరియు బదిలీలకు సంబంధించిన విషయంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును అనుసరించి పాత పని ప్రదేశాలలో విధుల్లోకి చేర్చుకుంటూ, తగిన ఉత్తర్వులు జారీ చేయుటకు తగు చర్యలు తీసుకొన వలసినదిగా కోరారు. అలాగే కడప జిల్లాలోని వివిధ కేజీబీవీ లలో 2025 అక్టోబర్ మాసం నుండి 2026 ఏప్రిల్ నెల చివరి పని దినం వరకు పనిచేసిన పార్ట్ టైం పీజీటీలకు మార్చి నెల వరకు మాత్రమే వేతనాలు చెల్లించడం జరిగిందని, ఏప్రిల్ నెలకు సంబంధించి వారు పనిచేసినప్పటికీ జీతాలు చెల్లించలేదని పేర్కొన్నారు. జిల్లా అధికారులు కేజీబీవీ సిబ్బందితో పని చేయించుకుని జీతాలు చెల్లించే సందర్భంలో రాష్ట్ర అధికారుల ఆదేశాలు అవసరమని కాలయాపన చేయడం తగదన్నారు. వారు పనిచేసిన కాలానికి వేతనం చెల్లించుటకు తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా వారు కోరారు. అలాగే కేజీబీవీ సిబ్బందికి హెల్త్ కార్డులు మరియు ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారికి ఉద్యోగ భద్రతతో పాటు పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయినీల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కార్యదర్శి కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి డి.దేవానందరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయినీల బదిలీల విషయంలో కోర్టు తీర్పు విషయాన్ని ప్రభుత్వంతో చర్చించి, సంబంధిత ఉపాధ్యాయినీలకు తగు న్యాయం చేస్తామన్నారు. మిగతా సమస్యల పట్ల కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కుర్రా చెన్నయ్య, కె.ప్రసాద్ డి.సుబ్బారావు, కె.సుధాకర్, జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ ఓబుల్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి జోజయ్య, కేజీబీవీ ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి బోల్తా పడ్డ సెలైన్ లోడ్ ఐచర్



**తుగ్గలి(భారత శక్తి)** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామం విద్యుత్ ఉపకేంద్రం మలుపు వద్ద చెన్నైకు సెలైన్ బాటిల్ లోడ్ తో వెళ్తున్న ఎంహెచ్ 04 ఎల్ఈ 3783 ఐచర్ వాహనం సోమవారం రోజున అదుపుతప్పి బోల్తా పడింది.ఐచర్ వాహనం బోల్తా పడడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయని,ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలియజేశారు.ఐచర్ బోల్తా పడడంతో లారీలో గల సెలైన్ బాటిల్స్ చల్లాచెదురుగా పడిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరగడానికి గల కారణాలను తెలుసుకొని విచారణ చేపట్టారు.

# ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మిక తనిఖీ

**– రోగుల సమస్యలపై నేరుగా ఆరా, అక్కడికక్కడే పరిష్కారానికి ఆదేశాలు.....**



ఆళ్లగడ**(భారత శక్తి)** ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు స్వయంగా వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రోగులకు సరైన వైద్యం అందుతున్నదా? వైద్యులు, సిబ్బంది సకాలంలో స్పందిస్తున్నారా? మందులు అందుబాటులో ఉన్నాయా? ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు? అని రోగులు, వారి కుటుంబ సభ్యులను నేరుగా ప్రశ్నించి సమస్యలను తెలుసుకున్నారు.రోగులు తెలిపిన సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు సంబంధిత వైద్యాధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద రోగికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆసుపత్రిలో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్యుల సేవలు, రోగుల పట్ల సిబ్బంది వ్యవహారశైలిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ప్రజల సమస్యలను కార్యాలయానికి పరిమితం కాకుండా నేరుగా క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మిక తనిఖీ ఆసుపత్రి సిబ్బందిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలనే చైతన్యాన్ని తీసుకొచ్చింది.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలి



జగిత్యాల, జూన్ 29 (భారత్ శక్తి ప్రతినిధి): యువత చదువుకునే సమయంలో మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా మంచి మార్గంలో నడుస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జగిత్యాలలోని సుమంగళి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని, అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈగల్ బృందాలను ఏర్పాటు చేసిందన్నారు. యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. డ్రగ్స్‌ను ఒక్కసారి ప్రయత్నించినా జీవితాన్నే నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యాసంస్థలు లేదా పరిసరాల్లో డ్రగ్స్ విక్రయం, వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసైన వారి కోసం ప్రభుత్వం డీ–అడిక్షన్ కేంద్రాల్లో చికిత్స, కౌన్సెలింగ్ సేవలు అందిస్తోందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, 'నషా ముక్త్ భారత్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల అనంతరం 6వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ మచునూరి లక్ష్మీరాజు యాదవ్



నర్సాపూర్, జూన్ 29 (భారత శక్తి న్యూస్): నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నర్సాపూర్ పట్టణంలోని 6వ వార్డులో ఏర్పడిన సమస్యలను పరిశీలించేందుకు మున్సిపల్ చైర్మన్ మచునూరి లక్ష్మీరాజు యాదవ్ సోమవారం పర్యటించారు.వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా పరిశీలించిన చైర్మన్, అవసరమైన మరమ్మతులు చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డులో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియపై స్థానికులతో చర్చించిన చైర్మన్, ప్రజల సమస్యలు, అభ్యర్థనలను తెలుసుకుని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని మచునూరి లక్ష్మీరాజు యాదవ్ పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా ఏర్పడిన ఇబ్బందులను యుద్ధప్రాతిపదికన తొలగించేందుకు మున్సిపాలిటీ అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ పర్యటనలో 6వ వార్డు కౌన్సిలర్ ఇల్యాస్ ఖాన్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానికులు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# దశబ్దకాల డ్రైనేజీ సమస్యకు ఒక్క రోజులో చెక్..!

**కౌన్సిలర్ల విజ్ఞప్తితో 24 గంటల్లో సమస్యకు పరిష్కారం.**




భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూన్ 29: ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం, స్పందన, సమన్వయం ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయో వేములవాడ మున్సిపల్ యంత్రాంగం మరోసారి నిరూపించింది. తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ఎదుట దశాబ్దకాలంగా పేరుకుపోయిన డ్రైనేజీ సమస్యపై స్థానికులు చేసిన ఫిర్యాదుకు కేవలం 24 గంటల్లోనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టింది. వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీనమైన తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ముందు డ్రైనేజీల్లో దశాబ్దకాలంగా చెత్త, మట్టి, వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. ఆస్పత్రికి వచ్చే రోగులు, వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు.ఆదివారం స్వయంగా ఘటనాస్థలికి చేరుకున్న చైర్మన్ పరిస్థితిని పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించి జేసీబీ సహాయంతో దాదాపు పది సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త, మట్టి, వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. మురుగునీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న అవరోధాలను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకొచ్చారు,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని వెంటనే పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. తిప్పాపూర్ 7, 8వ వార్డుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్,మైలారం శ్రీనివాస్ లు ప్రజల మధ్య ఉంటూ సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావడం వల్ల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వబోమని స్పష్టం చేశారు. తాత్కాలిక చర్యలతో కాకుండా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దశాబ్దకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న తిప్పాపూర్ లోని డ్రైనేజీ సమస్య ఒక్కరోజులోనే తొలగిపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు, ఆస్పత్రికి వచ్చే రోగులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్న మున్సిపల్ యంత్రాంగం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు కాసారపు తిరుపతి,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN
మంగళవారం, జూన్ 30, 2026

# ఇండియాలో హైడ్రోజన్ ట్రైన్స్..

**ముంబై(భారత శక్తి)** రోజురోజుకు మనుషుల సంఖ్య పెరిగిపోతుంది. ప్రయాణాలు చేసే వారి సంఖ్య కూడా అధికమవుతోంది. ప్రజల అవసరాలు పెరిగిపోతున్నాయి. ప్రజలు ఉపయోగించే సరుకులు కూడా అదే స్థాయిలో ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటి అప్పుడు సరుకు రవాణా చేయడం కష్టతరంగా మారుతుంది. దీనికి తోడు రైళ్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన అవసరం ఏర్పడుతోంది.మనదేశంలో అనేక విధాలుగా విద్యుత్ తయారవుతున్నప్పటికీ.. ఎక్కువగా థర్మల్ విధానంలోనే కరెంటు తయారు చేస్తున్నారు. థర్మల్ కరెంటు తయారీకి బొగ్గు.. నీరు అవసరం. బొగ్గు అనేది ఒక పరిమితమైన వనరు. ఇలానే తవ్వుకుంటూ పోతే భవిష్యత్తులో బొగ్గు అనేది ఉండదు.

అప్పుడు భవిష్యత్ తరాలు ఇబ్బంది పడుతుంటాయి. అందువల్లే సరికొత్త ఆవిష్కరణ చేశారు శాస్త్రవేత్తలు.విద్యుత్ కాకుండా.. బొగ్గును మండించడం ద్వారా కాకుండా.. హైడ్రోజన్ ద్వారా రైళ్ళను నడిపిస్తున్నారు.. ప్రపంచంలో ఇప్పటికే జర్మనీ, చైనా, జపాన్, అమెరికా దేశాలలో హైడ్రోజన్ తో నడిచే రైళ్లు ఉన్నాయి. అక్కడ అవి విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి.. డీజిల్ రైళ్లకు ఇవి ప్రత్యామ్నయం. వీటివల్ల ఇంధనం ఖర్చు తగ్గుతుంది. కాలుష్యం ఉండదు. శబ్ద కూడా తక్కువ. కేవలం 15 నుంచి 20 నిమిషాల వ్యవధిలోనే ఇంధనం నింపొచ్చు.. దీనివల్ల ఒక్కసారి నింపితే రైలు 1000 కిలోమీటర్ల వరకు ప్రయాణం సాగిస్తూ ఉంటుందిమనదేశంలో సరుకు రవాణా రైళ్ల ద్వారానే అధికంగా సాగుతూ ఉంటుంది. ప్రయాణికులు కూడా కార్యకలాపాలను రైళ్ల ద్వారానే సాగిస్తూ ఉంటారు. రైల్వే శాఖ రైళ్లను నడపడానికి విద్యుత్.. డీజిల్ అధికంగా వినియోగిస్తోంది.. వీటి ఖర్చు కూడా అధికంగా ఉంటున్నది. అందువల్లే హైడ్రోజన్ ఆధారంగా మన దేశంలో కూడా రైళ్లు నడపబోతున్నారు. ఇప్పటికే దేశంలో తొలి హైడ్రోజన్ ట్రైన్ చివరి దశ ట్రయల్ పూర్తయింది. హర్యాన రాష్ట్రంలోని జింద్ , సోనిపాట్ మార్గంలో 120 కిలోమీటర్ల వేగంతో ఈ రైలును పరీక్షించారు. అది విజయవంతం కావడంతో.. త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తారని తెలుస్తోంది. హైడ్రోజన్ రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తే రైల్వే శాఖ మీద ఆర్థికంగా ఒత్తిడి తగ్గుతుంది. మరిన్ని కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి అవకాశం కలుగుతుంది.

## బెల్ట్ షాపులు ఉన్నందుకు కరెంట్ కట్

**వరంగల్,(భారత శక్తి)** జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామం మద్యపాన రహిత గ్రామంగా మారాలని ఇటీవల తీర్మానం చేసుకుంది. అదే లక్ష్యంతో ఒక నిర్ణయాన్ని అమలు చేసింది. గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్న ఆరుగురి ఇళ్లకు అధికారులు విద్యుత్ కనెక్షన్లను పూర్తిగా తొలగించారు. మద్యం రహిత గ్రామం కోసం గతంలో గ్రామసభలో ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయం మేరకే ఈ చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ శాతబోయిన రాజు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విషయం హాట్ టాపిక్ అవుతోంది.గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం... చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడవడం వల్ల స్థానిక యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. దీనివల్ల వారు చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకునే ప్రమాదం ఉందని చాలా మంది గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును, కుటుంబాల బాగును దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నియంత్రించాలని గతంలోనే గ్రామసభలో ప్రత్యేక తీర్మానం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా గ్రామంలో మద్యం విక్రయిస్తే వారి రేషన్ కార్డు, కరెంటుతో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను కూడా నిలిపివేస్తామని సర్పంచ్ శాతబోయిన రాజు హెచ్చరించారు.గొప్ప చరిత్ర, ఆధ్యాత్మిక విలువలు ఉన్న నష్కల్ గ్రామాన్ని ఆదర్శవంతమైన మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో సర్పంచ్ శాతబోయిన రాజు నేతృత్వంలో గ్రామ పెద్దలు ఈ కఠినమైన నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు ప్రజలందరితో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు తీర్మానించారు. కాగా, ప్రస్తుతం కరెంటు కనెక్షన్ కోల్పోయిన వ్యక్తులు, ఇకపై గ్రామంలో ఎలాంటి మద్యం అమ్మేది లేదని ధికారికంగా బాండు పేపర్ రాసి ఇస్తేనే.. వారి ఇళ్లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని పంచాయతీ వర్గాలు స్పష్టం చేశాయి.

# డ్రైవింగ్ లైసెన్స్ ఇక కష్టం



**హైదరాబాద్(భారత శక్తి)** వాహనదారులకు అలర్ట్.. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అంత సులువు కాదు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన పెంచడానికి రవాణాశాఖ సరికొత్త నిబంధనలను తీసుకువస్తోంది. గతంలో లాగా కేవలం వెహికల్ నడపడం వస్తే సరిపోదు. ఇకనుంచి ఆర్టీఏ నిబంధనల ప్రకారం అగ్నిపరీక్షలు పాస్ కావాల్సిందే. ఇందుకోసం రవాణాశాఖ సరికొత్త విధివిధానాలను రూపొందిస్తోంది. ఈ కొత్త విధానం ప్రకారం లైసెన్స్ ప్రక్రియ ఎలా ఉండబోతుందో ఇక్కడ తెలుసుకుందాం.

**కొత్త పరీక్షల విధానం:**

మొదటి దశ : ఎల్ఎల్ఆర్ కోసం స్లాట్ బుక్ చేసుకుని, ఆన్‌లైన్ పరీక్షలో పాస్ కావాలి. ఇందులో ట్రాఫిక్ నియమాలపై కనీస అవగాహనను పరీక్షిస్తారు.

**2 ఆన్‌లైన్ టెస్టులు:** ఎల్ఎల్ఆర్ వచ్చిన తర్వాత, తుది డ్రైవింగ్ టెస్ట్‌కు వెళ్లే లోపు అభ్యర్థులు మరో రెండు ఆన్‌లైన్ పరీక్షలు అటెండ్ అయ్యి, పాస్ కావాల్సి ఉంటుంది. వీటిని అభ్యర్థులు తమ **ఇంటి నుంచే రాసుకోవచ్చు**

డ్రైవింగ్ టెస్ట్: పైన పేర్కొన్న ఆన్‌లైన్ పరీక్షల్లో పాసైన వారికి మాత్రమే టెస్ట్ ట్రాక్‌పై వాహనం నడిపేందుకు అనుమతి ఇస్తారు. ఏ దశలో ఫెయిలైనా మళ్లీ పరీక్ష రాయాల్సి ఉంటుంది.

అవగాహన వీడియోలు & మార్పులు:

వీడియోల వీక్షణ: ఆన్‌లైన్ టెస్టులు రాయడానికి ముందు అభ్యర్థులు రహదారి భద్రత, డ్రైవింగ్ మెళకువలు, అతివేగం వల్ల జరిగే నష్టాలపై రవాణాశాఖ రూపొందించిన 2 నుండి 3 గంటల నిడివి గల వీడియోలను చూడాల్సి ఉంటుంది.

వాహన్ సారథి పోర్టల్: ఈ కొత్త నిబంధనలకు అనుగుణంగా త్వరలోనే 'వాహన్ సారథి' అనే పోర్టల్‌లో మార్పులు చేయనున్నారు.

**దళారుల నియంత్రణకు బయోమెట్రిక్:**

ఇకనుంచి ఏజెంట్ ల జోక్యాన్ని పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు చేపట్టనున్నారు అధికారులు. టెస్ట్ ట్రాక్‌ల వద్ద ఏజెంట్లు, దళారుల జోక్యాన్ని అరికట్టడానికి, పరీక్షలు నిర్వహించకుండానే లైసెన్సులు ఇస్తున్నారనే ఆరోపణలకు చెక్ పెట్టడానికి రవాణాశాఖ బయోమెట్రిక్ (వేలిముద్రల) విధానాన్ని తప్పనిసరి చేయనుంది. మరీ ముఖ్యంగా 25 నుండి 30 ఏళ్ల లోపు యువత అజాగ్రత్త, ర్యాష్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కాపాడటమే ఈ కొత్త విధానం యొక్క ముఖ్య ఉద్దేశంగా అధికారులు చెపుతున్నారు. మరి, ఈ కొత్త నిబంధనలు ఎప్పటినుంచి అమలులోకి రానున్నాయి అనేది చూడాలి.

# ట్రిపుల్ ఐటీకు ఎంపికైన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థిని

**చాగలమర్రి(భారత శక్తి)** చాగలమర్రి మండల పరిధిలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నుంచి ఒంగోలు ఐఐటీ లో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ ఓ.వా. అన్వర్ భాష గారు తెలిపారు. పాఠశాల విద్యార్థిని అయిన ఐ . ఆనంద కుమారి పదవ తరగతి ఫలితాలలో 591 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో ఉన్నత స్థాయి ర్యాంకు సాధించడమే కాకుండా ఐఐటీ ఫలితాలలో ఒంగోలు లో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థినిని అభినందించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, వారి కృషి మరియు పట్టుదల, మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందిస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థిని ఈ అద్భుత విజయం పై తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు

# హైదరాబాద్‌లో నకిలీ గోల్డ్ మ్యాన్స్....

**హైదరాబాద్(భారత శక్తి)** పొందూరు కాటన్ వేస్తారు. దానికి తగ్గట్టుగా వైట్ షూ ధరిస్తారు. మెడలో కిలోల కొద్ది బంగారం ధరిస్తారు. చివరికి మహిళలు కూడా అసూయపడే విధంగా బంగారు నగలు వేసుకుంటారు. పశువుల మెడలో వేసే పలుపు తాళ్ల మాదిరిగా బంగారు గొలుసులు ధరించి ట్రెండ్ సెట్టర్లుగా నిలుస్తూ ఉంటారు.సోషల్ మీడియాలో ప్రత్యేకంగా గ్రూపులు నిర్వహిస్తూ ఉంటారు. సెలబ్రిటీలతో ఫోటోలు దిగుతూ ఉంటారు. సదర్ పండుగలు.. బోనాల పండుగలు.. ఇతర వేడుకల సమయంలో బంగారం ధరించి సందడి చేస్తుంటారు. వివిధ సినిమా ఫంక్షన్ల లో కనిపిస్తూ ఉంటారు. ఆటోగ్రాఫ్ లు ఇస్తూ అదరగొడుతుంటారు. చుట్టూ మళ్ళీ మార్బలంతో హల్ చల్ సృష్టిస్తుంటారు.ఒకప్పుడు ఇటువంటి బంగారాజులు ఒకరి ఇద్దరు మాత్రమే ఉండేవారు. ఇటీవల కాలంలో వీరి సంఖ్య పెరిగిపోయింది. ఓ నివేదిక ప్రకారం హైదరాబాదులో దాదాపు 50 మందికి పైగా ఇటువంటి గోల్డ్ మ్యాన్ లు ఉన్నారు. వీరంతా ఆ స్థాయిలో బంగారం ఎలా సంపాదించారు?. వీరికి ఆ బంగారం ఎక్కడి నుంచి వచ్చింది అనే విషయాల మీద ఆ మధ్య పోలీసులు ఫోకస్ పెట్టడంతో.. వీరి బాగోతం బయటపడింది. తాజాగా తెలంగాణ పోలీసులు అత్తాపూర్ ప్రాంతానికి చెందిన సూర్య కుమార్ అలియాస్ సూర్య భాయ్ ని అరెస్ట్ చేశారు.సూర్య ఒంటిమీద బంగారం ధరించి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచేవాడు. ఇతడికి సోషల్ మీడియాలో లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇతడు ధరించిన బంగారం నిజమని చాలామంది అప్రోచ్ అయ్యారు. అందులో ఒకడిని సూర్య నిండా ముంచాడు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానని హిమాయత్ నగర్ కు చెందిన ఒక కేఫ్ నిర్వాహకుడికి ఏకంగా 32. 30 లక్షలకు ముంచాడు. ఎంతసేపటికి బంగారం ఇవ్వకపోవడంతో ఆ వ్యక్తి సూర్యను నిలదీశాడు. దీంతో మూడు ఐఫోన్లు ఇచ్చాడు. 20 లక్షలకు చెక్కులు ఇచ్చాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు మళ్లీ ఆ కేఫ్ నిర్వాహకుడు కొంతమందితో కలిసి సూర్య ఇంటికి వెళ్లారు. అక్కడ గొడవ చేయడంతో.. సూర్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. సూర్యను పోలీసులు విచారించగా అతని అసలు రంగు బయటపడింది.సూర్య ధరించేది నిజమైన బంగారం కాదు. అది పూర్తిగా వన్ గ్రామ్ గోల్డ్. హైదరాబాద్ నగరంలో ఉన్న బంగారు బాబులు మొత్తం ధరించేది వన్ గ్రామ్ గోల్డ్ మాత్రమే. హైదరాబాదు నగరంలో నిజమైన గోల్డ్ ధరించే వారు కేవలం ఇద్దరు మాత్రమేనని తెలుస్తోంది వారు కూడా పాత బస్తీలో ఉంటారని పోలీసులు చెబుతున్నారు. మిగతా వారంతా ఇలా రోల్డ్ గోల్డ్ ధరించి.. జనాలను మోసం చేస్తున్నారని.. సోషల్ మీడియాలో హైప్ కోసం ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు అంటున్నారు. ఇటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# ట్రాన్స్ ఫార్మర్‌ను ఢీకొన్న టిప్పర్

**- తప్పిన ప్రమాదం**



**కడప(భారత శక్తి)** మైదుకూరు పోరుమామిళ్ల రోడ్డులో ట్రాన్స్ఫార్మర్ను ఇసుక ట్రిప్పర్ ఢీకొట్టింది. తాగిన మైకంలో డ్రైవర్ రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఢీకొట్టడం తో ట్రిప్పర్ బోల్తా పడింది. వేగంగా ఢీకొనడంతో విద్యుత్ స్తంభం విరిగి విద్యుత్తు లైన్లు తెగి పోయాయి. ఈ ఘటనలో రైతు అరటిపంట పాడయింది. ఇసుకను కమలాపురం నుండి శ్రీశైలం ప్రాంతానికి తీసుకెళుతున్నట్లు సమాచారం. లైన్లు ట్రిప్ కావడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు.

# బజ్జీలు తిని 23 మందికి అస్వస్థత

**(భారత శక్తి)**తూర్పుగోదావరి జిల్లా కాజులూరు మండలంలోని దుగ్గుదూరు గ్రామంలో ఫుడ్ పాయిజన్ జరిగి 90 మంది అస్వస్థతకు గురయ్యారు. రహదారి పక్కన బండిలో విక్రయించే బజ్జీలు తినడంతో వారికి వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో ఆసుపత్రిలో చేరారు.

# సహకార సంఘాలు రైతన్నల నేస్తాలు



**రాయచోటి(భారత శక్తి)** సహకార సంఘాలు రైతన్నల అభ్యున్నతికి సహాయపడే నేస్తాలు అని సంబేపల్లి, దేవపట్ల సహకార సంఘాల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి లు తెలిపారు. సోమవారం సంబేపల్లి, దేవపట్ల సహకార సంఘాల కార్యాలయాల్లో సహకార సంఘాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్లు శివప్రసాద్ రెడ్డి, కోటేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ వచ్చే నెల 6 తేదీ వరకు సహకార సంఘాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వారోత్సవాలలో సదస్సులు నిర్వహించి రైతులకు చేయూతనిచ్చే పలు పథకాలను వివరిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం ,హార్టికల్చర్ తదితర రంగాలలో రైతులకు విరివిగా రుణాలు అందించి వారికి చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. అలాగే రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత రైతుల పైన ఉందన్నారు సంబేపల్లి సహకార సంఘం ఆవరణంలో జూలై 1న ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు.సహకార జెండా ఆవిష్కరణ, సహకార రచ్చబండ కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో, పర్సన్ కె. సుబ్బరాజు యాదవ్, పర్సన్ పి. రాధ, రాయచోటి సబ్-డివిజనల్ సహకార అధికారి టి. మధు, సంఘ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి. సబ్జాన్, దేవపట్ల సహకార సంఘం సభ్యులు వేణుగోపాల్ నాయుడు కృష్ణం నాయుడు, రాయచోటి సబ్ డివిజనల్ అధికారి మధు ,సీఈవో ఇందాద్ భాష, సిబ్బంది హరినాథ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. సంఘ సిబ్బంది, సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు. రైతులకు సహకార సంఘాల ద్వారా అందుతున్న పంట రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ సేవలు మరియు సహకార ఉద్యమం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అదేవిధంగా, 01-07-2026న సంభేపల్లి ఖంఅూ మరియు దేవపట్ల ఖంఅూ సంయుక్త ఆధ్వర్యంలో సంభేపల్లి సంఘ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులు, రైతులు మరియు స్థానిక ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## తుగ్గలి మండలానికి మోడల్ స్కూల్‌ను కేటాయించాలి

**- డీఈఓకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ మండల కన్వీనర్ అద్దంకి నాగార్జున యాదవ్**

**తుగ్గలి (భారత శక్తి)**తుగ్గలి మండలంలో ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను తక్షణమే కేటాయించాలని కాంగ్రెస్ మండల కన్వీనర్ అద్దంకి నాగార్జున యాదవ్ కోరారు.ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారికు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలంలో 21 గ్రామ పంచాయతీలు,53 గ్రామాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ మోడల్ స్కూల్ కూడా ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు.మండలంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు నాణ్యమైన విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తుగ్గలి మండల కేంద్రంలోనే ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేసి,ఆధునిక విద్యా సౌకర్యాలు కల్పించాలని డీఈఓను ఆయన కోరారు.ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని డీఈఓ ను కాంగ్రెస్ మండల కన్వీనర్ అద్దంకి నాగార్జున యాదవ్ కోరారు.

### గాయత్రి మరణం వెనుకున్న
# రహస్యం బయటపడాలి

**- హోం మంత్రి అనిత**

**విశాఖ(భారత శక్తి)** ముస్సోరీ లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన రాధా గాయత్రి తల్లిదండ్రులు హోంమంత్రి అనితను కలిసారు. తన కూతురు మరణం, అల్లుడు శ్రీ చరణ్ ప్రవర్తన పై అనుమానాలను సుధాకర్, సత్యవతి హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని తల్లిదండ్రులు కోరారు. ఇప్పటికే అక్కడి పోలీసులతో ఇంచార్జ్ జాయింట్ సీపీ మాట్లాడి కేసు పై వివరాలు తీసుకున్నారని హోంమంత్రి వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని రాధా గాయత్రి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.హోంమంత్రి మాట్లాడుతూ రాధా గాయత్రీ కుటుంబ సభ్యులు కలిశారు.తల్లిదండ్రుల బాధ వర్ణరహితం. రాధా గాయత్రి మరణం పై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉత్తరాఖండ్ డీజీపీతో మాట్లాడమని ఏపీ డిజిపికి చెప్పారు. రాధా గాయత్రి మరణం పై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గాయత్రి మరణం వెనుకున్న రహస్యం బయటపడాలి.నిందితుడికి కఠిన శిక్ష పడాలి. రాధా గాయత్రి తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.

# పీఎఫ్సీ, ఆర్ఎఫ్సీ విలీనం...

**ముంబై,(భారత శక్తి)** ప్రభుత్వ రంగ దిగ్గజ పవర్ ఫైనాన్స్ కంపెనీలు పీఎఫ్సీ, ఆర్ఈసీ విలీనంపై అప్డేట్ వచ్చింది. వీటి విలీనానికి రెండు సంస్థల బోర్డులు ఆమోదం తెలిపాయి. ఇక్కడ షేర్ స్వాప్ రేషియోను కూడా నిర్ణయించింది. ఇన్వెస్టర్ దగ్గర ఉండే ప్రతి 100 ఆర్ఈసీ షేర్లకు 88 పీఎఫ్సీ షేర్లు వస్తాయి. త్వరలో దీనికి రికార్డ్ డేట్ ప్రకటించే అవకాశం ఉంది. ఆలోపు షేర్లను కలిగి ఉండాలన్నమాట. ఈ ప్రకటన నేపథ్యంలో సోమవారం సెషన్‌లో పీఎఫ్సీ షేరు స్వల్పంగా పడిపోయింది.కేంద్ర ప్రభుత్వ రంగానికి చెందిన పవర్ సెక్టార్ ఫైనాన్స్ దిగ్గజాలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్ఈసీ లిమిటెడ్ విలీనానికి రెండు కంపెనీల బోర్డులు ఆమోదం తెలిపాయి. ఈ విలీనంతో ఇప్పుడు ఏకంగా రూ. 11 లక్షల కోట్ల భారీ లోన్ బుక్ కలిగిన దేశంలోనే అతిపెద్ద పవర్ ఫైనాన్సింగ్ సంస్థ ఏర్పడుతుంది. ఇక్కడ మీ దగ్గర ఆర్ఈసీ షేర్లు ఉంటే అవి రద్దయి వాటి స్థానంలో పీఎఫ్సీ కంపెనీలో షేర్లు కేటాయిస్తారు. పీఎఫ్సీ కంపెనీలో ఇప్పుడు ఆర్ఈసీ విలీనం కాబోతుంది. ఆర్ఈసీలో ప్రస్తుతం పీఎఫ్సీ వాటా 52.63 శాతంగా ఉండగా, పీఎఫ్సీలో కేంద్ర ప్రభుత్వానికి దాదాపు 55.99 శాతం వాటా ఉంది. అదే ప్రభుత్వానికి ఆర్ఈసీలో నేరుగా వాటా లేదని తెలుసుకోవాలి.=ఇక్కడ ప్రభుత్వ సంస్థల విలీనానికి అనుగుణంగా షేర్ల మార్పిడి జరగనుంది. ఆర్ఈసీకి సంబంధించి రూ. 10 ముఖ విలువతో 100 షేర్లు ఉంటే.. వారికి అదే రూ. 10 ఫేస్ వాల్యూతో 88 పీఎఫ్సీ షేర్లు లభిస్తాయి. ఈ మేరకు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజి ఫైలింగ్‌లో వెల్లడించింది. దీంతో విలీనం తర్వాత ఈ మేరకు షేర్ల మార్పిడి ఉంటుంది. ఇక్కడ ఆర్ఈసీ షేర్లు పీఎఫ్సీ షేర్లుగా మారతాయి కాబట్టి ఆర్ఈసీలో ఉండే 100 షేర్లు ఆటోమేటిక్‌గా క్యాన్సిల్ అవుతాయి. అది ఇంకా స్టాక్ మార్కెట్లో కనిపించదు.పీఎఫ్సీలో ఆర్ఈసీ విలీనం అవుతుంది కాబట్టి పీఎఫ్సీ షేర్లు ఉన్న వారు ఏమీ చేయాల్సిన పని లేదు. వారి షేర్లు అలానే ఉంటాయి.అదే ఆర్ఈసీ షేర్లు ఉన్న వారికి మాత్రం పైన పేర్కొన్న నిష్పత్తిలో పీఎఫ్సీ షేర్లు డీమ్యాట్ ఖాతాలో యాడ్ అవుతాయి. ఇంకా దీనికి సంబంధించిన రికార్డ్ డేట్ ఖరారు కాలేదు. ఆలోపు మీకు ఆర్ఈసీ షేర్లు ఉంటే.. ఇవి పీఎఫ్సీ షేర్లుగా నిర్ణయించిన నిష్పత్తిలో మార్పిడి జరుగుతుంది.ఈ విలీనానికి స్టాక్ ఎక్స్ఛేంజీలు, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా షేర్ హోల్డర్ల ఆమోదం లభించాల్సి ఉంటుంది.ఇదిలా ఉండగా ఇవాళ పీఎఫ్సీ షేరు ఇంట్రాడేలో 2 శాతానికిపైగా పడిపోయి రూ. 422.20 వద్ద కనిష్ఠ స్థాయిని తాకింది. ప్రస్తుతం 1.70 శాతం నష్టంతో రూ. 425.05 వద్ద ఉంది. మార్కెట్ విలువ రూ. 1.40 లక్షల కోట్లుగా ఉంది. మరోవైపు ఆర్ఈసీ షేర్ ధర ఫ్లాట్‌గా ఉంది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 364.65 గా ఉంది. మార్కెట్ వాల్యుయేషన్ రూ. 96.05 వేల కోట్లుగా ఉంది.

# సర్దుమణగని ఇడుపుల కాయితం

**హైదరాబాద్ (భారత శక్తి)** ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో, సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాసు సమర్పణలో వస్తున్న 'ఇడుపు కాయితం' సినిమా టైటిల్ సోషల్ మీడియాలో పెద్ద దుమారాన్నే రేపుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన నాటి నుంచి ఈ పేరుపై మొదలైన చర్చ, ఇప్పుడు ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల మధ్య భాషా వివాదంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు గతంలో తెలంగాణ భాషపై చేసిన వ్యాఖ్యల వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.ఇడుపు కాయితం' అనే టైటిల్‌ను ప్రకటించగానే, ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో దీనిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఇదేం భాష? ఇది తెలుగేనా? ఈ సినిమాను తెలుగులోకి డబ్ చేస్తారా?" అంటూ కొందరు, "సినిమాకు సబ్‌టైటిల్స్ తప్పనిసరి" అని మరికొందరు హేళన చేస్తూ పోస్టులు పెట్టారు. ఈ ట్రోల్స్‌తో తెలంగాణ భాషాభిమానులు, నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. ఇది తమ యాసను, సంస్కృతిని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కౌంటర్ కామెంట్లతో విరుచుకుపడ్డారు. దీంతో ఈ వ్యవహారం 'ఆంధ్రా వర్సెస్ తెలంగాణ' భాషా వివాదంగా మారింది.ఈ రగడ జరుగుతున్న తరుణంలో గరికపాటి నరసింహారావు గతంలో చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియోను తెలంగాణ నెటిజన్లు షేర్ చేస్తున్నారు. తెలంగాణ భాష గొప్పతనాన్ని, దాని శాస్త్రీయతను వివరిస్తూ గరికపాటి చేసిన వ్యాఖ్యలను ప్రత్యర్థులకు సమాధానంగా వాడుకుంటున్నారు.ఆ వీడియోలో గరికపాటి మాట్లాడుతూ.. "తెలంగాణ భాష, గ్రాంథిక భాషకు చాలా దగ్గరైన భాష. వ్యాకరణం తెలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. ఉదాహరణకు తెలంగాణలో 'చేసిన్రు' అంటారు. పద్యాల్లో మనం 'చేసినారు' అని వాడతాం. నిష్పక్షపాతంగా చెబుతున్నా, తెలంగాణ భాష శాస్త్రీయమైన భాష. దీనికి ప్రధాన కారణం, ఆ ప్రాంతంపై దిక్కుమాలిన ఆంగ్ల భాష ప్రభావం చాలా తక్కువగా ఉండటమే. ఆ ఆంగ్లేయులు సర్కార్ జిల్లాల్లో ప్రవేశించి అక్కడి భాషను, ఆచారాలను నాశనం చేశారు. అందుకే అక్కడ నోరు విప్పితే ఇంగ్లీష్ తప్ప తెలుగు రావడం లేదు" అని వ్యాఖ్యానించారు. ఈ వీడియోను షేర్ చేస్తూ, 'గరికపాటి గురువు గారు బరాబర్ చెప్పిన్రు' అంటూ తెలంగాణ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.**'ఇడుపు కాయితం' అంటే ఏమిటి?** 'ఇడుపు కాయితం' అనేది అచ్చమైన తెలంగాణ గ్రామీణ పదం అని భాషా నిపుణులు చెబుతున్నారు. గతంలో భార్యాభర్తలు విడిపోవాలనుకున్నప్పుడు, కోర్టుల చుట్టూ తిరగకుండా గ్రామ పెద్దల సమక్షంలో రాసుకునే ఒప్పంద పత్రాన్నే (విడాకుల పత్రం) 'ఇడుపు కాయితం' అని పిలిచేవారని వారు వివరిస్తున్నారు. ఒక సినిమా టైటిల్ కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న మాండలిక భేదాలు, సాంస్కృతిక వైవిధ్యం మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

# దిగివస్తున్న బంగారం ధరలు

**- రూ.1.20లక్షలకు దిగొచ్చని చెబుతోన్న జాతీయ మీడియా**




**(భారత శక్తి)**భారీగా పెరిగిన పాత బంగారం విక్రయాలుహైద్రాబాద్ జూన్29 :దేశంలో బంగారం ధరలు తగ్గుతున్న నేపథ్యంలో మరింతగా పడిపోతే నష్టపోతామని ప్రజలు పాత బంగారం భారీగా అమ్మేశారు. ఇండియా బులియన్, జువెలర్స్ అసోసియేషన్స్ ప్రకారం.. ఒఖఖీ-ఏజఔ క్వార్టర్లో ప్రజలు 50టన్నుల బంగారాన్ని విక్రయించారు. గతేడాదితో పోలిస్తే ఇది 43% అధికం. కాగా దేశంలోని కుటుంబాల వద్ద 30వేల టన్నుల గోల్డ్ ఉన్నట్లు అంచనా. మరోవైపు త్వరలో రూ. 10గ్రా. బంగారం ధర రూ.1.20లక్షలకు దిగొచ్చని జాతీయ మీడియా చెబుతోంది.

# కొమెరపూడిలో ఏరువాక పౌర్ణమి

**- నాగలి పట్టి దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయులు**

**సత్తెనపల్లి(భారత శక్తి)** ఏరువాక పౌర్ణమి నాడు తెలుగు రాష్ట్రాల్లోని కర్షకులు వైభవంగా జరుపుకునే తొలి వ్యవసాయ పండుగ. తొలకరి జల్లుల ఆగమనంతో, వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయని సూచించే ఈ పండుగను వచ్చే పౌర్ణమి నాడు జరుపుకుంటారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలంలోని కొమెరపూడి గ్రామంలో జిల్లా స్థాయి ఏరువాక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. వ్యవసాయ పనులకు, ఖరీఫ్ సీజన్‌కు శ్రీకారం చుట్టేందుకు స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు ఏరువాక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు సంప్రదాయ పద్ధతిలో నాగలికి, భూమాతకు పూజలు నిర్వహించి, పొలంలో స్వయంగా నాగలి పట్టి దుక్కి దున్ని వ్యవసాయ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది పుష్కలంగా పంటలు పండి రైతులందరూ ఆర్థికంగా నిద్రపోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు

## తాడో పేడో అంటున్న
# ధర్మాన సోదరులు

**శ్రీకాకుళం,(భారత శక్తి)** వైయస్ జగన్మోహన్ రెడ్డి తో తాడోపేడో తేల్చుకునేందుకు ధర్మాన సోదరులు సిద్ధమయ్యారన్న ప్రచారం శ్రీకాకుళం పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది. దానికి ప్రధాన కారణం దువ్వాడ శ్రీనివాస్. వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్న శ్రీనివాస్ పై కొద్ది నెలల కిందట సస్పెన్షన్ వేటు పడిన సంగతి తెలిసిందే. ఆయన వ్యక్తిగత కుటుంబ వ్యవహార శైలితో పార్టీకి ఇబ్బందులు వస్తున్నాయని చెప్పి సస్పెన్షన్ వేటు వేశారు. అయితే దీని వెనుక ధర్మాన సోదరుల హస్తం ఉందని దువ్వాడ శ్రీనివాస్ ఆరోపిస్తూ వచ్చారు. ధర్మాన సోదరులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు కూడా చాలా సందర్భాల్లో. అయితే దువ్వాడ శ్రీనివాస్ పై కేవలం సస్పెన్షన్ వేటు కాదని.. పూర్తిగా పార్టీ నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని ధర్మాన సోదరులు పట్టుబడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. లేనిపోని వివాదాలతో పార్టీని డ్యామేజ్ చేస్తున్నారు అనేది ధర్మాన సోదరుల అభిప్రాయం.కేవలం దువ్వాడ శ్రీనివాస్ లో ఉన్న దూకుడు తనం చూసి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో ప్రోత్సహించారు. కింజరాపు ఫ్యామిలీని నియంత్రించేందుకు వీలుగా దువ్వాడ శ్రీనివాస్ కు ప్రోత్సాహం అందించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన సరే ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఒకానొక దశలో మంత్రి పదవి ఇస్తారని కూడా ప్రచారం జరిగింది. అయితే 2024లో పార్టీ మొత్తం ఓడిపోయింది. అప్పుడు కూడా దువ్వాడ శ్రీనివాస్ పై నమ్మకం పెట్టుకుని మరీ జగన్ మోహన్ రెడ్డి చాన్స్ ఇచ్చారు. కానీ జగన్ అవకాశాలు ఇవ్వడం తప్పించి దువ్వాడ శ్రీనివాస్ నెగ్గుకు రాలేకపోతున్నారు అనేది హై కమాండ్ కు నివేదికలు అందాయి. 2019 ఎన్నికల్లో రాష్ట్రమంతా ప్రభంజనం వీచినా.. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి దువ్వాడ శ్రీనివాస్ నెగ్గుకు రాకపోవడం వెనుక ఆయన వ్యక్తిగత వ్యవహార శైలి ఉందన్నది ఒక నివేదిక.తన కుటుంబ వ్యవహారాలను వీధిన పడేశారు. తన వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెట్టారు. లేనిపోని వివాదాల్లో చిక్కుకున్నారు దువ్వాడ శ్రీనివాస్. అయితే ఆ పరిణామాలు జరిగిన వెంటనే జగన్మోహన్ రెడ్డి ఆయనపై చర్యలు తీసుకోలేదు. కొద్ది నెలల తర్వాత ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. కానీ ధర్మాన సోదరులు పనిగట్టుకుని తనపై సస్పెన్షన్ వేటు వేయించారు అని ఆరోపిస్తూ వచ్చారు దువ్వాడ శ్రీనివాస్. ఇప్పుడు కూడా ఆయన తాను తిరిగి వైసిపిలోకి వస్తానని.. ధర్మాన సోదరుల పని పడతానని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అటువంటి నేతను శాశ్వతంగా బహిష్కరించాల్సింది పోయి ఎంటర్టైన్ చేస్తున్నారు అంటూ ధర్మాన సోదరులు ఆగ్రహంతో ఉన్నారు. తక్షణం దువ్వాడ శ్రీనివాస్ పై శాశ్వత బహిష్కరణ చేయకపోతే తాము శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం చేయమని భీష్మించుకుని కూర్చున్నారట. అందుకే ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ యూటర్న్ తీసుకున్నారు. కింజరాపు ఫ్యామిలీని మళ్లీ టార్గెట్ చేసుకోవడం మొదలుపెట్టారు. మరి జగన్ ధర్మాన సోదరుల ఒత్తిడికి తలొగ్గుతారా? లేదా? అన్నది చూడాలి.

## వంశీ మోహన్,
# కొడాలి నానిలు.. ఔట్

**విజయవాడ,(భారత శక్తి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చాలామంది వివిధ కేసుల్లో అరెస్టు అయ్యారు. బెయిల్ పై బయటకు వచ్చి యాక్టివ్ రాజకీయాలు చేస్తున్నారు. అయితే వల్లభనేని వంశీ మోహన్ మాత్రం అటువంటి ప్రయత్నం కూడా చేయడం లేదు. అసలు గన్నవరంలో అడుగుపెట్టడం లేదు. సొంత వారి దగ్గరకు కూడా చేరడం లేదు. అదే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగించే విషయం. గన్నవరంలో వల్లభనేని వంశీ మోహన్ ను మార్చి కొత్త ఇన్చార్జిని తెస్తారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా ఓ కాంగ్రెస్ మహిళా నేత పేరు వినిపిస్తోంది. ఆమె అయితేనే అక్కడ రాజకీయాలను తట్టుకోగలరు అనేది పొలిటికల్గా వినిపిస్తున్న మాట. వల్లభనేని వంశీ మోహన్ పై జగన్మోహన్ రెడ్డి నమ్మకం కోల్పోయినట్లు ప్రచారం జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందగాడుగా వల్లభనేని వంశీ మోహన్ కు పేరు ఉంది. ఎందుకంటే వల్లభనేని వంశీ మోహన్ అందాన్ని చూసి చంద్రబాబు తట్టుకోలేకపోయారని.. ఆయనపై విమర్శలు చేస్తున్నారని ఒకానొక సందర్భంలో జగన్మోహన్ రెడ్డి అభివర్ణించారు. అప్పటినుంచి వైసిపి అందగాడుగా వల్లభనేని వంశీ మోహన్ కు పేరు ఉంది. కానీ ఆ అందం జైలుకు వచ్చిన తర్వాత కనిపించలేదు సరి కదా.. అసలు పోల్చుకోలేకపోయారు కూడా. అంతలా కళావిహీనం అయ్యారు వల్లభనేని వంశీ మోహన్. 2019లో రెండోసారి టిడిపి తరపున గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. తర్వాత వైసీపీలోకి ఫిరాయించారు. రాజకీయాల్లో జంపింగులు సహజమే. కానీ అంతకుమించి అన్నట్టు వ్యవహరించారు వల్లభనేని. చంద్రబాబుపై వ్యక్తిగత కామెంట్లు చేయడంతో పాటు భువనేశ్వరి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సభ్య సమాజంలో చులకన అయ్యారు. తలెత్తుకో లేని విధంగా మారారు. అయితే ఇప్పుడు అదే వల్లభనేని వంశీ మోహన్ గన్నవరం లో యాక్టివ్ గా లేకపోయేసరికి? జగన్మోహన్ రెడ్డి మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆయన స్థానంలో కాంగ్రెస్ మహిళా నేత సుంకర పద్మశ్రీ పేరు వినిపిస్తోంది. ఆమె సైతం బాధ్యతలు ఇస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరి జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.నాని సంగతి అంతేనా యస్ జగన్మోహన్ రెడ్డి కొడాలి నానికి క్లాస్ పీకారా? పార్టీలో యాక్టివ్ విషయంలో సీరియస్ గా ఆదేశాలు జారీ చేశారా? ఇదే పరిస్థితి మరో మూడు నెలలు కొనసాగితే గుడివాడకు కొత్త ఇన్చార్జిను నియమించే అవకాశం ఉందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల జగన్ మోహన్ రెడ్డితో కొడాలి నాని భేటీ అయినట్లు తెలుస్తోంది. ప్రధానంగా గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యకలాపాల గురించి చర్చించినట్లు సమాచారం. ఏమాత్రం పనితీరు బాగాలేదని.. ఇలా అయితే మార్చేస్తానంటూ జగన్మోహన్ రెడ్డి హెచ్చరించినట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం నడుస్తోంది. అయితే జగన్ ఈ నిర్ణయానికి రావడం వెనుక చాలా రకాల పరిణామాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. పార్టీ ఓడిపోయి రెండు సంవత్సరాలు అవుతున్న కొడాలి నాని నియోజకవర్గానికి అందుబాటులోకి రాకపోవడాన్ని జగన్మోహన్ రెడ్డి తప్పు పడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.అయితే ఇటీవల కొడాలి నాని బిజెపిలో చేరుతారని ఒక ప్రచారం అయితే మాత్రం జోరుగా సాగింది. మహారాష్ట్రకు చెందిన బిజెపి ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ఆలయాల సందర్శనకు వెళ్లారు. అయితే అంతకుముందు కొడాలి నానిని పిలిచి జగన్ ఒక సూచన చేసినట్లు తెలుస్తోంది. ఈసారికి గుడివాడని విడిచిపెట్టి విజయవాడ ఎంపీ కి పోటీ చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. దీంతో కొడాలి నాని ఒక్కసారిగా రియాక్ట్ అయినట్లు సమాచారం. బిజెపి నేతలతో తిరగడం ద్వారా పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నట్లు సంకేతాలు ఇస్తే.. జగన్మోహన్ రెడ్డి తన లైన్లోకి వస్తారని కొడాలి నాని భావించినట్లు తెలుస్తోంది. మరోవైపు కొడాలి నాని తన తమ్ముడి కుమారుడ్ని వారసుడిగా ఏకపక్షంగా ప్రకటించడానికి కూడా జగన్మోహన్ రెడ్డి తప్పు పట్టినట్లు తెలుస్తోంది గన్నవరంలో నెలల తరబడి వల్లభనేని వంశీ మోహన్ అందుబాటులోకి రాలేదు. దానికి కారణం ఆయన నాలుగు నెలల పాటు జైలు జీవితం అనుభవించాల్సి వచ్చింది. కనీసం గుర్తుపట్టలేని విధంగా తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నారు . తనపై కూడా అనేక రకాల కేసులు ఉండడంతో వల్లభనేని వంశీ పరిస్థితి తనకు ఎదురవుతుందని కొడాలి నాని కి తెలుసు. పైగా గుడివాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పట్ల ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో గుడివాడలో నెగ్గుకు రావడం అంత సులువు కాదు అని కొడాలి నాని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల క్రమంలోనే ఆయన నియోజకవర్గం మొఖం చూడడం లేదని సమాచారం. అందుకే జగన్మోహన్ రెడ్డి ఇటీవల పిలిపించుకొని పూర్తిగా మాట్లాడినట్లు.. మరో నెల రోజుల్లో యాక్టివ్ కాకుంటే తన నిర్ణయం తాను తీసుకుంటానని ముఖం మీద చెప్పినట్లు టాక్ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఏపీ కేజీఎఫ్...జొన్నగిరి

**కర్నూలు (భారత శక్తి)** మార్కెట్లోకి ఆంధ్ర బంగారం వచ్చేసింది. మేడిన్ ఆంధ్ర బంగారానికి మార్కెట్లో చోటు దక్కింది. కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్స్ నుంచి గోల్డ్ మార్కెట్లోకి తీసుకొచ్చారు. జియో మైసూర్ సంస్థ తయారుచేసిన 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాముల బిస్కెట్లు షాపుల్లో కనిపిస్తున్నాయి. ఏపీ మ్యాప్ తో పాటు జొన్నగిరి గోల్డ్ మైన్స్ పేరుతో ముద్రవేశారు. ప్రస్తుతం కర్నూలులోని షరాబు బజారుకు చెందిన కొందరు వ్యాపారుల దగ్గర ఈ బిస్కెట్లు లభిస్తున్నాయి. బంగారం స్వచ్ఛత తెలిసేలా 999 నెంబర్ కూడా ముద్ర వేశారు. 24 క్యారెట్ల స్వచ్ఛత ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధరల ప్రకారం ఈ 500 గ్రాముల బిస్కెట్ విలువ అక్షరాల రూ.75 లక్షలు పై మాటే. జొన్నగిరి గోల్డ్ మైన్స్ నుంచి ప్రస్తుతానికి 100 కిలోలు మాత్రమే ఉత్పత్తి చేసి విక్రయించినట్లు కర్నూలు బంగారం వ్యాపారులు చెబుతున్నారు.ఇటీవల కర్నూలు జిల్లాలో జొన్నగిరి ప్రాంతంలో దేశంలోనే అతిపెద్దదైన ప్రైవేట్ బంగారు గొనుల ప్రాజెక్టు ఉత్పత్తి మొదలైంది. 405 కోట్ల ఖర్చుతో ఇక్కడ బంగారాన్ని ఉత్పత్తి చేయడం మొదలుపెట్టారు. జొన్నగిరి ప్రాంతంలో తయారైన బంగారాన్ని బయటకు విడుదల చేశారు. బ్రాండ్ ఏపీ పేరుతో ఈ బంగారాన్ని విక్రయిస్తున్నారు. రాయల్టీ రూపం లో జొన్నగిరి ద్వారా భారీగానే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.జొన్నగిరి వల్ల కర్నూలు జిల్లా స్వర్ణ గిరిగా మారిపోయింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఇప్పుడు మరో కేజీఎఫ్ ఆంధ్రప్రదేశ్లో వెలుగులోకి వచ్చింది. అది కూడా చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలోని గడుపల్లె మండలంలోని చిగురు గుంట ప్రాంతంలో ఉంది.సరిగా 2001లో ఇక్కడ గోల్డ్ మైన్స్ మూతపడ్డాయి. ఇప్పుడు వాటిని తెరిపించేందుకు ఏపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇటీవల ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. ఇందులో రెండు కంపెనీలు పాల్గొన్నారు. గతంలో 263 హెక్టార్లలో ఇక్కడి గనులు విస్తరించి ఉన్నాయి. తాజాగా నిర్వహించిన సర్వేలో మరో తొమ్మిది హెక్టార్లను ఇందులో కలిపారు. గత ఏడాది ఇక్కడి బంగారు నిక్షేపాలపై అధికారులు సర్వే చేశారు. నివేదిక కూడా అందించారు. ఆ నివేదిక ప్రకారం ఇక్కడ 18 లక్షల టన్నుల ముడి బంగారు ఖనిజం ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు.. ఒక టన్ను ముడి ఖనిజం నుంచి దాదాపు 5.5 గ్రాముల బంగారం లభిస్తుంది. ఈ ప్రకారం అక్కడ 8.5 టన్నుల బంగారం ఉండవచ్చని సమాచారం. ఒకవేళ ఈ మైండ్స్ మళ్లీ మొదలయితే 5000 మందికి ఉపాధి లభిస్తుంది.వాస్తవానికి ఈ గని ఇప్పటిది కాదు. దశాబ్దాల క్రితమే ఇక్కడ ముడి ఖనిజాన్ని తవ్వారు. అప్పట్లో గుడిపల్లె మండలంలో రెండు ప్రాంతాలలో గోల్డ్ మైన్స్ ఉన్నాయని గుర్తించారు. బిసానత్తం ప్రాంతంలో 1968, చిగురు గుంటలో 1978లో తవ్వకాలు మొదలుపెట్టారు. నాడు ఎంఈసిఎల్ సంస్థ ఆధ్వర్యంలో తవ్వకాలు ప్రారంభించారు. ఇక్కడ లభించే క్వార్జ్ రాయిని వెలికి తీసి.. విక్రయించడం మొదలుపెట్టారు. ఎంఈసిఎల్ దాదాపు 10 సంవత్సరాలపాటు క్వార్జ్ ను వెలికి తీసింది. నాడు కేజీఎఫ్ లోని భారత్ గోల్డ్ మైనింగ్ లిమిటెడ్ కు అందించింది. అయితే ఆర్థిక ఇబ్బందుల్లో ఈ సంస్థ చెప్పుకోవడంతో ఘనుల నిర్వహణ కష్టంగా మారింది. ఆ తర్వాత ఇక్కడి గనులను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బీజీఎంఎల్ 1982లో విక్రయించింది. 2001 వరకు ఇక్కడ బిజీ ఎంఎల్ సంస్థ ముడి ఖనిజాన్ని వెలికి తీసింది. ఆ తర్వాత అనేక సమస్యలు ఎదురు కావడంతో ఈ గనులను మూసివేస్తూ బిజిఎంఎల్ నిర్ణయం తీసుకుంది. ఈ గనులకు సంబంధించి 263ఎ హెక్టార్ల భూమిని 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక చేసింది. బంగారం అన్వేషణలో భాగంగా 150 బోర్లు డ్రిల్ చేసింది.త్వరలో పూర్తిస్థాయిలో వినియోగదారుల కోసం మార్కెట్లోకి విడుదల చేస్తామని చెబుతున్నారు. ఈనెల 24న సీఎం ప్రారంభించిన వెంటనే కర్నూలుకు చెందిన బంగారం వ్యాపారులు కామిశెట్టి జగదీష్, చక్రవర్తి, శ్రీహరి మూర్తి తో పాటు పలువురు వ్యాపారులు బంగారాన్ని కొనుగోలు చేశారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగానే ఈ బంగారాన్ని అందుకున్నారు. ఓ వ్యాపారి ఒక గోల్డ్ బిస్కెట్ను వినియోగదారులకు విక్రయించినట్లు కూడా చెప్పారు. అయితే ఏపీ బంగారం దేశీయ మార్కెట్లోకి ప్రవేశించడం మాత్రం నిజంగా శుభపరిణామం.జొన్నగిరి గోల్డ్ మైనింగ్ తో విదేశీ మారకద్రవ్యం దేశం దాటిపోదాంటున్నారు వ్యాపారులు. ప్రస్తుతానికి ప్రభుత్వం ఎలాంటి పన్నులు, రాయితీలు లేవు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారానికి ఏ పన్నులు వర్తిస్తాయో.. జొన్నగిరిలో బంగారానికి కూడా వర్తిస్తాయని చెబుతున్నారు. కర్నూలు జిల్లాలో ఈ గోల్డ్ మైనింగ్ ప్రారంభం కావడంతో.. జువెలరీ క్లస్టర్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

### మార్కెట్లో సందడి

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా రాష్ట్రంలోనే తవ్వకాల ద్వారా వెలికితీసిన మేలిమి బంగారం మార్కెట్లోకి వచ్చింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గోల్డ్ మైన్లో ఉత్పత్తి చేసిన 99శాతం స్వచ్ఛత కలిగిన బంగారు బార్లు ఇప్పుడు కర్నూలు నగరంలోని షరాఫ్ బజార్లోని జ్యువెలరీ దుకాణాల్లో అందుబాటులోకి వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సింబల్తో రూపొందించిన ఈ బంగారం వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది.2015 నుంచి జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జొన్నగిరిలో బంగారు నిక్షేపాల వెలికితీత కొనసాగుతోంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ బంగారం ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో రాష్ట్రంలోనే తొలిసారిగా ఉత్పత్తి అయిన బంగారం ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రత్నాలసీమగా పేరొందిన కర్నూలు ఇప్పుడు బంగారం ఉత్పత్తికి కూడా కేంద్రంగా మారడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తొలి బంగారు బార్లను కొనుగోలు చేసిన వారిలో వాసవి బులియన్ కార్పొరేషన్కు చెందిన కామసిటి జగదీష్, కేఎంఎస్ జువెలర్స్కు చెందిన శ్రీహరిమూర్తి, సాయి సంతోష్ జువెలర్స్కు చెందిన చక్రపాణి ఉన్నారు. వీరితో పాటు కోయంబత్తూరుకు చెందిన ఎమ్రాల్డ్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాసన్ కూడా బంగారు బార్ను అందుకున్నారు. కొందరికి ఒక కిలో, మరికొందరికి అర కిలో బంగారు బార్లను అందజేసినట్లు తెలిపారు.జొన్నగిరి బంగారం నాణ్యత అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోదని జ్యువెలరీ వ్యాపారులు చెబుతున్నారు. 99 శాతం స్వచ్ఛతతో లభిస్తున్న ఈ బంగారం స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి దిగుమతి అయ్యే బంగారంతో సమానమైన నాణ్యత కలిగి ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, స్థానికంగా ఉత్పత్తి కావడంతో రవాణా, బీమా వంటి అదనపు ఖర్చులు తగ్గి వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.'మన బంగారం.. మన ఆంధ్రప్రదేశ్‌ది' అనే నినాదంతో ఈ బంగారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని జ్యువెలరీ షాపుల యజమానులు తెలిపారు. జొన్నగిరి గోల్డ్తో తయారైన ఆభరణాలపై ప్రత్యేక ఆఫర్లు ఇవ్వడంతోపాటు ప్రతి గ్రాముపై అదనపు ప్రయోజనాలు కల్పించేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. కర్నూలు నేలలో వెలిసిన ఈ బంగారం రాష్ట్ర ఖనిజ రంగానికి కొత్త గుర్తింపునివ్వడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కూడా కొత్త దిశ చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇప్పుడు ఏం చేద్దాం..

## – అమరావతిపై వైసీపీ మధనం

**విజయవాడ,(భారత శక్తి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి విషయంలో ఎంత తగ్గితే అంత మేలు. ఎందుకంటే ఆ పార్టీకి అమరావతి పై మాట్లాడే అర్హత కూడా లేదు. అమరావతిని వ్యతిరేకించింది కాకుండా అక్కడి రైతుల ఉద్యమాన్ని ఉక్కు పాదంతో మోపాలని చూసింది జగన్ సర్కార్. అమరావతిని స్మశానంతో పోల్చారు బొత్స లాంటి సీనియర్ నేత. ఇక అమరావతి రైతులు పోరాటం చేస్తే దానిని అడ్డుకునే ప్రయత్నంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అతి అంతా ఇంతా కాదు. ఇప్పుడు అదే అమరావతి రైతులపై ప్రేమ ఉన్నట్టు మాట్లాడితే మాత్రం నమ్మే స్థితిలో అక్కడి రైతులు లేరు.ఏకాభిప్రాయంతో అమరావతిని ఎంపిక చేశారు చంద్రబాబు. నిండు శాసనసభలో ఆహ్వానించారు జగన్మోహన్ రెడ్డి. కానీ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఈ క్రమంలో ఆందోళనకు గురైన అమరావతి రైతులు పోరాటం చేస్తే దానిని కూడా హేళన చేశారు. మూడు రాజధానులు కట్టలేకపోయారు. అమరావతి రాజధానిని ఐదేళ్లపాటు పడుకోబెట్టరు. అడవిని తలపింప చేశారు. అయితే కూటమి వచ్చిన తర్వాత అమరావతికి కొత్త కళ వచ్చింది. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో భూ సమీకరణకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డగించే ప్రయత్నం చేస్తోంది. మొన్ననే కొందరు రైతులను పిలిపించుకొని మాట్లాడారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు సిఆర్డిఏ భూముల రక్షణ వేదిక పేరుతో వైసీపీ నేతలు అమరావతిలో అడుగుపెట్టారు. అమరావతి రైతుల్లో ఆగ్రహం కట్టలు పెంచుకుంది.అమరావతి విషయంలో ఏం చెప్పినా జగన్మోహన్ రెడ్డి మాటకాని.. వైసిపి నేతలు చెప్పే మాటలకు ప్రజలతో పాటు అమరావతి రైతులు వినే పరిస్థితిలో లేరు. ఒకవేళ అమరావతి రైతులకు నిజంగా న్యాయం చేయాలని వైసిపి ముందుకు వచ్చినా ఫలితం ఉండదు. అంతలా అమరావతి రైతుల నమ్మకాన్ని కోల్పోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. మొన్నటికి మొన్న మావిగన్ అనే ప్రతిపాదన చేసి.. ఇప్పుడు సిఆర్డిఏ భూముల రక్షణ పేరుతో రాజకీయాలు మొదలుపెట్టడం ఏంటని అమరావతి రైతులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు కుట్రలు చేస్తూ.. మరోవైపు మీకు అండగా ఉంటానని ముందుకు వస్తే నమ్మే స్థితిలో లేమని తేల్చి చెబుతున్నారు. అయితే నిన్న ఉండవల్లి జంక్షన్లో అమరావతి రైతుల ఆగ్రహాన్ని స్వయంగా చవిచూశారు వైసీపీ నేతలు. వారు వచ్చారు కాబట్టి సరిపోయింది. జగన్మోహన్ రెడ్డి వచ్చిన ఇదే తరహాలో ప్రతికూలత రావడం ఖాయం. అందుకే కాబోలు జగన్మోహన్ రెడ్డి ఆ సాహసం చేయలేకపోతున్నారు.జగన్ వార్నింగ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక గూండాల రాజ్యం నడుపుతున్నారా అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. రాజధాని రైతుల ఆహ్వానం మేరకు సీఆర్డీయే పరిరక్షణ కమిటీతో కలిసి వెళ్తున్న వైయస్సార్‌సీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలపై దాడులు చేయిస్తారా? పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తారా? రైతుల కష్టాలు, అమరావతి పేరుతో మీరు చేస్తున్న అవినీతి, దోపిడీ, రైతులపై దౌర్జన్యాలు బయటకు రానీయకుండా ఉండేందుకే ఇలాంటి దారుణాలు చేస్తున్నారా? ఇది స్వయంగా మీరు ఉసిగొల్పిన దాడికాదా ? పోలీసులు ఉన్నది భద్రత కల్పించడానికా? లేక అరాచకాలకు, దాడులకు కాపలా కాయడానికా? ఒకరిద్దరు పోలీసు అధికారులు దగ్గరుండి ఈ దాడిని కో–ఆర్డినేట్ చేయడం అత్యంత దారుణ అంటూ జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అమరావతి పేరుతో మీరు చేస్తున్న దారుణాలకు బలైపోతున్న రైతులకు తోడుగా నిలవడం తప్పు అవుతుందా? భూములు ఇవ్వని వారిని భూసేకరణ నోటీసుల పేరుతో వేధించడం, వారి పొలాలకు వెళ్లే మార్గాలను ధ్వంసం చేయడం, ఈ రైతుల పొలాల్లో అక్రమంగా మట్టి తవ్వి దోపిడీచేస్తున్నారు. ఇంకా దారుణం ఏంటంటే కొండవీటి వాగు నీటిని వారి భూముల్లోకి బలవంతంగా మళ్లించి, గత్యంతరంలేని పరిస్థితులను వారికి కల్పించడం, భూములు ఇవ్వకపోయినా, రిటర్నబుల్ ప్లాట్ల కింద రైతుల పొలాలను, వారి అనుమతి లేకుండానే రిజిస్ట్రేషన్లు చేయించడం.. ఇన్నిరకాలుగా నరకయాతనకు గురిచేస్తుంటే, ఆ బాధలు భరించలేక రైతులు కన్నీరు పెడుతుంటే, వారి గోడు వింటూ వారికి భరోసా ఇచ్చే కార్యక్రమం మేం చేస్తుంటే, మీరు మీ వాళ్లచేత రౌడీయిజం చేయిస్తారా? అంటూ చంద్రబాబు నాయుడుపై తీవ్ర స్థాయిలో వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.అమరావతి పేరుతో ఇప్పటికే వేలాది ఎకరాలు తీసుకున్నారు. ఇంకా ఎందుకు కావాలి? ఎవరి కోసం కావాలి? మీ బినామీలు, మీ నాయకులకు భూములు పంచడానికి తమను నాశనం చేస్తారా అని రైతులు అడుగుతున్న ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం ఇవ్వగలరా అని జగన్ ప్రశ్నించారు.ఇవాళ మీ అవినీతి, దోపిడీకోసం రాష్ట్రంలో జంగిల్ రాజ్యాన్ని స్థాపించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగంతో మీ పచ్చమూకలతో స్వైరవిహారం చేయిస్తున్నారు.

ప్రజా గొంతుకలను అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారు. దీనిపై ఇదివరకే మేం చాలాసార్లు హెచ్చరించాం. అయినా మీలో మార్పు రాలేదు సరికదా, రోజురోజుకూ మీ దుర్మార్గాలను రెట్టింపు చేస్తున్నారు. ఇవాళ మీరు మొదలుపెట్టిన ఈ దుష్ట సంప్రదాయానికి, రేపు రెట్టింపు స్పందన ఉంటుంది. ప్రజలు మిమ్మల్ని క్షమించరు. మీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించడం ఖాయం. మీరుచేసే దాడులకు వైయస్సార్‌సీపీ తలవంచదు. అమరావతి పేరుతో రైతులను మీరు పెడుతున్న ఇబ్బందులను, అవినీతి, దోపిడీలను, దౌర్జన్యాన్ని ఎప్పటికప్పుడు మేం ఎండగడతాం. రైతులు, బాధితులు ఎప్పుడూ ఒంటరివాళ్లు కాదు. వారి పక్షాన నిలబడుతూ వైయస్సార్‌సీపీ వారికి తోడుగా నిలుస్తుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

## కేటీఆర్, సబితా ఇంద్రరెడ్డి
## దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**రంగారెడ్డి (భారత శక్తి)** మహేశ్వరం నియోజకవర్గం మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. కేటీఆర్ విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చి అనంతరం మహేశ్వరంలో కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గార్ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై దహనం చేసి తమ నిరసన వ్యక్తంచేశారు. మహేశ్వరంలో బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి.దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై కేటీఆర్ చిల్లర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు, ప్రజల మద్దతుతో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని చూసి కేటీఆర్‌కు ఓర్వలేకపోతున్నారు. 420 అబద్ధాలతో పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో రైతురాజ్యం.. కేటీఆర్ అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు అని అన్నారు.

## కాబోయే మొగుడిది బట్టతల..
# అందుకే చంపేశా

**పూణె,(భారత శక్తి)** పూణే వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు తీవ్రత నేపథ్యంలో పోలీసులు సీన్ రిక్రియేషన్ చేశారు. ఫలితంగా దారుణమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు ఆ విషయాలను చెబుతున్నప్పుడు ఆందోళన వ్యక్తం చేశారంటే.. ఈ ప్లాన్ అమలు చేయడానికి సియా, కేతన్ ఎంత క్రూరానికి తెగబడ్డారో అర్థం చేసుకోవచ్చు. పోలీసులు నిర్వహించిన సీన్ రిక్రియేషన్లో దారుణమైన నిజాలు తెలుగులోకి వచ్చాయి. అవి సభ్య సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

ఈ సంఘటన యావత్ దేశాన్ని కలవరపాటుకు గురిచేస్తోంది అంటే.. ఆ సంఘటన తీవ్రత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.జూన్ 4న కేతన్ అగర్వాల్ ను చంపడానికి అతడికి కాబోయే భార్య సియా, ఆమె ప్రియుడు చేతన్ ప్రణాళిక రూపొందించారు. అయితే ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. దీంతో జూన్ 18న మరోసారి ప్రణాళిక రూపొందించారు. ఉదయం ఏడు నుంచి సాయంత్రం పది గంటల వరకు ఈ వ్యవహారం మీదనే వారిద్దరు చర్చలు సాగించారు.ఆరోజు ఉదయం 7 గంటల నుంచి వారిద్దరు ప్లాన్ అమలు చేయడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో చేతన్ తనను గుర్తుపట్టకుండా ఉండడానికి తన మొబైల్ దాటాను ఆఫ్ చేశాడు.

జిపిఎఫ్ ఆప్షన్ కూడా డిస్ యాక్టివేట్ చేశాడు.ఆరోజు ఉదయం 8 గంటలకు తన షాప్ దగ్గరికి చేరుకున్నాడు. తన ఫోన్ అక్కడే పెట్టి.. ఎటు వెళ్లలేదు అన్నట్టుగా అందరిని నమ్మించాడు. ఒకవేళ ఎవరైనా ఫోన్ చేస్తే లిఫ్ట్ చేసి మాట్లాడాలని.. తన దగ్గర పని చేసే కార్మికుడికి చెప్పాడు.తన మీద అనుమానం రాకుండా ఉండడానికి తన సంస్థలో పనిచేసే ఉద్యోగి ఫోన్ తీసుకొని.. కోట వద్దకు వెళ్లిపోయాడు. ఒకవేళ మాట్లాడాల్సిన అవసరం ఏర్పడితే అదే ఫోన్ నుంచి చేశాడు.ఆ కోట ప్రాంతంలో తనను ఎవరూ గుర్తు పట్టకుండా ఉండేందుకు హుడి ధరించాడు. తన మీద అనుమానం రాకుండా ఉండడానికి కొండమీదికి వెళ్లిపోయాడు.చేతన్ చెప్పినట్టుగానే కేతన్ అగర్వాల్ ను సియా కొండ ప్రాంతంలోని చివరి అంచు వరకు తీసుకొచ్చింది.

అప్పటికి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలు దాటింది. చేతన్ కు సియా సైగలు చేయడం మొదలుపెట్టింది. అప్పటిదాకా అక్కడ దాక్కుని ఉన్న చేతన్ ఒక్కసారిగా బయటికి వచ్చి కేతన్ ను పైనుంచి కిందికి నెట్టేసాడు.ఆ తర్వాత వారిద్దరు కిందికి వచ్చారు. సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల తర్వాత తన ఫోన్లో ఇంటర్నెట్ ఆన్ చేశాడు.ఇంటర్నెట్ ఆఫ్ చేస్తే తాను పోలీసులకు దొరకనని కేతన్ భావించాడు. కానీ పోలీసులు అదే ఆధారంతో అతడిని పట్టుకున్నారు. దాదాపు 10 గంటల 40 నిమిషాల పాటు అతడు ఇంటర్నెట్ నిలుపుదల చేశాడు. సీసీటీవీ ఫుటేజ్ లలో అతడు హుడీ ధరించిన చిత్రాలు దర్శనమిచ్చాయి. అతడి ఫోన్ కు వచ్చిన కాల్స్ వేరే వ్యక్తులు ఎత్తినట్టు పోలీసులు తమ పరిశీలనలో గుర్తించారు. అయితే సీన్ రీ క్రియేషన్ లో పోలీసులు కేవలం సియాను మాత్రమే తీసుకొచ్చారు.

# అండమాన్ సముద్రంలో
# పెద్ద కరెంట్ ప్రాజెక్టు.

**న్యూఢిల్లీ,(భారత శక్తి)** అండమాన్.. బ్రిటిష్ కాలంలో ఇక్కడ అత్యంత కఠినమైన కారగారాలను నిర్మించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వారిని ఇందులో వేసి చంపేశారు. నేటి ఆధునిక కాలంలో అండమాన్ పేరు గుర్తుకు వస్తే మనకు వెంటనే సముద్రం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక్కడ దీవులు.. వివిధ రకాల తెగలు.. అవన్నీ కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంటాయి. అండమాన్ ప్రాంతం ప్రకృతి సంపదకు పెట్టింది పేరు. ఇక్కడ విశాలమైన సముద్ర తీరం పర్యాటకులను ఆకట్టుకుంటుంది.అండమాన్ కేవలం సముద్ర తీర ప్రాంతంగా.. దీవుల సముదాయంగానే ఉండదు.

ఇకపై ఈ ప్రాంతం దేశం మొత్తానికి సరిపడా కరెంట్ ను ఉత్పత్తి చేయబోతోంది. అలాగని ఇక్కడ విస్తారమైన బొగ్గు గనులు లేవు. జీవ నదులు అంతకంటే లేవు. ఇలాంటి చోట విద్యుత్ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుంది.. పైగా ఇది అత్యంత సున్నితమైన ప్రాంతం. అలాంటప్పుడు విద్యుత్ ఎలా తయారు చేస్తారు.. అనే ప్రశ్నలు మీలో వ్యక్తమవుతున్నాయి కదా.. దీనికి సమాధానమే ఈ కథనం.ప్రస్తుత కాలంలో విద్యుత్ అవసరాలు పెరిగిపోతున్నాయి. థర్మల్ పవర్ మీద ఎక్కువగా ఆధారపడితే పర్యావరణ కాలుష్యం ఏర్పడుతోంది. ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పుడు మాత్రమే జల విద్యుత్ తయారీ సాధ్యమవుతుంది. గాలి బాగా వీచినప్పుడు మాత్రమే హైడల్ పవర్ ఉత్పత్తి చేయవచ్చు. ఇక సోలార్ పవర్ అయితే.. వర్షాకాలంలో తగినంత స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యం కాదు. పైగా దీనికి భూమి చాలా కావాలి.ప్రకృతికి ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా.. విద్యుత్ అవసరాలు తీర్చుకునే మార్గం మీద మన దేశం దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే అండమాన్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతోంది.

అండమాన్ అనేది హిందూ మహాసముద్రంలో ఒక భాగం. ఇక్కడ కేంద్రం హాట్ స్పాట్లను గుర్తించింది. ఎనర్జీ కన్వర్టర్లు.. హైబ్రిడ్ కన్వర్టర్లు ఏర్పాటు చేస్తారు. సముద్రం మీద ఒక వేదిక నిర్మించి.. వాటిపై వీటిని ఏర్పాటు చేస్తారు. ఇంటిగ్రేటెడ్ హైబ్రిడ్ పవర్ జనరేటర్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. ఇది మరికొన్ని సంవత్సరాలలో ఈ ప్రాజెక్టు ప్రారంభమవుతుంది.సముద్రంలో కావలసినంత శక్తి ఉంటుంది. ఈ శక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. అలలు.. ఆటుపోట్లు.. ప్రభాహాల ద్వారా సహజ కదలికలు ఏర్పడతాయి. దీనివల్ల సముద్రంలో ఉన్న నీటి ఉష్ణోగ్రత ల వ్యత్యాసాన్ని కరెంట్ మాదిరిగా మార్చవచ్చు. సముద్ర జలాల్లో ప్రతి ఏడాది 9.2 లక్షల టెరా వాట్ (ఒక్క టెరా వాట్ పది లక్షల మెగా వాట్లకు సమానం) గంటల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు.సముద్రంలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవడానికి బ్లూ ఎనర్జీ మార్గాలు ఉపయోగపడతాయి. అనేక దేశాలు సముద్రంలో ఆటుపోట్లు.. ప్రవాహాలు.. కెరటాలు.. అలలు వంటి వాటితో విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాయి. అయితే భారత్ ఇందుకు భిన్నంగా ఆలోచిస్తోంది. కేవలం విద్యుత్ ఉత్పత్తి మాత్రమే కాకుండా.. సముద్ర జలల మీద సోలార్ ప్లేట్లను ఏర్పాటు చేస్తోంది.

తద్వారా నదులు, సముద్ర జలాల మధ్య ఉన్న సాలినిటీ తేడాల ద్వారా కూడా కరెంటు తయారు చేసే మార్గాలను రూపొందిస్తుంది. భారత రూపొందించిన ఎక్స్క్లూజివ్ ఎకనామిక్ జోన్ లో సంవత్సరానికి టెరా వాట్ అవర్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. ఇక మనదేశం ప్రతి ఏడాది 1600 టెరా వాట్ ల విద్యుత్ ను ఉపయోగించుకుంటున్నది. ఈ ప్రకారం చూసుకుంటే దాదాపు 575 సంవత్సరాలపాటు కోతలు లేకుండా దేశం మొత్తానికి ఇక్కడి నుంచి విద్యుత్ అందించే అవకాశం ఉంటుంది. దీనికోసం ఇప్పటికే ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఓషన్ ఎనర్జీ అట్లాస్ రూపొందించింది.

సముద్ర జలాల నుంచి విద్యుత్తు తయారు చేయడం మంచి పని అయినప్పటికీ.. దీనికోసం చేసే ఖర్చు కూడా అదే స్థాయిలో ఉంటుంది . ఒక మెగావాట్ టైడల్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి దాదాపు 60 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలి. ఒకవేళ సోలార్ పవర్ కు మూడు నుంచి నాలుగు కోట్లు.. పవన విద్యుత్ కు నాలుగు నుంచి ఐదు కోట్లు సరిపోతాయి. వచ్చే రోజుల్లో టెక్నాలజీ పెరుగుతుంది కాబట్టి సముద్ర జలాల నుంచి విద్యుత్ ఉత్పత్తికి చేసే ఖర్చు తగ్గుతుందని తెలుస్తోంది . భవిష్యత్తు కాలంలో కేవలం సముద్రాలు మాత్రమే మనుషుల కరెంటు అవసరాలు తీర్చుతాయని నిపుణులు అంటున్నారు.

# సంక్షేమం ఓట్లు రాలుస్తాయా..

**విజయవాడ(భారత శక్తి)** సంక్షేమ పథకాలే కేవలం అధికారం తెచ్చిపెట్టవని తెలుగుదేశం పార్టీ గుర్తించినట్లుంది. సంక్షేమం అంటూ మళ్లీ ఎన్నికలకు వెళితే జనం మరోసారి అధికారాన్ని అప్పగించే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఈ విషయాన్ని నారా లోకేశ్ తో పాటు కూటమిలోని మిత్రపక్షమైన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేవలం సంక్షేమంతోనే తిరిగి అధికారంలోకి రావాలని భావిస్తే అది సాధ్యం కాదని, ప్రజలతో మమేకమై ఉంటేనే గెలుస్తామని వారు పదే పదే నేతలకు చెబుతున్నారు. ప్రజలతో ఉన్న సంబంధాలే గెలిపిస్తాయని చెబుతుండటం కూడా ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. నిజానికి లోకేశ్, పవన్ కల్యాణ్ ఈ మాటలను బహిరంగంగా చెబుతున్నప్పటికీ చంద్రబాబు మనసులోనూ అదే ఉంటుంది. ఎందుకంటే గత వైసీపీ ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలను అమలుచేసి తిరిగి అధికారంలోకి రావాలన్న కలను జనం చెదరగొట్టేశారు. పదకొండు సీట్లకే పరిమితం చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం కేవలం పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, మూడు గ్యాస్ సిలిండర్లు ఇలాంటి పథకాల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని కూడా అంచనాకు వచ్చినట్లు కనపడుతుంది. అందుకే సూపర్ సిక్స్ లో మిగిలి పోయిన హామీలను అమలు చేసే అవకాశం లేదని కూటమి నేతల మాటలను బట్టి అర్థమవుతుంది. ప్రధానంగా యాభై ఏళ్లు దాటిన వారికి పింఛను, మహిళలకు నెలకు 1,500 రూపాయలు వంటి పథకాలు అమలుకు ఈ మూడేళ్లలో నోచుకునే అవకాశాలు కూడా లేవన్నది స్పష్టంగా తెలుస్తుంది. ఎందుకంటే ఇప్పటికే సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే నెల తిరిగే సరికి అప్పులు తేవాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రధాన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అప్పటికీ కేంద్ర ప్రభుత్వం అంతో ఇంతో సహకారం అందించడం వల్ల ఈ రెండేళ్లు ఆర్థికంగా కొంత ఇబ్బందులు లేకుండా పాలన సాగించారు.

కానీ రానున్న కాలంలో పరిస్థితులు ఎలా ఉంటాయన్నది చెప్పలేని పరిస్థితి. అందుకే సంక్షేమ పథకాలకు మంగళం పాడాలన్న ఉద్దేశ్యంతోనే చంద్రబాబు ప్రభుత్వం ఆలోచన సాగుతున్నట్లుంది. అయితే ప్రస్తుతం కొనసాగిస్తున్న పథకాలు మాత్రం కంటిన్యూ చేసి, మిగిలిన పథకాలు మాత్రం హోల్డ్ లోపెట్టే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

### కుల ప్రస్తావన లేకుండా సాధ్యమేనా

జనసేన అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్ లో నెరవేరుతుందా? అన్నది ఇప్పుడు సందేహంగా మారింది. కులాల ప్రస్తావన చేయకుండానే రాజకీయాలు చేస్తానని పవన్ కల్యాణ్ చెప్పడం ఆచరణలో సాధ్యమేనా? అన్న చర్చ జరుగుతుంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అంటే కులాలతో ముడిపడి ఉన్న రాజకీయం. గత కొన్ని దశాబ్దాలుగా కులాల మధ్యనే రాజకీయం నడుస్తుంది. ఇప్పుడు పవన్ కల్యాణ్ కుల జాడ్యాన్ని కూకటి వేళ్లతో పీకివేయాలని ప్రయత్నించడం సాహసోపేతమైన చర్యగానే చూడాలి. ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అయినా కులం పునాదుల మీద నడవాల్సిందే. కొన్ని ఏళ్లుగా అన్ని పార్టీలూ అదే కోవలో నడుస్తున్నాయి.రాజకీయ చరిత్ర కుల ప్రస్తావన లేకుండానే... కానీ ఇటీవల పవన్ కల్యాణ్ తాను కులం ప్రస్తావన లేకుండానే రాజకీయాలు చేస్తానని చెప్పడం ఒకింత ఆశ్చర్యకరమే. కులాలు పేరు చెప్పి తాను ఓట్లు అడగనని కూడా పవన్ కల్యాణ్ అనడం వచ్చే ఎన్నికల ప్రచారం వరకూ ఆగాల్సిందే. ఎందుకంటే గత ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ కులం ప్రస్తావన తెస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ట్రోల్ చేస్తున్నారు. కానీ వచ్చే ఎన్నికల్లోనూ కాపు సామాజికవర్గం అండ పవన్ కల్యాణ్ కు అవసరం ఉంటుంది. అప్పుడు ఏం చేస్తారన్నది జనసైనికుల్లోనూ చర్చ మొదలయింది. అయితే పవన్ కల్యాణ్ కు సినిమాల పరంగా కులాలకు, మతాలకు అతీతంగా అభిమానులు ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.బలమైన సామాజికవర్గాన్ని... కానీ రాజకీయాలకు వచ్చే సరికి వేరుగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకున్న కాపు సామాజికవర్గాన్ని తెలివైన ఏ రాజకీయ నాయకుడు దూరం చేసుకోరు. పవన్ కల్యాణ్ కూడా అదే విశ్వాసంతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల సమయానికి తనను వదిలి వెళ్లరన్న ధీమాలో ఆయన ఉన్నారు. కేవలం కాపు సామాజికవర్గం ఓట్లతోనే ఎవరూ గెలవలేరన్న పవన్ కల్యాణ్ మాటల్లోనూ నిజం లేకపోలేదు. అందుకే ముందుగా మిగిలిన సామాజికవర్గ ఓటర్లను దగ్గరకు తీసుకోవడం ప్రథమ లక్ష్యంగా పవన్ కల్యాణ్ పెట్టుకున్నట్లు కనపడుతుంది. చివరకు కాపులు తనను వీడి పోరన్న నమ్మకమే పవన్ ను నోట ఆ మాట పలకిస్తుందంటున్నారు. మరి ఎన్నికల నాటికి పవన్ మాట తీరు ఎలా మారుతుందన్నది చూడాలి.

# ఘనంగా వోగ్ ఫ్యాషన్ వీక్2026

## – ఫ్యాషన్ ప్రపంచానికి హైదరాబాద్ వేదిక

**హైదరాబాద్(భారత శక్తి)** ఫ్యాషన్ రంగంలో ప్రతిభను ప్రోత్సహిస్తూ, కొత్త మోడల్స్, డిజైనర్లు, ఫ్యాషన్ ప్రేమికులకు విశిష్ట వేదిక వోగ్ ఫ్యాషన్ వీక్ 2026 ప్రతిష్ఠాత్మక ఫ్యాషన్ వేడుక నగరంలో హోటల్ క్షత్రియ లో ఘనంగా జరిగింది.యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు ఫ్యాషన్ రంగంలో కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే వారికి ఇది అరుదైన అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు.వివిధ రంగాల్లో పనిచేస్తూ ఫ్యాషన్ పై మక్కువతో ఉన్నవారికి ఇది ఒక్క చక్కని అవకాశం అని ప్రముఖ షోషలైట్, మోడల్, సుధ జైన్ అన్నారు హైదరాబాద్‌ను ఫ్యాషన్ రంగంలో ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకొచ్చే విధంగా ఇ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వి 2 వి ఈవెంట్స్ ఫౌండర్ వోగ్ ఫ్యాషన్ వీక్ నిర్వాహకురాలు వందన దాసరి తెలిపారు.ఇ సందర్భంగా వోగ్ ఫ్యాషన్ వీక్ మ్యాగజైన్ ఆవిష్కరించారు

# అర్ధరాత్రి గిరిజన బాలికల హాస్టల్‌లో కలకలం

**– హాస్టల్ భవనం పైనుంచి దూకిన ఇంటర్ విద్యార్థిని మహేశ్వరి**
**– కాలు విరగడంతో గాంధీ ఆస్పత్రికి తరలింపు – ఘటనపై విచారణ ప్రారంభం**

**వికారాబాద్(భారత శక్తి)** జిల్లా తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామ సమీపంలో ఉన్న హాస్టల్లో సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ శివారులో ఉన్న గిరిజన బాలికల వసతి గృహంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘటన కలకలం రేపింది. హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మహేశ్వరి హాస్టల్ భవనం పై నుంచి దూకినట్లు సమాచారం.ఈ ఘటనలో ఆమె కాలుకు తీవ్ర గాయమై ఎముక విరగడంతో తొలుత స్థానికంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి లో చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.విద్యార్థిని భవనం పై నుంచి ఎందుకు దూకింది అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ సమస్యల కారణంగానా, లేక ఇతర వ్యక్తిగత లేదా విద్యాసంబంధిత కారణాలున్నాయా అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.ఘటనపై సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు హాస్టల్‌ను సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థినితో పాటు హాస్టల్ సిబ్బంది, తోటి విద్యార్థుల నుంచి కూడా వివరాలు తెలుసుకునే ప్రయత్నం జరుగుతోంది.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. విచారణ అనంతరం అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# గుర్రంగూడ ఫారెస్ట్‌లో కేబీఆర్ తరహా ఎకో పార్కు..

**హైదరాబాద్,(భారత శక్తి)** హైదరాబాద్ నగర శివారులోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు తరహాలో అధునాతన ఎకో పార్కు ఏర్పాటుకు అటవీశాఖ పనులు ప్రారంభించింది. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకున్న అటవీ భూమిలో 142 ఎకరాల విస్తీర్ణంలో రూ.15 కోట్ల వ్యయంతో ఈ పార్కును నిర్మిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ఈ ఏడాది డిసెంబరు లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్‌లు, వాక్‌వేలు, ధ్యానమందిరాలతో పాటు సందర్శకుల రద్దీ నియంత్రణకు ఐదు ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేయనున్నారు.హైదరాబాద్ నగర శివారులోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో అత్యాధునిక హంగులతో సరికొత్త ఎకో పార్కు ఏర్పాటుకు అటవీశాఖ ముమ్మర కార్యాచరణ ప్రారంభించింది. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కును తలపించేలా.. అన్ని రకాల అధునాతన సౌకర్యాలతో ఈ పార్కును రూపొందించనున్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు అధికారికంగా శంకుస్థాపన చేశారు. అనంతరం అటవీశాఖ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రతిపాదిత నివేదికను ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపించారు. సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ఎకో పార్కు పనులను ఈ ఏడాది డిసెంబరులోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గడువుగా నిర్దేశించుకున్నారు.గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ మొత్తం 424 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా.. అందులో 142 ఎకరాలను ప్రత్యేకంగా ఎకో పార్కు అభివృద్ధి కోసం కేటాయించారు. ఈ పార్కులో సందర్శకుల కోసం సైక్లింగ్ ట్రాక్‌లు, ఆహ్లాదకరమైన వాక్‌వేలు, ప్రశాంత వాతావరణంలో యోగా చేసుకునేందుకు ధ్యానమందిరాలను నిర్మించనున్నారు. అలాగే వివిధ అధికారిక, అనధికారిక సమావేశాల నిర్వహణకు వేదికలు, సందర్శకులు కూర్చుని మాట్లాడుకునేందుకు వీలుగా పచ్చిక బయళ్లలో ప్రత్యేక బెంచీలను ఏర్పాటు చేయనున్నారు. రోజుకు సుమారు 30 వేల మంది సందర్శకులు వచ్చినా తట్టుకునేలా ఈ పార్కును తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వందలాది మంది ఒకేసారి వస్తే ప్రవేశ ద్వారాల వద్ద రద్దీ ఏర్పడకుండా ఉండేందుకు వీలుగా పార్కుకు ఐదు వేర్వేరు చోట్ల ప్రధాన ప్రవేశ ద్వారాలను నిర్మిస్తున్నారు. వారాంతాల్లో కుటుంబాలతో గడిపేవారి కోసం ప్రత్యేక యాక్టివిటీ జోన్లు, పిల్లల వినోదం కోసం ప్లేజోన్లను కూడా సిద్ధం చేస్తున్నారు.గతంలో గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ భూములంటూ ఆక్రమించుకుని కోర్టులను ఆశ్రయించి సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం ఫారెస్ట్ రేంజ్ అధికారి డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి కస్నా నాయక్‌లు లీగల్ టీమ్‌తో కలిసి పక్కా ఆధారాలు సేకరించారు. ప్రైవేటు వ్యక్తులు కోర్టులో సమర్పించిన ధ్రువపత్రాలు నకిలీవని నిరూపించడంలో వారు విజయం సాధించారు. దీంతో ఆ భూములు పూర్తిగా అటవీశాఖవేనని స్పష్టం చేస్తూ గతేడాది సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ఈ తీర్పు అనంతరం అటవీశాఖ ఆక్రమణలను తొలగించి రికార్డులను సరిచేసింది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోంచి దక్కించుకున్న 116 ఎకరాల భూమిని స్పష్టంగా గుర్తిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఆక్రమణల నుంచి విముక్తి పొందిన ఈ అటవీ భూమి ఇప్పుడు నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని, ఆహ్లాదాన్ని పంచే అద్భుతమైన హరితవనంగా మారబోతోంది.

# రాజకీయాలకు గుడ్ బై

**కడప,(భారత శక్తి)** కడప జిల్లాలో రాజకీయాలు మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి దూకుడుగా ముందుకు సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. గత ఎన్నికల్లో ఎదురైన ఓటమిని తట్టుకొని మళ్లీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేసే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో వివాదం సద్దుమణగడం లేదు. రోజురోజుకు ఆ సమస్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి తేల్చేసినట్లు ప్రచారం నడుస్తోంది.కడప జిల్లాలో 1978లో తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేశారు రాజశేఖర్ రెడ్డి. అలా గెలిచిన రాజశేఖర్ రెడ్డి మంత్రిగా కూడా బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి రాజశేఖర్ రెడ్డి కుటుంబ హవా కడప జిల్లాలో కొనసాగుతూ వస్తోంది. రాజశేఖర్ రెడ్డి ది ఉమ్మడి కుటుంబం. ఈ పరిస్థితుల్లో రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో ఒకవైపు రాణిస్తుంటే.. కడప జిల్లా బాధ్యతలు వైయస్ వివేకానంద రెడ్డి చూసేవారు

కుటుంబంలో ఎంతోమంది ఉన్నా వివేకాకు ఛాన్స్ ఇచ్చారు రాజశేఖర్ రెడ్డి. అన్న ఆదేశాలను క్రమం తప్పకుండా పాటించేవారు వివేకానంద రెడ్డి. ఈ క్రమంలో ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి ఉన్న రాజకీయంగా పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదు. ఎప్పుడైతే రాజశేఖర్ రెడ్డి చనిపోయారో.. నాటి నుంచి వివేకానంద రెడ్డి ప్రాధాన్యత తగ్గించి.. భాస్కర్ రెడ్డి కుటుంబానికి ప్రాధాన్యం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి.2014 తర్వాత ఒక ప్రత్యేక పరిస్థితుల్లోనే వివేకానంద రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు జిల్లా పై ఉన్న పట్టు దృష్ట్యా జగన్మోహన్ రెడ్డి పార్టీలోకి తెచ్చుకున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి మాదిరిగా వివేకానంద రెడ్డికి జగన్మోహన్ రెడ్డి పెద్దగా ప్రాధాన్యం కల్పించలేదు. 2019 ఎన్నికల్లో కడప పార్లమెంటు సీటు షర్మిలకు ఇద్దామని ప్రతిపాదించారు వివేకానంద రెడ్డి. అటు తరువాత వివేకానంద రెడ్డి హత్యకు గురి కావడం.. అది రాజకీయ లబ్ధి కోసం చేసిన హత్య అని.. అవినాష్ రెడ్డి తో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి చేయించారంటూ వివేక కుమార్తె సునీత, వైయస్ షర్మిల సైతం ఆరోపించారు. ప్రజల్లోకి ఈ అంశం బలంగా వెళ్ళింది. అవినాష్ రెడ్డి తక్కువ ఓట్లతో మొన్నటి ఎన్నికల్లో బయటపడ్డారు.అయితే ఇప్పుడు వివేకానంద రెడ్డి హత్య కేసు మళ్లీ రీఓపెన్ అయింది.

ఈసారి ఎంపీ అవినాష్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించడం ఖాయం. పైగా మునుపటిలా కేంద్ర ప్రభుత్వ సహాయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేదు. అందుకే ఈసారి దొరికిపోతామని అవినాష్ రెడ్డికి తెలుసు. ఆపై రాజకీయ ప్రత్యర్థులు బిటెక్ రవి, రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లాంటి వారు పట్టు బిగిస్తున్నారు రాజకీయంగా. మునుపటిలా జిల్లాలో రాజకీయాలు చేయలేమని అవినాష్ రెడ్డి గుర్తించారు. అందుకే జగన్మోహన్ రెడ్డికి తేల్చి చెప్పారు. తనకు బాధ్యతలు నుంచి తప్పించాలని.. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయనని కుండ బద్దలు కొట్టి చెప్పినట్లు ప్రచారం నడుస్తోంది. అందులో ఎంత నిజం ఉందో చూడాలి.

# అద్దెకు బాయ్‌ఫ్రెండ్..

## లైంగిక సేవల పేరుతో వీడియోలు..

**హైదరాబాద్,(భారత శక్తి)** సోషల్ మీడియాలో వ్యూస్, లైకుల కోసం కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. అర్ధరాత్రి మద్యం దొరికే ప్రదేశాలు, అశ్లీల వెబ్‌సైట్లు, వ్యభిచార కేంద్రాలంటూ అసభ్యకర వీడియోలను పోస్టు చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. ఇలా అడ్డదారులు తొక్కుతున్న వారిలో డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యావంతులే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సమాజంలో చిచ్చుపెట్టేలా, నేరాలను ప్రోత్సహించేలా పోస్టులు పెట్టే వారిపై పోలీసులు సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా పెట్టారు.

ఈ ఏడాది నాలుగు కమిషనరేట్లలో కలిపి ఇప్పటివరకు సుమోటోగా 456 కేసులు నమోదు చేశారు.ప్రస్తుతం సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల పేరుతో కొందరు చేస్తున్న చేష్టలు పరాకాష్టకు చేరుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ వీడియోలకు వ్యూస్, లైకులు సాధించడమే లక్ష్యంగా నైతిక విలువలను పూర్తిగా గాలికి వదిలేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో అర్ధరాత్రి వేళల్లో మద్యం దొరికే రహస్య ప్రదేశాలు, ఆన్‌లైన్‌లోని అశ్లీల వీడియోల వెబ్‌సైట్ల వివరాలు, నగరంలో ఫలానా ప్రాంతంలో వ్యభిచారం జరుగుతోందంటూ మహిళలతో మాట్లాడుతున్న వీడియోలను చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు. కేవలం ఫాలోవర్లను పెంచుకోవడానికి సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందనే కనీస విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. నగరానికి చెందిన ఓ యువకుడు ఇంజినీరింగ్ పూర్తిచేసి మంచి ఉద్యోగ ప్రయత్నాలు చేయాల్సింది పోయి సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అవ్వడానికి అడ్డదారులు తొక్కాడు. 'అద్దెకు బాయ్‌ఫ్రెండ్.. లైంగిక సేవలు' అంటూ సమాజం తలదించుకునేలా వీడియోలు రూపొందించాడు. కొద్ది రోజుల్లోనే వీటికి వ్యూస్, లైకులు విపరీతంగా వచ్చాయి. అయితే ఈ వ్యవహారాన్ని గమనించిన పోలీసులు.. సదరు వీడియోలు వ్యభిచారాన్ని, అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించేలా ఉన్నాయని నిర్ధారించి, పలు కఠిన సెక్షన్ల కింద ఆ యువకుడి ఛానల్‌పై కేసు నమోదు చేశారు.

మరో ఘటనలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ కుర్రాడు డిగ్రీ పూర్తయ్యాక పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్‌కు వచ్చాడు. అమీర్‌పేటలోని ఒక రూమ్‌లో ఉంటూ.. అర్ధరాత్రి వేళల్లో స్నేహితులతో కలిసి తిరుగుతూ సరదాగా వీడియోలు చేయడం ప్రారంభించాడు. వీటికి ఆదరణ పెరగడంతో మరింత వేగంగా పాపులర్ అవ్వాలనే దురాశతో అడ్డదారి తొక్కాడు. నగరంలో ఫలానా ప్రాంతంలో వ్యభిచారం జరుగుతోందంటూ నిరాధారమైన వీడియోలను చిత్రీకరించి పోస్టు చేయడంతో చివరకు పోలీసుల నిఘాకు దొరికిపోయాడు.అసభ్య పోస్టులు, కామెంట్లతో కూడిన వీడియోలు పెడుతూ పోలీసులకు చిక్కుతున్న వారిలో అత్యధికులు డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యావంతులైన విద్యార్థులే కావటం గమనార్హం. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు విచారణకు పిలిచినప్పుడు వీరంతా తల దించుకుంటున్నారు. మంచి సమాచారం అందించే వీడియోలు చేస్తే జనాలు చూడటం లేదని, ఇలాంటి వివాదాస్పద వీడియోలు చేస్తేనే లైక్స్ ఎక్కువగా వచ్చి వేగంగా పాపులర్ అవుతామనే ఉద్దేశంతోనే ఈ తప్పులు చేసినట్లు పోలీసుల ఎదుట అంగీకరిస్తున్నారు.

ఈ తరహా అసాంఘిక, అసభ్యకర పోస్టుల ద్వారా సమాజంలో భిన్న వర్గాల మధ్య చిచ్చుపెట్టే వారిపై పోలీసులు నిఘా తీవ్రం చేశారు. ఇందుకోసం సైబర్ పెట్రోలింగ్‌ను విస్తృతం చేస్తూ.. బాధితుల ఫిర్యాదులతో సంబంధం లేకుండా పోలీసులే సుమోటోగా కేసులు నమోదు చేస్తున్నారు. నేరం తీవ్రతను బట్టి కఠినమైన ఐటీ యాక్ట్, ఇతర క్రిమినల్ సెక్షన్లను జోడిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు హైదరాబాద్ పరిధిలోని నాలుగు పోలీస్ కమిషనరేట్లలో కలిపి మొత్తం 456 కేసులు నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# కావడిగుండ్ల గ్రామంలో పెద్దపులి సంచారం



**భద్రాద్రి(భారత శక్తి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామ శివారులో పెద్దపులి సంచరించి ఎద్దుపై దాడికి యత్నించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పశువులు, గ్రామస్థుల అప్రమత్తతతో పులి అడవిలోకి వెళ్లిపోగా, అటవీశాఖ అధికారులు పాదముద్రల ఆధారంగా గాలిస్తూ సాయంత్రం, రాత్రి వేళల్లో ఒంటరిగా అడవికి వెళ్లవద్దని ప్రజలను హెచ్చరించారు.

# రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు

## – మంత్రి పొన్నం

**హైదరాబాద్ (భారత శక్తి)** తెలంగాణ లో సమృద్ధి వర్షాలు పడి రైతులతో పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ భూమాత ను ప్రార్థిస్తూ కూరెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మనం జరుపుకుంటున్న ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతాంగ సంస్కృతికి ప్రతీక రైతు కొత్త వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ, భూమాతకు, ప్రకృతికి నమస్కరించి మంచి పంటలు పండాలని కోరుకునే పవిత్రమైన రోజు ఇది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మన పెద్దలు చెప్పారు. ఆ అన్నాన్ని పండించే రైతే ఈ దేశానికి వెన్నెముక. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం సాగునీటి వసతుల మెరుగుదల, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులందరూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలి. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలి. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రకృతి అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలి. ఈ పవిత్రమైన రోజున భూమాత ఆశీర్వాదంతో ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలి ఈ ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను. ఈరోజు ఏరువాక పౌర్ణమి వ్యవసాయ పనులు ప్రారంభించే రోజు రాష్ట్రంలో సమృద్ధి వర్షాలు పడి పాడి పంటలు పండాలి ఆర్థికంగా మంచి రాబడి రావాలి . రైతే దేశానికి వెన్నెముక..ఈ సీజన్ లో అన్ని పంటలు క్రిమి కీటకాలు లేకుండా ఆర్థికంగా మంచి రాబడి వచ్చేలా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# జీడిమెట్లలో రోడ్డు ప్రమాదం..

# డివైడర్ను ఢీకొట్టిన డీసీఎం

## – డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**మేడ్చల్ (భారత శక్తి)** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిమెట్ల వద్ద భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. కొంపల్లి నుంచి సుచిత్ర వైపు వెళ్తున్న డీసీఎం వాహనం అదుపుతప్పి డివైడర్ను, అనంతరం పక్కనే వెళ్తున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని 10 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా.. డీసీఎం డ్రైవర్కు తీవ్ర గాయాలయ్యాయి.

# బకాయిలు చెల్లించలేదంటూ

# ప్రభుత్వ పాఠశాలకు తాళం

**ఖమ్మం(భారత శక్తి)** ఖమ్మం రూరల్ దానవాయిగూడెం పాఠశాలకు సంబంధించి బకాయిలు ప్రభుత్వం చెల్లించలేదని కాంట్రాక్టర్ అయోధ్య స్కూలు కు తాళం వేసాడు. మన ఊరు?మనబడి పనులకు బిల్లులు చెల్లించలేదని ఆరోపించాడు. కుటుంబంతో కలిసి పాఠశాల వద్ద బైఠాయించి నిరసన తెలిపాడు. అప్పుల ఊబిలో కూరుకుపోయానని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాడు.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు

# వ్యతిరేకంగా బైక్ ర్యాలీ




**యాదాద్రి(భారత శక్తి)** యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఇంజనీర్లు, ఉద్యోగులు చేపట్టారు. నల్లబ్యాడ్జీలతో నిరసనకు దిగారు. యాష్ హ్యాండ్లింగ్, బొగ్గు హ్యాండ్లింగ్ టెండర్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ప్రైవేటీకరణ జరిగితే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విధులు బంద్ చేస్తామని యాజమాన్యానికి అల్టిమేటం ఇచ్చారు.

# అప్పన్నను దర్శించుకున్న హోం మంత్రి అనిత

**విశాఖపట్నం(భారత శక్తి)** హోంమంత్రి అనిత సోమవారం నాడు సింహాచలం అప్పన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేపారు ఆమెకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు

కప్పస్తంభం ఆలింగనం స్వామివారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేసారు. తరువాత స్వామివారి ప్రసాదాన్ని మంత్రి అనితకు అందజేసారు. అప్పన్న స్వామి సన్నిధిలో శివాలయంలో మంత్రి పూజలు చేసారు.

# లోక్ భవన్‌ను ముట్టించిన ఎస్ఎఫ్ఐ


**హైదరాబాద్(భారత శక్తి)** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి అని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నేతలు లోక్ భవన్ ముట్టడించారు. ఎన్టీయే ను రద్దు చేయాలి. నీట్ పరీక్ష రద్దు చేసి రాష్ట్రాలే పరీక్షలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలి అని డిమాండ్ చేసారు. నీట్ పేపర్ లీకేజీ వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలనీ డిమాండ్ చేసారు. పోలీసులు ఎస్ ఎఫ్ ఐ నేతలను అరెస్ట్ చేసి పంజాగుట్ట పీ ఎస్ కు తరలించారు.

## 'నో' చెప్పడం నేర్చుకోండి



'ప్రతిభావంతులైన నటీనటులు రొటీన్ కథలకు 'నో' చెప్పడం నేర్చుకోవాలి' అంటున్నారు బాలీవుడ్ భామ కంగనా రనౌత్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను ఆమె వెల్లడించారు. 'నా యాటిట్యూడ్ కొందరికి ఇబ్బందిగా ఉంటుంది. నిర్మొహమాటంగా మాట్లాడటం. నచ్చని దాన్ని 'నచ్చలేదు' అని ముఖం మీదే చెప్పడం చాలామందికి నచ్చదు. కానీ నా ఉద్దేశ్యంలో 'నో' చెప్పడం చేతకాని వాళ్లు జీవితాన్ని గెలవలేరు. ఈ కారణంగా మనం టార్గెట్ అయినా.. దక్కాల్సిన అవకాశాలు మనకు దక్కకపోయినా.. చివరికి మాత్రం నిజాయితీనే గెలుస్తుంది. సంఖ్య అనేది ఎప్పటికీ ముఖ్యం కాదు. క్వాలిటీనే ముఖ్యం. మనం చేసిన పాత్రలు కొన్నేళ్లపాటు గుర్తుంటే, మనం ఆటోమేటిగ్గా గుర్తుంటాం. నచ్చని కథల్ని దూరం పెట్టాను కాబట్టే, నేను రెగ్యులర్ హీరోయిన్ల లిస్ట్‌లో లేను. అందుకు బాధ లేదు. నాకంటూ జనాల్లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అది చాలు' అన్నారు కంగనా. ప్రస్తుతం ఆమె 'క్వీన్ 2'లో నటిస్తున్న విషయం తెలిసిందే.

## భాగ్యనగరంలో చివరి షెడ్యూల్



మెగా హీరో సాయిదుర్గతేజ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పానిండియా ప్రాజెక్ట్(సంబరాల ఏటిగట్టు). రోహిత్ కేపీ దర్శకుడు. కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మాతలు. ఈ సినిమా నిర్మాణం చివరి దశకు చేరింది. ఈ క్రమంలో కీలక షెడ్యూల్ ఆదివారం నుంచి హైదరాబాద్‌లో మొదలైంది. అద్భుతమైన యాక్షన్ ప్యాక్డ్ సన్నివేశాలు తీసేందుకు ప్రత్యేకంగా ఓ భారీ సెట్‌ని నిర్మించారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొనే కీలక ఘట్టాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తారు. సాయిదుర్గతేజ్ కెరీర్‌లోనే అత్యంత శక్తివంతమైన, ఇంటెన్స్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇవ్వనున్నదని మేకర్స్ చెబుతున్నారు. పవర్‌ఫుల్ స్క్రీన్‌ప్లే, ఉత్కంఠభరితమైన విజువల్స్, హై-ఆక్టేన్ సన్నివేశాల మేళవింపుతో గ్రాండ్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు రోహిత్ కేపీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని, ఈ షెడ్యూల్ అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెడతామని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఐశ్వర్యలక్ష్మి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: వెట్రి పళనిసామి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్.

## అదిరిపోయే రేంజ్‌లో ఆరంభం



దేశవ్యాప్తంగా రూపొందుతున్న ప్రతిష్టాత్మక పానిండియా చిత్రాల్లో ఎన్టీఆర్ 'డ్రాగన్' ఒకటి. 'కేజీఎఫ్' ఫేం ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇండియా లెవల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ 50శాతం పూర్తయింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ఎంట్రీ సీక్వెన్స్ కోసం భారీ సెట్ల నిర్మాణం జరుగుతున్నదని సమాచారం. ఈ సీక్వెన్స్‌లో తారక్ గెటప్ కొత్తగా ఉంటుందట.ఎన్టీఆర్ అభిమానులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఈ లుక్‌ని ప్రశాంత్‌నీల్ డిజైన్ చేశారట. ఈ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్‌తో పాటు నలభైమంది ఫైటర్స్ కూడా భాగం కానున్నారట. ఈ సీక్వెన్స్‌తో షెడ్యూల్ పూర్తవుతుందని, ఓ పాట షూట్‌తో నెక్ట్స్ షెడ్యూల్ మొదలవుతుందని ఇన్‌సైడ్ టాక్. సాధారణంగా ప్రశాంత్‌నీల్ సినిమా ఫ్రేమ్స్ అన్నీ బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌లో ఉంటాయి. కానీ ఈ సినిమాను మాత్రం ఆయన కలర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తున్నారట. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

## శ్రీహరి తనయుడి 'స్టూడెంట్' టీజర్..

**క్యాంపస్ పాలిటిక్స్‌తో అదరగొట్టిన మేఘాంశ్**




దివంగత రియల్ స్టార్ శ్రీహరి వారసుడిగా సినీ రంగంలో నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్న యువ హీరో మేఘాంశ్ శ్రీహరి, తన కొత్త చిత్రం 'స్టూడెంట్' (చూబుండబత్)తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. క్యాంపస్ రాజకీయాల నేపథ్యంలో సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలతో నిండిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచింది.ఈ చిత్రంలో మేఘాంశ్ శ్రీహరి ఓ విద్యార్థి నాయకుడిగా ఇంటెన్స్ మాస్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నాడు. ఆయన సరసన విజేత పరీక్ కథానాయికగా నటిస్తోంది. బాలు తత్వమసి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జోవికా సినిమాస్, చెరిష్ మీడియా వర్క్స్ పతాకాలపై బెల్లం సిద్ధారెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణలు, రాజకీయాలతో పాటు చిత్రంలో ఓ అందమైన ప్రేమకథ కూడా ఉంటుందని చిత్ర యూనిట్ తెలిపింది.ప్రేమ్ చంద్ కంచర్ల ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, శ్రీనివాస్ బెజుగం సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. టాలీవుడ్‌లో తనదైన గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న మేఘాంశ్ కెరీర్‌లో ఈ చిత్రం ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్రబృందం గట్టి నమ్మకంతో ఉంది.

## 'లింగం' సిరీస్ రివ్యూ!



తమిళంలో తాజాగా రూపొందిన ఒక క్రైమ్ థ్రిల్లర్ ఇప్పుడు ఓటీటీ తెరపైకి వచ్చింది. మాఫియా నేపథ్యంలో సాగే ఆ సిరీస్ పేరే 'లింగం'. కథిర్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సిరీస్ కి, లక్ష్మీ శరవణ కుమార్ దర్శకత్వం వహించాడు. 8 ఎపిసోడ్స్ గా నిర్మితమైన ఈ సిరీస్, ఈ నెల 26వ తేదీ నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. 'జియో హాట్ స్టార్' లో తమిళంతో పాటు ఇతర భాషల్లోను ఈ సిరీస్ అందుబాటులోకి వచ్చింది.('కన్యాకుమారి'లో ఫిషింగ్ హార్బర్ ల చుట్టూ రాజకీయాలు నడుస్తూ ఉంటాయి. 'కడప్పురం' పరిధిలో చెల్ల పాండియన్, 'నాగర్ కోయిల్' పరిధిలో సామియప్పన్ చక్రం తిప్పుతుంటారు. ఒకరి ప్రాంతంపై ఒకరు పట్టు సాధించడం కోసం .. ఒకరి ఏరియాలో ఒకరు అక్రమ వ్యాపారాలు చేయడం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో తరచూ ఇద్దరి మధ్య గొడవలు జరుగుతూ ఉంటాయి. ఇరువైపులా అనుచరులు శవాలుగా మారుతూ ఉంటారు. అదే ప్రాంతంలో ముత్తులింగం (కథిర్) తన తల్లితో కలిసి నివసిస్తూ ఉంటాడు. పోలీస్ ఆఫీసర్ కావాలనేది ఆయన ఉద్దేశం. స్పోర్ట్స్ కోటాలోనైనా జాబ్ కొట్టాలనే ఉద్దేశంతో, 'కబడ్డీ' ఆడుతూ ఉంటాడు. లింగంతో పోటీగా కబడ్డీ ఎవరూ ఆడలేరనే ఒక టాక్ ఆ ప్రాంతంలో వినిపిస్తూ ఉంటుంది. అతని ఆట తీరు .. నలుగురికీ సాయం చేసే మంచి మనసు చూసి, 'మలార్' (దివ్యభారతి) మనసు పారేసుకుంటుంది. వాళ్లిద్దరూ ప్రేమించుకుంటూ ఉంటారు.ఆ ఊర్లో ప్రతి ఏడాది జాతర సందర్భంలో కబడ్డీ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంటుంది. ఆ సమయంలో ముఠా తగాదాలు జరగడం .. అనుచరులు చనిపోతుండటం జరుగుతుంటుంది. ఆ ఏడాది 'గుణశీలన్' అనే రౌడీని 'మార్టిన్' అనే రౌడీ హత్య చేస్తాడు. అయితే సరిగ్గా ఆ ప్రదేశంలో ముత్తులింగం ఉన్న కారణంగా, అతనే గుణశీలన్ ను హత్య చేసి ఉంటాడని అంతా భావిస్తారు. ఫలితంగా అతను కటకటాల పాలవుతాడు.అయితే 'చెల్లదురై' . 'తిరు' కారణంగా జైలు నుంచి బెయిల్ పై బయటికి వచ్చిన ముత్తులింగం, చెల్ల పాండియన్ దగ్గర ప్రధానమైన అనుచరుడిగా చేరతాడు. అటు పోలీసుల బారి నుంచి .. ఇటు గుణశీలన్ అనుచరుల నుంచి తప్పించుకోవడానికి అంతకు మించిన మార్గం లేదని అతను భావిస్తాడు. చెల్ల పాండియన్ కారణంగా ముత్తులింగం .. అతని వలన చెల్ల పాండియన్ ఎదుగుతూ ఉంటారు. దాంతో వాళ్లిద్దరినీ అంతం చేస్తే, తన ఆస్తిలో సగం వాటాను ఇస్తానని సామియప్పన్ ప్రకటిస్తాడు. అప్పుడు ఏం జరుగుతుంది? ముత్తులింగం జీవితం ఎలాంటి మలుపు తిరుగుతుంది? అనేది కథ. 1980 - 90ల మధ్య కాలంలో జరిగే కథ ఇది. రాజకీయాలు .. రౌడీయిజం .. ముఠా తగాదాల చుట్టూ తిరిగే కథ ఇది. హార్బర్ పై ఆధారపడినవారి జీవితాలతో కొంతమంది అక్రమార్కులు ఎలా ఆడుకుంటారనే అంశం ఇందులో మనకి ప్రధానంగా కనిపిస్తుంది. పోలీస్ ఆఫీసర్ కావాలనుకున్న ఒక యువకుడిని ఎలాంటి పరిస్థితులు నేరస్థుడిగా మార్చాయి. తాను తీసుకున్న నిర్ణయాలు అతని జీవితాన్ని ఎలా ప్రభావితం చేశాయి? అనే ఆసక్తికరమైన అంశాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ కథలో ఒక వైపున రాజకీయ నాయకులు .. వాళ్ల ప్రధానమైన అనుచరులు .. మరో వైపున పోలీస్ అధికారులు కనిపిస్తారు. ఈ మధ్యలోనే లింగం - మలార్ తో పాటు, తిరు - పద్మ లవ్ స్టోరీలు నడుస్తూ ఉంటాయి. అప్పుడప్పుడు ఈ ట్రాక్ ఉపశమనాన్ని కలిగిస్తూ ఉంటుంది. ముత్తు లింగం వైపు నుంచి మదర్ సెంటిమెంట్ .. లాయర్ చెల్లా దురై చెల్లెలు సత్య వైపు నుంచి చెల్లెలి సెంటిమెంట్ .. మలార్ వైపు నుంచి ఎమోషన్స్ తో కూడిన లవ్ అక్కడక్కడా టచ్ అవుతుంది. ప్రధానమైన పాత్రలను పోషించిన వాళ్లంతా తమ పాత్రలకి న్యాయం చేశారు. దినేశ్ కుమార్ ఫొటోగ్రఫీ .. నివాస్ కె ప్రసన్న నేపథ్య సంగీతం .. గణేశ్ శివ ఎడిటింగ్ ఫరవాలేదు. ఈ సీజన్ లో హీరో తనకి శత్రువులుగా భావించినవారి తలలను తీసేస్తూ వెళతాడు. అయితే ఆ శత్రువులకు సంబంధించిన వారసులు ప్రతీకారంతో సీజన్ 2 కోసం రెడీ అవుతుండటం మనకి కనిపిస్తుంది.పోలీస్ ఆఫీసర్ కావాలని కలలుగన్న ఒక యువకుడు, తనకి తెలియకుండానే నేర సామ్రాజ్యం దిశగా అడుగులు వేయడం .. లోకల్ డాన్ గా ఎదగడమనే ఈ సిరీస్ కథ నిజానికి చాలా పాతది. కథాకథనాల పరంగా ఎక్కడా కొత్తదనం కోసం ట్రై చేయని సిరీస్ ఇది. 1980లలో ఈ కథ నడుస్తుంది. అప్పట్లోనే ఇలాంటి కథలు చాలా వచ్చాయి.

కాబట్టి ఇప్పుడు కొత్తగా చెప్పింది లేదు .. చూపించింది లేదు. ఊహించని ట్విస్టులు లేకపోవడం మరొక వెలితి అనే చెప్పాలి. ఈ జోనర్ కి తగినట్టుగానే హింస - రక్తపాతం కనిపిస్తాయి. లవ్ .. ఎమోషన్స్ వైపు నుంచి కూడా పెద్దగా ప్రభావితం చేయలేకపోయిన సిరీస్ గానే చెప్పుకోవలసి ఉంటుంది.

## హృద్యమైన ప్రేమకథ



'కోర్ట్' ఫేమ్ శ్రీదేవి, ఏగన్, ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'హైకూ'. యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తిచేసుకుంది. కాలేజీ నేపథ్యంలో హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో సాగే చిత్రమిదని, యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులకు కూడా నచ్చుతుందని దర్శకుడు తెలిపారు. నేటి యువత మనోభావాలకు అద్దంపట్టే చిత్రమిదని, కథలోని కొత్తదనం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని నిర్మాతలు డి.అరుళానందు, మాథేవో అరుళానందు తెలిపారు. అదిర్చి అరుణ్, మైమ్ గోపి, ఇందుమతి, జెన్సన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ప్రియేష్ గురుస్వామి, సంగీతం: సిద్ధుకుమార్, దర్శకత్వం: యువరాజ్ చిన్నసామి.

## దేశభక్తి నేపథ్యంలో



కొనంకి కార్తీక్ హీరోగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'సోల్జర్'. '24ఐ7 ఆన్ డ్యూటీ' అనేది ఉపశీర్షిక. శ్రద్ధ ఖత్రి దర్శకత్వంలో కేవీ నాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నది. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. శక్తివంతమైన సైనికుడిగా కనిపిస్తున్న కొనంకి కార్తీక్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పోస్టర్‌లో కనిపిస్తున్న యుద్ధవాతావరణం, పోరాట ఛాయలు, రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకం సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. దేశ భద్రతకోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైనికులకు ఈ చిత్రం నివాళిగా నిలుస్తుందని, ఆద్యంతం దేశభక్తి నేపథ్యంలోనే ఈ సినిమా సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. ప్రియాంక వర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సందీప్ బద్దుల, నిర్మాణం: కొనంకి ఎంటర్‌టైన్మెంట్స్.

## హోటళ్లకు కుళ్ళిన చికెన్,
# ఆటోను అడ్డుకున్న స్థానికులు

**- షాద్ నగర్‌లో కొన్ని హోటల్ నిర్వాహకుల అడ్డగోలు వ్యవహారం..**

**(భారత శక్తి)** ధర తక్కువగా వస్తుందని ఆశతో... చనిపోయిన, అనారోగ్యంతో ఉన్న కోళ్ల మాంసం కొనుగోలు చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటలాడుతున్నాయి షాద్ నగర్ పట్టణంలోని కొన్ని హోటల్లు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మహబూబ్ నగర్ నుండి ఆటోలో చికెను ను తరలిస్తుండగా స్థానిక వ్యాపారులు పట్టుకుని మున్సిపల్ అధికా రులకు అప్పగించారు.

ఆటోలో ఉన్న మాంసాన్ని పరిశీలించగా.... అనారోగ్యం తో చని పోయిన, డ్యామేజ్ అయిన కోళ్ల మాంసం తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన పై మున్సిపల్ కమిషనర్ సునీత స్పందిస్తూ ఆటోను సీజ్ చేశారు. ఇలాంటి కుళ్ళిన మాంసం కొనుగోలు చేస్తున్న హోటల్స్ పై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

## తాండూర్ లయన్స్ క్లబ్‌కు
# నూతన సారథ్యం..

**- అధ్యక్షుడిగా ఠాకూర్ ఉమ్రావ్ సింగ్**

**- సేవా కార్యక్రమాల విస్తరణే లక్ష్యమన్న నూతన అధ్యక్షుడు**




**తాండూర్:(భారత శక్తి)** సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ 2026?2027 సంవత్సరానికి నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.లయన్ ఠాకూర్ ఉమ్రావ్ సింగ్ అధ్యక్షుడిగా, లయన్ తాటిపాముల సాంబమూర్తి కార్యదర్శిగా, లయన్ జి. రాజన్న కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ రిక్కల నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా, ప్రతిష్ఠాపన అధికారిగా పాల్గొని నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. రీజియన్ ఛైర్‌పర్సన్ లయన్ బొమ్మ బాపు రెడ్డి,రీజనల్ కోఆర్డినేటర్ దుద్దిల్ల నారాయణరావు లు ప్రత్యేక అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి సభ్యుడితో కలిసి పనిచేస్తామని తెలిపారు. విద్య, వైద్యం, రక్తదాన శిబిరాలు, పేదలకు చేయూత, పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు లయన్ డి. రాజయ్య, మాజీ కార్యదర్శి లయన్ ఎం. బాల ప్రసాద్, మాజీ కోశాధికారి లయన్ కె. సంతోష్, ప్రోగ్రామ్ ఛైర్‌పర్సన్ లయన్ ఎం. రాంచందర్ తోపాటు లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సాకారంతో
# దర్బాతాండ గ్రామంలో తీరిన నీటి కష్టాలు

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్తులు**



**(భారత శక్తి)**నెరడిగొండ మండలంలోని దర్బాతాండ గ్రామంలో నీటి సమస్య ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామంలో బోరు వేయించి గ్రామస్తుల నీటి కష్టాలు తీర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# కాజీపేటలో భారీగా గంజాయి పట్టివేత

**- ఇద్దరు నిందితుల అరెస్ట్ ఆటో సీజ్**




**హనుమకొండ(భారత శక్తి)** హనుమకొండ జిల్లా కాజీపేట పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితుల నుంచి సుమారు రూ.70,000 విలువైన గంజాయిని, రవాణాకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలు:? కాజీపేట ఉమెన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్. మౌనిక కాజీపేట ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కడిపికొండ బ్రిడ్జి కింద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్లాస్టిక్ కవర్‌తో కనిపించారు. పోలీసులను చూడగానే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు.విచారణలో నిందితులను ఈ కింది విధంగా గుర్తించారు.బొల్ల ప్రవీణ్ కుమార్ కడిపికొండ, హనుమకొండ నివాసి వృత్తి డైరీ ఫామ్,మొహమ్మద్ అఫ్జల్ పాషా కాజీపేట నివాసి వృత్తి ఆటో డ్రైవర్,ఈ కేసులో మరో నిందితుడైన ఎండి సల్మాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మహారాష్ట్ర నుంచి సరఫరా?పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో స్టేట్ జాన్ స్కూల్‌లో చదువుకున్నప్పటి నుండి గంజాయికి బానిసలయ్యారని తేలింది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో, మహారాష్ట్రలో తక్కువ ధరకు రూ.10,000 గంజాయిని కొనుగోలు చేసి, ఇక్కడ కాజీపేట ప్రాంతంలో రూ. 70,000కు విక్రయించేందుకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే ఆటో లో తరలిస్తుండగా పోలీసులకు చిక్కారు.స్వాధీనం చేసుకున్న సొత్తు:గంజాయి1 కేజీ 400 గ్రాములు విలువ సుమారు రూ. 70,000,వాహనం బజాజ్ ఆటోరెండు సెల్ ఫోన్లు రెడ్‌మి13 ప్రో మరియు ఒప్పో ౦96,చట్టపరమైన చర్యలుకాజీపేట తహసిల్దార్ సమక్షంలో గంజాయిని తూకం వేసి, నిబంధనల ప్రకారం సీజ్ చేశారు.

# రైతుకు భరోసా... వ్యవసాయానికి పునర్వైభవం

- రైతు సంక్షేమం, వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు - వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవానికి శ్రీకారం, శాస్త్రీయ సాగుతోనే రైతుకు స్థిరమైన ఆదాయం
- రైతు ఆదాయం పెంచడమే ప్రభుత్వ సంకల్పం, ఎరువులు, విత్తనాల సరఫరాలో పారదర్శకతకు పెద్దపీట - వైసీపీ పాలనలో వ్యవసాయ, నీటిపారుదల శాఖలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి
- విత్తన కంపెనీల బకాయిలు చెల్లించి సరఫరా వ్యవస్థను గాడిలో పెట్టాం - రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదు,ప్రత్యేక యాప్‌తో ఎరువుల పంపిణీ
- 20 రోజుల్లోనే 15 లక్షలకుపైగా ఎరువుల బస్తాల పంపిణీ, మూడు లక్షలకుపైగా కౌలు రైతులకు యాప్ ద్వారా ప్రయోజనం
- మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగు చేయాలి, ఒకే పంటపై ఆధారపడితే రైతుకు నష్టం తప్పదు
- ఉద్యానవన పంటలతో రైతు ఆదాయం పెంచే దిశగా చర్యలు - రైతు అభ్యున్నతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం
- గుంటూరులోని ఏన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి/గుంటూరు, (భారత శక్తి):** రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతుకు భరోసా కల్పించి, వ్యవసాయ రంగానికి పునర్వైభవం తీసుకురావడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం గుంటూరులో లాంఫాం నందు గల ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్నిపొలంలో ఎద్దుల అరక దున్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వ్యవసాయానికి తొలి పండుగ అయిన ఏరువాకను గుంటూరులో నిర్వహించడానికి ప్రత్యేక కారణం ఉందని, రైతాంగానికి గుంటూరు జిల్లాతో అవినాభావ సంబంధం ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 66 శాతం మంది వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారని, అందువల్ల వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్రంగా దెబ్బతిన్న వ్యవసాయ రంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రెండేళ్లలో గాడిలో పెట్టగలిగాం. రైతుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అనుసంధానం వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టింది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతు ఆదాయం పెంచడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ సంకల్పం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం, నీటిపారుదల వంటి కీలక రంగాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.7,500 ఇవ్వడం మినహా రైతుకు ఉపయోగపడే అనేక పథకాలను నిలిపివేశారని, విత్తన కంపెనీలకు వందల కోట్ల రూపాయల బకాయిలు పెట్టి విత్తన సరఫరా వ్యవస్థను దెబ్బతీశారని అన్నారు. గత ప్రభుత్వ బకాయిలను దశలవారీగా చెల్లించి, రాయితీపై రైతులకు నాణ్యమైన విత్తనాలను సబ్సీడీపై అందిస్తున్నామని చెప్పారు. రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు మార్కెట్ అవసరాలు, శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా పంటల సాగు చేయాలని మంత్రి సూచించారు. ఒక సంవత్సరం ధరలు బాగున్నాయని ఒకే పంటను అధికంగా సాగు చేస్తే మరుసటి ఏడాది ధరలు పడిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మిర్చి, పొగాకు వంటి పంటల విషయంలో గత అనుభవాలు దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అధిక కెమికల్స్ ఉపయోగించడం వలన ఇటీవల చైనాకు వెళ్లిన గుంటూరు మిర్చి కంటైనర్స్ తిరిగి వెనక్కి వచ్చిన సందర్భాలు గర్తుచేసుకోవాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ కూడా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులకు మార్గనిర్దేశం చేస్తోందన్నారు. ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమ, సహకార శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించే చర్యలను అమలు చేస్తున్నాయని మంత్రి వెల్లడించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, వాతావరణ హెచ్చరికలు, పంటల నిర్వహణ సూచనలు గ్రామ స్థాయి వరకు చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఎలాంటి వాతావరణ సవాళ్లు ఎదురైనా రైతులను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.

## అంగన్వాడీ సెంటర్లకు
# ఎలక్ట్రికల్ స్టవ్లు పంపిణీ

**- ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**



**పిడుగురాళ్ల (భారత శక్తి)**పర్యావరణ పరిరక్షణలో భాగంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వున్న 44,346 అంగన్వాడి సెంటర్లకు ఎలక్ట్రికల్ స్టవ్( ఇండక్షన్ స్టవ్)లు, పాత్రలు పంపిణీలో భాగంగా గురజాల నియోజకవర్గంలోని 315 అంగన్వాడి సెంటర్లకు పంపిణీ చేశారు. ఈ మేరకు సోమవారం పిడుగురాళ్ల పట్టణంలోని ఎండిఓ కార్యాలయం కాంపౌండ్ లోని, ఐసిడిఎస్ కార్యాలయం నందు పిడుగురాళ్ల ఐసిడిఎస్ మరియు గురజాల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్ స్టవ్)లు పాత్రలను అంగన్వాడీ సెంటర్లకు పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్ స్టవ్)లు పాత్రలను అంగన్వాడీ సెంటర్ల టీచర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ని యరపతినేని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని తో పాటు బిజెపి పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షులు పిల్లి చెన్నారావు, పిడుగురాళ్ల మండల టిడిపి అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ బాబావలి, పిడుగురాళ్ల మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కొత్త వెంకట సుబ్బారావు, పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ ఇరువురి శ్రీనివాసులు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, తెలుగుదేశం పార్టీ గురజాల నియోజకవర్గ మహిళ నాయకురాలు చల్లగుండ్ల సీత, పిడుగురాళ్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు నిర్మల, మాచవరం మండల టిడిపి అధ్యక్షులు బడిగుంచల వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల సిడిపిఓ రాజేశ్వరి, పలువురు సూపర్వైజర్లు, పలువురు కూటమి నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ల బాధితులకు
# కోటి పరిహారం ఇవ్వాలి

**- క్షతగాత్రులకు 50 లక్షలు పరిహారం చెల్లించాలి - జులై 3న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన**

**- కార్మిక సంఘాల నాయకులు పిలుపు**




**నరసరావుపేట(భారత శక్తి)** :నరసరావుపేట పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీజిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు నాయక్ లు మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ల ఇటీవల ప్రమాదం జరిగి పదిమంది కార్మికులు చనిపోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కొంతమంది క్షతగాత్రులు అవ్వడం జరిగిందని అన్నారు. ప్రమాదాలను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి అని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేయాలని, కార్మిక వర్గాన్ని రోడ్డుని పాలు చేయాలని చూస్తున్నాయని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల సెంటిమెంటుతో ప్రజల సెంటిమెంటుతో కూడుకుందని అన్నారు. అదేవిధంగా జూలై 3 తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ల కార్యాలయాల వద్ద విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు సంఘీభావంగా ధర్నా జరుగుతుందని అన్నారు. అదేవిధంగా చనిపోయిన ప్రతి కార్మికుడికి కోటి రూపాయలు ఇవ్వాలని, క్షతగాత్రులకు 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఎస్కే చిన్న జాను సైదా, బ్రహ్మయ్య, నాగేశ్వరావు, సత్యనారాయణ రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి డి. శివకుమారి, నూనె బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**(భారత శక్తి)**ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత కల్పించడం జరిగిందని.. అయినప్పటికీ నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సోమవారం కలెక్టర్ లక్ష్మీశ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు.ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు ఏదుపాటి రామయ్య (తెదేపా), వై.ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), మురళీకృష్ణ (ఐఎన్‌సీ), జడగం శ్రీనివాసరావు (జనసేన పార్టీ) తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లకు, వ్యవసాయ పనిముట్లకు, నెల తల్లికి పూజ చేసి, విత్తనం గొర్రుపట్టి, ట్రాక్టర్ నడిపిన ఏరువాక పౌర్ణమిలో సందడి చేసిన నంద్యాల డాక్టర్ బైరెడ్డి శబరి.

**(భారత శక్తి)**నేల తల్లికి, ఎడ్లకు, వ్యవసాయ పనిముట్లకు ప్రత్యేక పూజలు చేసి, విత్తనం గొర్రు పట్టి, స్వయంగా ట్రాక్టర్ నడిపి పొలం దున్ని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి సందడి చేశారు.సోమవారం నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఏ డి ఆర్ డాక్టర్. జయలక్ష్మి, నంద్యాల జిల్లా వ్యవసాయశాఖ అధికారి మున్నా. వెంకటేశ్వర్లు తదితరుల పాల్గొన్న ఏరువాక పౌర్ణమి సంబరాల్లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విత్తనం గొర్రు పట్టి, స్వయంగా ట్రాక్టర్ తొలి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని మా మంచి ఉమ్మడి ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. రైతు సంతోషం, ఆనందంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతే రాజు అని, దేశాభివృద్ధిలో రైతు కీలకమని నమ్మిన సీఎం చంద్రబాబు మొదటి ఏడాది అన్నదాత సుఖీభవ, పి ఎం కిసాన్ నిధులు అర్హులైన రైతులకు 20 వేలు జమచేసి, రెండవ ఏడాదికి కూడా ఇటీవలే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు రూ. 7 వేలు పెట్టుబడి నిధులు జమచేయడం సంతోషంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఏరువాక పౌర్ణమి రైతుకు ఎంతో ముఖ్యమైన రోజు, నేల తల్లికి, కుటుంబ సభ్యులుగా భావించి (ఎడ్లు )పశువులకు, వ్యవసాయ పనిముట్లకు రైతు పూజ చేసి ఖరీఫ్ సీజన్ వ్యవసాయం మొదలు పెట్టడం, భూమిలో విత్తనాలు వేయడం మంచి రోజు, భారతీయ రైతు సాంప్రదాయం అన్నారు. కృష్ణా, తుంగభద్ర నదుల నీటితో రాయలసీమలోని అన్ని చెరువులను నీటితో నింపి, కుప్పం చివరి ప్రాంతంకు సీఎం చంద్రబాబు సాగు నీరు తీసుకెళ్లి చరిత్ర సృష్టించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు పడి రైతు పంట చేతికి వచ్చేలా ఆ దేవుళ్ళ దీవించాలని, రైతు సంతోషం మా ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతుకు కష్టం రాకుండా చూసుకునే భాధ్యత మా మంచి కూటమి ప్రభుత్వందే అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# ఆర్టీఐ వేదికగా ప్రజా సమస్యలపై ఫిర్యాదుల వెల్లువ

- మూడు కీలక అంశాలపై జిల్లా కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో వినతులు
- యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్స్ ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త జంపన శ్రీనివాస గౌడ్ జిల్లా
- కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో మూడు కీలక ప్రజా సమస్యలపై ఫిర్యాదులు సమర్పించారు.
- 34,006 హెక్టార్ల మడ అడవులను కాపాడాలని విజ్ఞప్తి



**(భారత శక్తి)**:కృష్ణా జిల్లాలోని మడ అడవుల సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్టీఐ కార్యకర్తలు కోరారు. మచిలీపట్నం డివిజన్‌లో 10,850 హెక్టార్లు, అవనిగడ్డ డివిజన్‌లో 23,156 హెక్టార్లు కలిపి మొత్తం 34,006 హెక్టార్ల మడ అడవులు ఉన్నాయని పేర్కొన్నారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (అఖీజి) నిబంధనలను కచ్చితంగా అమలు చేసి, అక్రమ దారులు, ఆక్రమణలు, క్రిమినల్ కేసులపై చర్యలు తీసుకుని మడ అడవులను పరిరక్షించాలని కలెక్టర్‌ను కోరారు.497 గ్రామ పంచాయితీల్లో అవినీతిపై విచారణకు ఫిర్యాదు :సర్పంచులు, కార్యదర్శులపై చర్యలకు డిమాండ్ :కృష్ణా జిల్లాలోని 497 గ్రామ పంచాయితీల్లో సర్పంచుల పదవీకాలం ముగిసే ముందు డీజిల్, పెట్రోల్ తదితర ఖర్చుల పేరుతో ఎస్టిమేట్లు, ఎం-బుక్ నమోదు, టెండర్లు లేకుండానే లక్షలాది రూపాయల నిధులు డ్రా చేసి అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆర్టీఐ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీకి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు.దుర్వినియోగమైన నిధులను రెవెన్యూ రికవరీ చట్టం?1864 ప్రకారం తిరిగి వసూలు చేయడంతో పాటు, ఉ.ా.ఓ.బ.ఔనీ.458 (22-09-2009) నిబంధనల మేరకు బాధ్యులైన పంచాయితీ కార్యదర్శులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ సేవల నుంచి తొలగించాలని ఫిర్యాదులో కోరారు.1.47 సెంట్ల కామన్ సైట్ భూమిని రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలి :ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామంలోని సర్వే నంబర్లు 218, 219, 228 తదితర పరిధిలో ఉన్న సుమారు 1.47 సెంట్ల కామన్ సైట్ భూమిని ప్రభుత్వ మెమో (ఖీఇు.08-22057/11/2024, తేదీ 07-03-2025) ప్రకారం రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ భూమికి సంబంధించిన రికార్డులను సరిచేసి ప్రభుత్వ ఆస్తిగా నమోదు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ మూడు అంశాలపై జిల్లా యంత్రాంగం స్పందించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్స్ ప్రతినిధులు జంపాన శ్రీనివాస గౌడ్, బొల్లా శివపార్వతి కోరారు

# గ్రీవెన్స్ డేలో ప్రజల వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,

**ప్రతి ఫిర్యాదుకు చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కారం అందించడమే లక్ష్యం.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 29 (భారత శక్తి )జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,ప్రజల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలను ఓర్పుతో ఆలకించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీసు అధికారులతో వెంటనే సమీక్షించి, చట్టపరంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెంపొందించే లక్ష్యంతో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా నమోదు చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ప్రతి వినతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజలు నేరుగా తమ సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకురావడం ద్వారా వాటికి త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ, బాధితులకు సత్వర న్యాయం అందించడమే నిర్మల్ పోలీసుల ప్రధాన కర్తవ్యమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, తెలిపారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

**డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ**



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూన్29: హనుమకొండ బాలసముద్రంలోని అంబేద్కర్ నగర్ లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని హనుమకొండ కలెక్టరేట్ గ్రీవెన్స్ లో డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఎర్ర చంద్రమౌళి మాట్లాడుతూ గత ఆగస్టు లో వరంగల్ ఇంచార్జి మంత్రి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారని, ఏడాది కావొస్తున్న నేటికీ అండర్ గ్రౌండ్ డ్రైనేజిని ప్రజలకు అందుబాటులో తీసుకొని రాలేదని చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ పని చేయకపోవడంతో మురుగు, మల మూత్రశీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోని డ్రైనేజీ సిస్టమ్ ను అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలిస్తున్నారే కానీ పరిస్కారం చూపడం లేదని విమర్శించారు. వర్షాలు ప్రారంభమైయ్యాయని పరిస్థితి మరింత జఠిలంకాకముందే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ కృష్ణ, సౌరం రఘు, దరిగి రమేష్, గద్దెపాటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవి బలి.

**కోనరావుపేట మండలంలో ఘటన.**

**కన్నీరుమున్నీరవుతున్న అన్నదాత.**




భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూన్ 29: అధికారుల నిర్లక్ష్యం ఒక నిరుపేద రైతు గుండెకోతకు కారణమైంది. రెక్కల కష్టాన్ని నమ్ముకుని, ఆ ఎద్దునే తన సర్వస్వంగా భావించిన ఒక అన్నదాతకు కోలుకోలేని శోకాన్ని మిగిల్చింది. విద్యుత్ శాఖ అధికారుల ఘోర నిర్లక్ష్యం కారణంగా ఎద్దు కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే ప్రాణాలు విడిచిన హృదయవిదారక ఘటన కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో చోటుచేసుకుంది.మారుపాక గ్రామానికి చెందిన దుద్దేటి తిరుపతి అనే పేద రైతు రామన్నపేట శివారులో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఆ ఎద్దు కేవలం ఒక జంతువు కాదు, పొలం పనుల్లో తోడుండే కన్నబిడ్డ లాంటిది. నిన్న కురిసిన వర్షానికి విద్యుత్ ఇనుప స్తంభానికి ఉన్న సపోర్ట్ వైరుకు కరెంట్ సరఫరా అయింది. ఆ సమయంలో అక్కడ వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో ఎద్దు ఆ వైరుకు తగలడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురైంది. కళ్లముందే తన నమ్మిన బంటు విలవిలలాడుతూ ప్రాణాలు విడుస్తుంటే కాపాడుకోలేక ఆ రైతు నిస్సహాయంగా రోదించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది.“ఆ ఇనుప పోల్ ప్రమాదకరంగా మారింది సార్.. ఏదైనా ముప్పు జరగకముందే సరిచేయండి” అంటూ సదరు రైతు గతంలో పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల చుట్టూ తిరిగి వేడుకున్నాడు. అయినా అధికారుల్లో కరవుడైన స్పందన కరువైంది. వారి ‘నిర్లక్ష్య వైఖరి’ ఈరోజు ఒక పేద కుటుంబానికి జీవనాధారమైన సుమారు రూ. 70,000 విలువ గల ఎద్దును బలితీసుకుంది.“అధికారుల పాపానికి నా మూగజీవి బలైందని రైతు తిరుపతి కన్నీరుమున్నీరవుతున్నాడు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి, తక్షణమే తమను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని ఆ కడుపుకోతతో ఉన్న అన్నదాత వేడుకుంటున్నాడు.

## 13వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అభివృద్ధి పనులు**



జగిత్యాల, జూన్ 29 (భారత్ శక్తి ప్రతినిధి): ధర్మపురి పట్టణంలోని 13వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి శంకుస్థాపన చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు సంఘనబట్ల సంతోషి, చిపిరిశెట్టి రాజేష్, వొజ్జల లక్ష్మణ్, సంగి ఆనంద్, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్.కె. షౌకత్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అవినీతి మయంగా మంచిర్యాల కార్పొరేషన్

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**







మంచిర్యాల ప్రతినిధి, జూన్ 29 (భారత శక్తి) :సోమవారం రోజు నిర్వహించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలపై గళం విప్పగా కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై మాట్లాడే గొంతులను నొక్కేయడానికి మేయర్ ముఖేష్ నీ కౌన్సిల్ నుండి సస్పెండ్ చేయమని కమీషనర్ కి ఆదేశాలు జారీ చేయడంతో బిజెపి కార్పొరేటర్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుంచి బయటికి వెళ్లిపోయారు .అనంతరశీ నిరంకుశ పాలనను నిరసిస్తూ బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ కార్పొరేటర్లు బీజేపీ శ్రేణులు మున్సిపల్ కౌన్సిల్ హాల్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మంచిర్యాల కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి, కార్పొరేషన్ సమస్యల పై మాట్లాడితే కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డు తగిలి ప్రశ్నించే బీజేపీ గొంతులు అణచివేస్తున్నారని అన్నారు. కార్పొరేషన్ లోనీ ఏ డివిజన్ లో చూసుకున్న నీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. పట్టణ సమస్యల పై ప్రశ్నించిన ముఖేష్ గౌడ్ నీ సస్పెండ్ చేయడం అమానుషం అని,కార్పొరేషన్ లో కేంద్ర ప్రభుత్వ నిధులు మరియు ప్రజలు కట్టిన పన్నుల వలనే అభివృద్ధి జరుగుతుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని డిమాండ్ చేశారు. మహా ప్రస్థానం నిర్మాణంలో 4 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వ నిధులు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కింద నిధులు కేటాయించింది. అంతేకాక చెరువుల పునరుద్ధరణ కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది అని తెలిపారు. బిజెపి పార్టీ తరపున కమీషనర్ కి వినతి పత్రం అందజేస్తే కనీసం దాన్ని తీసుకోకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. అనంతరం ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.మంచిర్యాల కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై నిరంతరం బీజేపీ పోరాటం చేస్తుందని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, బిజెపి శ్రేణులు పెద్దపల్లి పురుషోత్తం, కృష్ణ మూర్తి, పట్టి వెంకట కృష్ణ, బియ్యాల సతీష్ రావు, మొటపలుకుల తిరుపతి, ఆకుల అశోక్ వర్ధన్, జోగుల శ్రీదేవి, జయరామ రావు, సత్రం రమేష్, అమిరిశెట్టి రాజ్ కుమార్, వైద్య శ్రీధర్, కొయ్యడ పద్మ, పచ్చ స్వప్న రాణి తదితరులు పాల్గొన్నారు.

## వరదల నివారణ, సహాయక చర్యలపై ముందస్తు సన్నద్ధతకు

# అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా,ఎస్పీ డా. జి. జానకి షర్మిల,**




నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 29 (భారత శక్తి )జిల్లా కలెక్టర్. కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా,అధ్యక్షతన నిర్వహించిన వరదల నివారణ, విపత్తు నిర్వహణపై ముందస్తు సన్నద్ధత సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పాల్గొన్నారు.సమావేశంలో గత సంవత్సరాల్లో జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఏర్పడిన పరిస్థితులు, వాగులు, వంకలు పొంగిపొర్లిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఎదురైన ఇబ్బందులు, రహదారులు దెబ్బతిన్న ప్రాంతాలు, ప్రజల తరలింపు, సహాయక చర్యల అమలుపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ, గతంలో వరదల సమయంలో ఎదురైన పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పోలీసు శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు శాఖ వద్ద డ్రాగన్ లైట్లు (ఐతీఖ్రస్రశీఅ ాఐఅస్త్రష్ట్రం), రెస్క్యూ ఆపరేషన్ పోల్స్ (=ూరూ), లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌లు, రెస్క్యూ రోప్స్, మెగాఫోన్లు, సెర్చ్ లైట్లు తదితర రక్షణ సామగ్రిని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అవసరమైతే రెస్క్యూ బోట్లు వినియోగించి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉంటాయని పేర్కొన్నారు.వాగులు, వంకలు, చెరువులు, కాలువలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాటిని దాటేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని, గతంలో ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎవరినీ అనుమతించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత సెల్ఫీల కోసం లేదా ఈత కొట్టేందుకు నీటి ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండే అవకాశం ఉన్నందున అలాంటి ప్రాంతాలకు వెళ్లరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని సూచించారు. పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, దివ్యాంగులను ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేలా కుటుంబ సభ్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, గ్రామపంచాయతీ తదితర శాఖలతో సమన్వయంగా పనిచేసి ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు పోలీసు శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు.

ప్రజలు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, భారీ వర్షాల సమయంలో అనవసర ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు, వీడియోలు తీసేందుకు వెళ్లవద్దని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,విజ్ఞప్తి చేశారు.

## వేములవాడ ప్రధాన రహదారిపై వర్షపు నీటి నిల్వ సమస్యకు పరిష్కారానికి చర్యలు

**: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**




భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూన్ 29: వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీ వ్యవస్థలోకి సాఫీగా వెళ్లేలా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా పనులను పరిశీలిస్తూ, అధికారులకు అవసరమైన సూచనలు అందించి పనులను దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు డ్రైనేజీ మార్గాలను సరిచేసి, వర్షపు నీరు వేగంగా డ్రైనేజీలోకి వెళ్లేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఏఈ అనన్య, స్థానిక కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓం వారాహి టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్




మెదక్ జిల్లా నర్సాపూర్, జూన్ 29 (భారత్ శక్తి న్యూస్): నర్సాపూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓం వారాహి టిఫిన్ సెంటర్ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ, స్థానిక యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. వ్యాపారాన్ని నాణ్యమైన సేవలు, రుచికరమైన ఆహారంతో ప్రజల విశ్వాసాన్ని పొందేలా విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్ నిరంజన్, శివంపేట్ బీజేపీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ రవి, ఓం వారాహి టిఫిన్ సెంటర్ యజమాని శ్రవణ్ కుమార్, సుదర్శన్, మహేష్, మేఘరాజు, విజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

**- దూడల రమేశ్**



జనగామ (భారత శక్తి )జూన్ 29: ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, ఇందులో లభించే సంతృప్తి వెలకట్టలేమని, జనగామ బాలాజీ నగర్ నివాసి హన్మంతాపూర్ ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ దూడల రమేశ్ అన్నారు. ఆయన ఈ జూన్ నెల ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం గ్లోరి ఫంక్షన్ హాల్ లో జరిగిన అభినందన సభలో రమేశ్ మాట్లాడుతూ ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తి లో లభించే సంతృప్తి వెలకట్టలేమని అన్నారు. 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగి నర్మేట మండలం హన్మంతాపూర్ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా స్నేహితులు , బంధుమిత్రులు, పాఠశాల సిబ్బంది పక్షాన జనగామలో ఏర్పాటు చేసిన వీడ్కోలు అభినందన సభలో ఆయన ను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ పి. విద్యావతి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో రమేశ్ మాట్లాడుతూ తనను అభినందించిన ప్రతి ఒక్కరికీ ప కృతజ్ఞతలు తెలిపారు. 1991 మార్చి 19 న సోమరాజుపల్లి ప్రాథమిక పాఠశాల తో మొదలైన తన ఉద్యోగ ప్రస్థానం జడ్ పి పి ఎస్ వనపర్తి, యు పి పి ఎస్ చౌడారం, ఎం పి పి ఎస్ వెంకిర్యాల లో పని చేసి, పదోన్నతి పొంది ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ హన్మంతాపూర్ లో ఉద్యోగ విరమణ చేస్తున్న రమేశ్ అన్ని చోట్ల విద్యార్థులు, తల్లి దండ్రుల అభిమానం చూరగొన్నారని ఆయనను సన్మానించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రామస్థులు అభిమానులు కొనియాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి ఎం. ఆయిలయ్య మాట్లాడుతూ పిల్లల పురోభివృద్ధి ఉపాధ్యాయుని లక్ష్యం అనే రీతిలో రమేశ్ పని చేసి ఆయా గ్రామస్తుల అభిమానం చూరగొన్న ఉత్తమ ఉపాధ్యాయుడని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బంధుమిత్రులు కుర్రెముల యాదగిరి, అంకుశావళి, ఆర్. విజయ కుమార్, దూడల రాంసత్తయ్య, బూడిద గోపి, కన్న పరశురాములు, దూసరి కీర్తన, బత్తిని చొక్కయ్య, వి. వివేకానంద, వి. రాజేంద్రప్రసాద్, గోనే యాదగిరి, ఇ. ప్రతాప్ రెడ్డి, విజయ, శ్వేత, జ్యోతి, నల్లనాగుల రాజు, పండుగ రమేశ్, పబ్బ చంద్రశేఖర్, అల్లాడి ప్రభాకర్ రావు, నాగబండి రవీందర్, బోడిగే కృష్ణమూర్తి, సాగర్, రాజా సంపత్ గౌడ్, గూడ రాజాబోస్, దూపటి సోమయ్య తదితరులు ప్రసంగించారు. వీరితోపాటు పాల్గొన్న అభిమానులు శ్రేయోభిలాషులు అనేకమంది రమేశ్ – శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించారు.

## విద్యాసేవలకు ఘన వీడ్కోలు పలికిన తిమ్మాపూర్ జెడ్పీహెచ్ఎస్



జగిత్యాల, జూన్ 29 (భారత్ శక్తి): తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఆంగ్లం)గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన చిన్నం ఈశ్వరునికి సోమవారం ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, చిన్నం ఈశ్వరుడు విద్యార్థులతో ఆత్మీయంగా మెలుగుతూ బోధన అభ్యసన ప్రక్రియలో విశేష కృషి చేశారని, ఆయన అందించిన విద్యాసేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు కాసెట్టి రమేష్, రాజేశ్వర్, బుగ్గారపు హరీష్, మండల ప్రధాన కార్యదర్శి మారంపల్లి రాజేష్, కన్నం నాయుడు, శీలం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446,
Cell: 9550336688,94405 08078 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy,Executive Editor: M.Venugopal Reddy